




www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

మంగళవారం 8 ఏప్రిల్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 22 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## సీఎం రేవంత్‌తో సింగపూర్ కాన్సుల్ జనరల్ భేటీ



# వంట గ్యాస్ మంట

-గృహ వినియోగ సిలిండర్‌పై రూ.50 పెంపు
-ఉజ్వల వినియోగదారులకూ వర్తింపు
-నేటి నుంచి అమల్లోకి
-హైదరాబాద్‌లో 905కి చేరనున్న ధర
-లీటరు పెట్రోల్, డీజిల్‌పై
-రూ.2 చొప్పున ఎక్సైజ్ సుంకం పెంపు
-వినియోగదారులపై భారం పడదు
-ఎక్సైజ్ సుంకం పెంపుతో
-సర్కారుకు రూ.32,000 కోట్లు
-అంతర్జాతీయ మార్కెట్ ధరను బట్టి
-గ్యాస్ ధర పెంచామన్న కేంద్ర మంత్రి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 7(అక్షరం న్యూస్)**

వంట గ్యాస్ వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వం షాక్ ఇచ్చింది. గృహావసరాలకు వినియోగించే 14.2 కిలోల ఎల్‌పీజీ సిలిండర్ ధ రను సోమవారం ఏకంగా రూ.50 మేర పెంచింది. ఈ పెంపు సాధారణ వినియోగదారులకేకాకుండా ఉజ్వల పథకం లబ్ధిదారులకు కూడా వర్తిస్తుంది. కొత్త ధరలు మంగళవారం (8వ తేదీ) నుంచి అమల్లోకి వస్తాయని చమురు శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పురి తెలిపారు. తాజా పెంపుతో ఢిల్లీలో సాధారణ వినియోగదారులు సిలిండర్‌కు రూ.853 చెల్లించాల్సి ఉంటుంది. స్థానిక పన్నులను బట్టి ధరలు ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా ఉంటాయి. హైదరాబాద్‌లో ప్రస్తుతం సాధారణ వినియోగదారులు సిలిండర్‌కు రూ.855 చెల్లిస్తుండగా.. పెరిగిన ధరతో ఇది రూ.905 అవుతుంది. గ్రేటర్ పరిధిలో హైదరాబాద్‌లో 19 లక్షలు, ఉమ్మడి రంగారెడ్డిలో 12-13 లక్షల మంది గృహ ఎల్‌పీజీ వినియోగదారులున్నారు. కేంద్ర ప్రభుత్వం సోమవారం లీటరు పెట్రోల్, డీజిల్‌పై రూ.2 చొప్పున ఎక్సైజ్ సుంకాన్ని పెంచింది. అయితే ఈ పెంపు భారం వాహనదారులపై పడదని, ఇంధనాల



## భద్రాద్రి రామయ్యకు వైభవంగా

# పట్టాభిషేకం

కనులారా వీక్షించిన భక్త జనం
పట్టువస్త్రాలు సమర్పించిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ
మిథిలా మండపంలో మారుమోగిన రామనామ స్మరణ
మిన్నంటిన జైశ్రీరామ్ నినాదాలు.. పులకించిన భక్తజనం
ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసిన అధికార యంత్రాంగం
అభినందించిన మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు



**భద్రాచలం, ఏప్రిల్ 7 (అక్షరం న్యూస్)**

భద్రాచలంలోని మిథిలా ప్రాంగణంలో సోమవారం రామచంద్ర స్వామి పట్టాభిషేకం వైభవంగా జరిగింది. తొలుత రామాలయ భద్రుని మండపంలో అర్చక స్వాములు స్వామివారి పాదుకలకు అభిషేకం చేశారు. రాజ లాంఛనాలతో పవిత్ర పావన గౌతమీ నదీ తీరం నుంచి తీర్థములు తీసుకురాగా, భాజా భజంత్రీల సందడి, సన్నాయి మేళాలు, భక్తుల కోలాటంతో సీతారామచంద్ర స్వామి వారికి తిరువీధి కార్యక్రమం నిర్వహించారు. ఆ తర్వాత మిథిలా ప్రాంగణానికి తీసుకు వచ్చారు. శిల్పకళా శోభిత కల్యాణ మండపంపై స్వామి వారిని ప్రతిష్టింప జేశారు. విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం నిర్వహించారు.

**రాజదండం, రాజముద్రిక అందజేత..**

రామయ్యకు పాదుకలు, రాజదండం, రాజముద్రిక, స్వర్ణ కిరీటం, ఖడ్గం, రత్నాభరణం ధరింపజేశారు. శ్రీరామ పట్టాభిషేక పారాయణం గావించారు. రుగ్వేదం, యజుర్వేదం, సామవేదం, ఆదర్వణ వేదం, విష్ణు పురాణం, భగవత్ శాస్త్రం తదితర పారాయణం చేశారు.



# 25,000 కొలువులు

మెగా టెక్స్‌టైల్ పార్కులో భర్తీకి కిటెక్స్ ప్రకటన.. నేటి నుంచే ఇంటర్వ్యూలు
విడతల వారీగా భర్తీ చేయనున్న కంపెనీ
త్వరలో వరంగల్ టెక్స్‌టైల్ పార్కులో మరిన్ని కంపెనీల పెట్టుబడులు
విమానాశ్రయం వస్తుండడంతో ఆసక్తి
పార్కు విస్తరణపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి
పీఎం మిత్ర పథకం కింద గుర్తించాలని కేంద్రానికి సర్కారు విజ్ఞప్తి



**వరంగల్ , ఏప్రిల్ 7(అక్షరం న్యూస్)**

వరంగల్‌లోని అతిపెద్ద టెక్స్‌టైల్ పార్కులో ఉత్పత్తులు తయారు చేస్తున్న కిటెక్స్ కంపెనీ 25 వేలకు పైగా ఉద్యోగాల భర్తీకి ప్రకటన ఇచ్చింది. మంగళవారం నుంచే ఇంటర్వ్యూలు కూడా నిర్వహించనుంది. పలు విభాగాల్లో వైస్ ప్రెసిడెంట్స్/జనరల్ మేనేజర్స్, మేనేజర్స్/అసిస్టెంట్ మేనేజర్స్, సీనియర్ ఎగ్జిక్యూటివ్స్/ఎగ్జిక్యూటివ్స్, ఇంజనీర్స్-సివిల్/ఎలక్ట్రికల్/మెకానికల్, ఇన్‌చార్జిలు/సూపర్‌వైజర్లు సహా పలు పోస్టులను భర్తీ చేయనుంది. అర్హులైన నిరుద్యోగులు కంపెనీ ప్రకటించిన నియమావళికి అనుగుణంగా జుజ్ట్రీజ్బుటర్ఘ్భు?ట.ఛిచిర్ఘు వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. పలు దశలలో ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపికలు చేపడతామని కంపెనీ మేనేజర్ మనోజ్ తెలిపారు. ప్రస్తుతం కంపెనీలో ట్రయల్ రన్ జరుగుతోందని యాజమాన్యం తెలిపింది. వరంగల్‌కు విమానాశ్రయ సౌకర్యం అందుబాటులోకి వస్తుండడంతో ఈ పార్క్‌లో పెట్టుబడులు పెట్టేందుకు కంపెనీలు ఆసక్తి చూపుతున్నట్లు సమాచారం. ఈ టెక్స్‌టైల్ పార్కును పీఎం మిత్రలో చేర్చేందుకు కేంద్రం సానుకూలంగా ఉండడంతో మరిన్ని పెట్టుబడులు వచ్చేందుకు అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

**22 కంపెనీలతో ఒప్పందం.. పెట్టుబడి పెట్టింది మాత్రం మూడే**

ఫామ్ టు ఫ్యాషన్.. ఫైబర్ టు ఫ్యాబ్రిక్' నినాదంతో వరంగల్ జిల్లా గీసుకొండ మండలం శాయంపేట హవేలీలో 2017లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కును ఏర్పాటు

# ఆర్టీసీలో సమ్మె సైరన్!

-మే 6 అర్ధరాత్రి నుంచి సమ్మెలోకి కార్మికులు
-ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ ప్రకటన
-21 అంశాలతో జనవరిలో సమ్మె నోటీస్
-తప్పనిసరి పరిస్థితుల్లోనే సమ్మె: జేఏసీ

**హైదరాబాద్, ఏప్రిల్ 7 (అక్షరం న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ)లో సమ్మె సైరన్ మోగనుంది. మే 6 అర్ధరాత్రి నుంచి సమ్మె చేసేందుకు కార్మికులు సిద్ధమవుతున్నారు. తమ డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం నుంచి ఎలాంటి ప్రకటన రాకపోవడంతో ప్రత్యక్ష సమ్మెకు దిగాలని ఆర్టీసీ సంఘాలు నిర్ణయించాయి. సమ్మె కారణంగా మే 7వ తేదీ మొదటి షిఫ్టు నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు విధుల్లో ఉండరని జేఏసీ ప్రకటించింది.




## యువతను నైపుణ్య మానవ వనరులుగా

# తీర్చిదిద్దాలి

డిమాండ్ గల కోర్సులపై దృష్టి సారించండి
గ్రామీణ అభ్యర్థులకు సాఫ్ట్ స్కిల్స్‌పై ప్రత్యేక శిక్షణ
స్కిల్ వర్సిటీ అధికారులకు మంత్రి దుద్దిళ్ల దిశా నిర్దేశం

**హైదరాబాద్, ఏప్రిల్ 7 (అక్షరం న్యూస్):**

పారిశ్రామిక అవసరాలకనుగుణంగా అన్ని రంగాల్లో తెలంగాణ యువతను నైపుణ్యవంతులైన మానవ వనరులుగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చెప్పారు. గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ ఆఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా (ఈఎస్‌సీఐ)లో ఏర్పాటుచేసిన యంగ్ ఇండియా స్కిల్



## నీటిబిందువు - జల సింధువు కార్యక్రమానికి

# సింగరేణి శ్రీకారం

**హైదరాబాద్, ఏప్రిల్ 7 (అక్షరం న్యూస్):**

పర్యావరణహిత మైనింగ్ ను పాటిస్తూ, కోట్లాది మొక్కలను నాటి దేశవ్యాప్తంగా మంచి పేరు తెచ్చుకున్న సింగరేణి సంస్థ, తాజాగా సింగరేణి ప్రాంతంలో భూగర్భ జలాల అభివృద్ధికి "సింగరేణి నీటిబింధువు %-% జల సింధువు" అనే నినాదంతో ఒక విశిష్ట పరాయవరణహిత, ప్రజోపయోగ కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించింది.సకల జీవరాసులకు, పంటలకు ప్రాణప్రదమైన నీటి విలువను గుర్తిస్తూ, మైనింగ్ ప్రాంతంలోనూ, ప్రాంతానికి వెలుపల రెండు కిలోమీటర్ల పరిధిలోను 50 మినీ చెరువులను ఏర్పాటు చేయాలని, ప్రస్తుత చెరువులలో పూడికతీత పనులు చేపట్టాలని నిర్ణయించింది.



## హెచ్ సి యు విద్యార్థులపై కేసులు

# ఉపసంహరణ

ఉప ముఖ్యమంత్రి భట్టి ఆదేశం

**హైదరాబాద్, ఏప్రిల్ 7 (అక్షరం న్యూస్):**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు పోలీసు అధికారులను ఆదేశించారు.ఈ వ్యవహారంపై సోమవారం సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ , మంత్రుల కమిటీ మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఉపాధ్యాయ సంఘం, ప్రజా సంఘాల ప్రతినిధుల బృందంతో



# వంట గ్యాస్ మంట

రిటైల్ ధరల్లో మాత్రం ఎలాంటి మార్పు ఉండదని ఆయిల్ కంపెనీలు పేర్కొన్నాయి. మన దేశంలో వార్షికంగా 16,000 కోట్ల లీటర్ల పెట్రోల్, డీజిల్‌ను వినియోగిస్తున్నారు. ఈ ఇంధనాలపై రూ.2 చొప్పున ఎక్సైజ్ సుంకాన్ని పెంచడం వల్ల కేంద్ర ఖజానాకు రూ.32,000 కోట్ల వరకు సమకూరనుంది. పెంచిన ఎక్సైజ్ సుంకాలు మంగళవారం నుంచి అమల్లోకి వస్తాయి.

ఎక్సైజ్ సుంకం పెంపుతో నష్టాల భర్తీ

ఎల్‌పీజీ ధరల నిర్ణయానికి వినియోగించే అంతర్జాతీయ బెంచ్ మార్క్ అయిన సౌదీ సీపీ సగటు 2023 జూలైలో టన్నుకు 385 డాలర్లు ఉండగా.. 2025 ఫిబ్రవరిలో 629 డాలర్లకు పెరిగిందని కేంద్ర చమురు శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పురి తెలిపారు. 63 శాతం మేర పెరుగుదల నమోదైన ఫలితంగా ఢిల్లీలో 14.2 కిలోల సిలిండర్ ధరను రూ.1,028.50గా నిర్ణయించాల్సిన అవసరం ఏర్పడినట్టు చెప్పారు. కానీ ప్రభుత్వరంగ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ధరలను సర్దుబాటు చేస్తున్నాయని తెలిపారు. ఎల్‌పీజీని తక్కువ ధరకు విక్రయించడం వల్ల 2024-25 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వరంగ చమురు కంపెనీలు రూ.41,338 కోట్ల నష్టాన్ని చవిచూశాయని చెప్పారు. నష్టాలు కొండలా పెరిగిపోతున్న నేపథ్యంలో ధరలను మోస్తరుగా పెంచినట్టు తెలిపారు. ప్రస్తుత ధరల వద్ద ఉజ్వల వినియోగదారుల వంటకు రోజుకు అయ్యే వ్యయం రూ.6.10 ఉండగా.. సాధారణ వినియోగదారులకైతే రూ.14.58 ఉంటోందని, ఇది సహేతుకమేనని ఆయన పేర్కొన్నారు. ప్రతి నెలా రేట్లను సమీక్షిస్తామని, తగ్గితే వినియోగదారులకు బదిలీ చేస్తామని తెలిపారు. సిలిండర్‌పై పెంచిన రూ.50 ఇంతకుముందటి, భావి వ్యయాలను మాత్రమే కవర్ చేస్తాయన్న ఆయన ఆర్థిక మంత్రిత్వ శాఖ నుంచి ఆయిల్ మంత్రిత్వ శాఖ బడ్జెటరీ మద్దతును కోరుతుందని ఆయన చెప్పారు. ఎక్సైజ్ సుంకం పెంపుతో సమకూరే అదనపు మొత్తాన్ని ఆయిల్ కంపెనీల నష్టాలను భర్తీ చేసేందుకు వినియోగించనున్నట్టు తెలిపారు.

15 నెలల్లో 9సార్లు పెంపు

11 ఏళ్ల మోదీ సర్కారు హయాంలో అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు తగ్గినప్పుడల్లా ఎక్సైజ్ సుంకాన్ని పెంచిన సందర్భాలున్నాయి. 2014 నవంబరు నుంచి 2016 జనవరి వరకు పెట్రోల్, డీజిల్‌పై తొమ్మిదిసార్లు ఎక్సైజ్ సుంకాన్ని ప్రభుత్వం పెంచింది. దీంతో అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు తగ్గినప్పుడు కలిగే ప్రయోజనాన్ని ప్రభుత్వమే పొందినట్టయింది. ఈ 15 నెలల్లో లీటరు పెట్రోల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని రూ.11.77, డీజిల్‌పై రూ.13.47 పెంచారు. దీంతో 2014-15లో రూ.99,000 కోట్లుగా ఉన్న ఎక్సైజ్ ఆదాయం 2016-17లో ఏకంగా రెండింతలకు పైగా పెరిగి రూ.2,42,000 కోట్లకు చేరింది. అయితే కేంద్రం 2017 అక్టోబరులో ఎక్సైజ్ సుంకాన్ని రూ.2, ఏడాది తర్వాత రూ.1.50మేర తగ్గించింది. కానీ 2019 జూలైలో లీటరుపై రూ.2 మేర ఎక్సైజ్ సుంకాన్ని పెంచింది. తర్వాత 2020 మార్చిలో లీటరు పెట్రోల్, డీజిల్‌పై రూ.3 చొప్పున పెంచింది. 2020 మార్చి, 2020 మే మధ్య లీటరు పెట్రోల్‌పై రూ.13, డీజిల్‌పై రూ.16 మేర పెంచింది. సార్వత్రిక ఎన్నికలకు ముందు కేంద్రం గత ఏడాదిలో లీటరు పెట్రోల్, డీజిల్ ధరలను రూ.2 చొప్పున తగ్గించింది. అంతర్జాతీయంగా చోటు చేసుకుంటున్న పరిణామాలతో తాజాగా ముడిచమురు ధరలు దిగివస్తున్నా కేంద్రం మాత్రం ధరలను తగ్గించకపోవడంతో వాహనదారులకు ఊరట లభించడం లేదని పరిశీలకులు అంటున్నారు. కాగా, ఇంద్రప్రస్థ గ్యాస్ లిమిటెడ్ (ఐజీఎల్) సీఎన్‌జీ ధరలను పెంచింది. ఢిల్లీలో కిలో సీఎన్‌జీ ధర రూ.1మేర పెరగడంతో రూ.76.09కి చేరుకుంది.

పుండు మీద కారం చల్లినట్టుగా..: ఖర్గే

పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాలను కేంద్రం పెంచడం పట్ల కాంగ్రెస్ మండిపడింది. స్టాక్ మార్కెట్ కుప్పకూలడంతో కలిగిన నష్టాలతో సంతృప్తి చెందకపోగా.. పుండు మీద కారం పూసినట్టుగా తాజా నిర్ణయం ఉందని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే అన్నారు. "వాహ్ మోదీ వాహ్!! 2014 మేతో పోల్చితే అంతర్జాతీయ మార్కెట్లో ఆయిల్ ధరలు 41% మేర తగ్గాయి. ఇలాంటి తరుణంలో మీ ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించడానికి బదులు రూ.2 చొప్పున ఎక్సైజ్ సుంకాన్ని పెంచింది. టారిఫ్ విధానంపై కుంభకర్ణుడి మాదిరిగా నిద్రపోవడం వల్ల ఒక్కసారిగా స్టాక్ మార్కెట్లో చిన్నా, పెద్దా ఇన్వెస్టర్లు రూ.19 లక్షల కోట్లు నష్టపోయినా సంతృప్తి చెందక.. మీ ప్రభుత్వం పుండుమీద కారం చల్లింది" అని మండిపడ్డారు. చివరకు ప్రధాని మోదీ ఎక్సైజ్ సుంకం పెంపుతో టారిఫ్ లకు తగిన సమాధానమిచ్చారని రాహుల్ గాంధీ ఎద్దేవా చేశారు.

**గ్యాస్ బండ ధర పెంపు ఎఫెక్ట్..**
**రాష్ట్రంలో 91 లక్షల కుటుంబాలపై ప్రభావం**

వంటగ్యాస్ సిలిండర్ ధర పెంచుతూ కేంద్రం తీసుకున్న నిర్ణయంతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం లబ్ధిదారులు మినహా మిగతా ఎల్‌పీజీ గ్యాస్ వినియోగదారులపై ప్రభావం పడుతుంది. 14.2 కిలోల ఎల్‌పీజీ సిలిండర్‌పై కేంద్ర ప్రభుత్వం రూ.50 పెంచుతూ తీసుకున్న నిర్ణయం మంగళవారం నుంచి అమల్లోకి రానున్నది. తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో ప్రస్తుతం సిలిండర్ ధర రూ.855 పలుకుతుండగా, పెరిగిన ధరతో రూ.905లకు చేరుతుంది. రాష్ట్రంలో మొత్తం 130 లక్షల మంది వంటగ్యాస్ వినియోగదారులు ఉంటే.. వారిలో 39 లక్షల మందికి 'మహాలక్ష్మి' పథకం కింద ఉపశమనం లభిస్తుంది. మహాలక్ష్మి పథకం లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.500లకే గ్యాస్ సిలిండర్ పంపిణీచేస్తోంది. కేంద్రం నిర్ణయంతో హైదరాబాద్ గ్యాస్ వినియోగదారులకు ప్రభుత్వం రూ.405 భరిస్తుంది. రాష్ట్రంలో మరో 11 లక్షల మంది ఉజ్వల పథకం లబ్ధిదారులున్నారు. ఉజ్వల పథకం లబ్ధిదారులకూ పెంచిన ధర వర్తిస్తుంది కనుక వారు కూడా పెరిగిన ధర చెల్లించాల్సిందే. ఉజ్వల లబ్ధిదారులు మొత్తం చెల్లించి గ్యాస్ సిలిండర్ కొనుగోలు చేయాల్సి ఉంటుంది. పెంచిన గ్యాస్ ధర ప్రభావం మహాలక్ష్మి పథకం మినహా 91 లక్షల మంది గ్యాస్ వినియోగదారులపై భారం ఉంటుంది.

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో గ్యాస్ ధరలు

| ప్రాంతం | పాత ధర | పెరిగిన ధర | ప్రస్తుత ధర |
|---|---|---|---|
| హైదరాబాద్ | రూ. 855 | రూ. 50 | రూ. 905 |
| వరంగల్ | రూ. 874 | రూ. 50 | రూ. 924 |
| కరీంనగర్ | రూ. 878.50 | రూ. 50 | రూ. 928.50 |
| నిజామాబాద్ | రూ. 878.50 | రూ. 50 | రూ. 928.50 |
| వికారాబాద్ | రూ. 872 | రూ. 50 | రూ. 922 |
| జగిత్యాల | రూ. 875 | రూ. 50 | రూ. 925 |
| భద్రాద్రి-కొత్తగూడెం | రూ. 842 | రూ. 50 | రూ. 892 |

# 25,000 కొలువులు

చేసింది. రూ.1,350 కోట్లతో 1,150 ఎకరాల్లో ఏర్పాటు చేసిన ఈ పార్కుతో పెద్దసంఖ్యలో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు వస్తాయని అంతా భావించారు. ఈ పార్కులో పెట్టుబడులకు గత ప్రభుత్వం 2017లో 22 కంపెనీలతో రూ.3,900 కోట్లకు ఒప్పందం చేసుకోగా ఏడేళ్లలో కేవలం మూడు కంపెనీలు మాత్రమే ఇందులో అడుగు పెట్టాయి. ఇందులో కేరళకు చెందిన కిటెక్స్ సంస్థ 2021 జూలై 7న ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుని రూ.1,200కోట్ల వ్యయంతో 187 ఎకరాల్లో పిల్లల దుస్తుల తయారీ యూనిట్‌ను నెలకొల్పింది. అలాగే గణేషా ఎకోపెట్, ఎకోటెక్ కంపెనీలు రూ.588 కోట్ల వ్యయంతో సుమారు 50ఎకరాల్లో రెండు యూనిట్లను ప్రారంభించాయి. గతేడాది దక్షిణ కొరియాకు చెందిన యంగాన్ కంపెనీ ఎనిమిది ఫ్యాక్టరీలను ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది కానీ ఇప్పటి వరకు ఉత్పత్తి ప్రారంభించలేదు.

ప్రభుత్వం చొరవ.. కంపెనీల ఆసక్తి..

గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా టెక్స్‌టైల్ పార్కును ఏర్పాటు చేసినా ఆశించిన స్థాయిలో కంపెనీల నుంచి పెట్టుబడులను ఆకర్షించలేకపోయింది. దాంతో 2023 డిసెంబరులో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పార్కుపై దృష్టి పెట్టింది. గతేడాది జూన్ 29న సీఎం రేవంత్ టెక్స్‌టైల్ పార్కులో పర్యటించి పరిశ్రమలు రాకపోవడానికి గల కారణాలపై ఆరా తీశారు. ఆగస్టులో సీఎం దక్షిణ కొరియా పర్యటనకు వెళ్లినప్పుడు టెక్స్‌టైల్ పార్కులో పెట్టుబడులు పెట్టిన యంగాన్ కంపెనీతో పాటు కొరియా ఫెడరేషన్ ఆఫ్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీ, మరో 25 అగ్రశ్రేణి కంపెనీలతో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించి పెట్టుబడులకు ఆహ్వానించారు. దాంతో జనవరి, ఫిబ్రవరి నెలల్లో అమెరికా, దక్షిణ కొరియా, కేరళ, ఢిల్లీకి చెందిన పలు కంపెనీల ప్రతినిధులు వరంగల్ కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కును సందర్శించారు. ఇక్కడున్న సౌకర్యాలు, రవాణా, ముడి సరుకు లభ్యత తదితర అంశాలను పరిశీలించారు. వాతావారణం అనుకూలంగా ఉన్నా రవాణాకు కొంత సమస్య ఉందని గుర్తించారు. అయితే వరంగల్‌కు త్వరలోనే విమానాశ్రయం వస్తున్న విషయాన్ని వారికి అధికారులు గుర్తు చేశారు. దాంతో ఆగస్టులో మరో రెండు కంపెనీలు టెక్స్‌టైల్ పార్కుకు వచ్చేందుకు ముందుకొచ్చాయి. ఈ నెల 18నుంచి జపాన్‌లో జరుగనున్న వ్యాపారవేత్తల సమావేశంలో తెలంగాణ ప్రభుత్వం మెగా టెక్స్‌టైల్ పార్కులోకి పెట్టుబడులను ఆహ్వానించనుంది. ప్రస్తుతం పెట్టుబడులకు రవాణా సౌక ర్యం అడ్డంకిగా ఉంది. అయితే త్వరలో విమానాశ్రయం వస్తున్న నేపథ్యంలో మరిన్ని పెట్టబడులు ఆకర్షించవచ్చని ప్రభుత్వం భావిస్తోంది.

## నీటిబిందువు - జల సింధువు కార్యక్రమానికి సింగరేణి శ్రీకారం

ఈ మేరకు సోమవారం నిర్వహించిన వీడియో సమీక్ష సమావేశంలో సీఎండీ బలరామ్ ఏరియాఅ జీఎం లతో, అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జలవనురుల వృద్ధికి కొన్ని మార్గదర్శకాలను ఖరారు చేశారు. ఈ సందర్భంగా బలరామ్ మాట్లాడుతూ, సింగరేణి ప్రాంతంలో భూగర్భ జలాలను పెంచడం కోసం, సమీప గ్రామాల ప్రజలకు ఎండాకాలంలో సైతం స్వచ్ఛమైన తాగునీరు అందించడం కోసం, ప్రతి నీటిబొట్టును సద్వినియోగం చేసే చర్యల్లో భాగంగా నీటి బిందువు- జలసింధువు అని నినాదంతో జల వనరుల పెంపుదలకు చర్యలు తీసుకోవాలన్నారు. సింగరేణి చేపట్టనున్న చర్యల వల్ల సింగరేణి ప్రాంతంలో భూగర్భ జలాలు గణనీయంగా పెరుగుతాయని, తాగునీరు ,సాగునీటి అవసరాలకు కూడా ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో భూగర్భ జలాల పెంపుదలకు తీసుకోవలసిన చర్యలపై చర్చించి ప్రాథమికంగా కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు? సింగరేణి ఓపెన్ కాస్ట్ గనుల్లో ఇప్పటికే బొగ్గు తవ్వగా ఏర్పడిన ఖాళీ సంపుల్లో నీటి శాతాన్ని పెంచాలని, తద్వారా సమీప ప్రాంతాల్లో వాటర్ టేబుల్ (నీటిఫలకం) ను వృద్ధి చేయాలని నిర్ణయించారు.

ఓపెన్ కాస్ట్ గనుల ఓవర్ బర్డెన్ డంపుల మధ్య ఏర్పడే లోతట్టు ఖాళీ ప్రదేశాలను ఇకపై చిన్నపాటి నీటి తటాకాలుగా తీర్చిదిద్దాలని, వీటిని వర్షపు నీటితో, లేదా ఓపెన్ కాస్ట్ నుండి బయటకు పంపించే నీటితో నింపాలని భావిస్తున్నారు. పైవిధంగా ఏర్పాటు చేసిన జల వనరు కేంద్రాల లోనికి నీరు చేరడానికి, చేరిన నీరు బయటకు పంపించి సద్వినియోగం చేయడానికి కొన్ని సివిల్ నిర్మాణపు పనులు కూడా శాఖాపరంగాచేపట్టాలని నిర్ణయించారు.? అలాగే సింగరేణి గని ప్రాంతాలకు వెలుపల 2 కిలోమీటర్ల పరిధిలో ఉన్న తరాల నాటి చెరువులు, కుంటలను కూడా అభివృద్ధి చేయాలని, వాటిలో ఎక్కువ నీరు నిలువ ఉంచేందుకు పూడిక తీయడం వంటి పనులు కూడా చేపట్టాలని నిర్ణయించారు. ఇందుకు స్థానిక గ్రామపంచాయతీలు, స్థానిక సంస్థల అంగీకారాన్ని పొంది, ఈ పనుల్లో స్థానికులు పాల్గొనేలా చూడాలని కూడా నిర్ణయించారు..

పై చర్యల వల్ల సింగరేణి ప్రాంతంలో భూమి లోపల నీటి ఫలకం పెరిగి జలవనరులు వృద్ధి చెందుతాయని, ఈ నీటిని తాగునీరు, సాగునీటికి కూడా వినియోగించేలా జాగ్రత్తలు తీసుకోవాలని యోచిస్తున్నారు. ఈ తటాకాలు కేవలం జల వనరుల పెంపుదలకు మాత్రమే కాక ఆ ప్రాంత జీవావరణ పరిరక్షణ కూడా ఉపయోగపడతాయని, వీటిలో చేపలు, కప్పలు వంటి జలచరాలను కూడా వృద్ధి చేయవచ్చు అని భావిస్తున్నారు. సింగరేణి ఏర్పాటు చేయనున్న ఈ జల వనరుల కేంద్రాల లోని నీటిని శాస్త్రీయంగా ఎప్పటికప్పుడు పరీక్షిస్తూ నాణ్యత పెంపుదలకు చర్యలు తీసుకోవాలని కూడా నిర్ణయించారు. కేంద్ర ప్రభుత్వ పర్యావరణ శాఖ వారి సూచన మేరకు సింగరేణి సంస్థ ఈ భారీ పర్యావరణహిత పథకాన్ని అమలు చేయటానికి ప్రణాళికలు సిద్ధం చేస్తుంది.?

ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం), ఎల్వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్), కె.వెంకటేశ్వర్లు (పా, పి అండ్ పి), హైదరాబాద్ కార్యాలయం నుండి ఈడీ (కోల్ మూమెంట్) ఎస్ డి ఎం.సుభానీ, ఫారెస్ట్ అడ్వైసర్ మోహన్ పరిగెన్ పాల్గొన్నారు.-

## వాహ్వా...ట్రైబల్ మ్యూజియం...!

**-పిఓ రాహుల్ కు గవర్నర్ అభినందనలు**
**-ట్రైబల్ మ్యూజియంను ప్రారంభించిన గవర్నర్**
**-గిరిజన సాంప్రదాయ స్వాగతం**
**-గిరిజన సంస్కృతి గొప్పది**
**-రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ వర్మ**

**భద్రాచలం ఏప్రిల్ 07 (అక్షరం న్యూస్)**

భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ట్రైబల్ మ్యూజియంను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ వర్మ సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ప్రారంభోత్సవ వేడుకకు హాజరైన రాష్ట్ర గవర్నర్ కు ఐటీడీఏ వద్ద గిరిజన సంప్రదాయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గవర్నర్ ట్రైబల్ మ్యూజియంను సందర్శించారు. గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా ట్రైబల్ మ్యూజియంలో ఏర్పాటు చేసిన వివిధ వస్తువులను చూసి గవర్నర్ ఐటీడీఏ పీవో రాహుల్ ని ప్రత్యేకంగా అభినందించారు. భావితరాలకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని గవర్నర్ ఈ సందర్భంగా ప్రశంసించారు. గిరిజనులను ఇంకా అన్ని విధాల అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని గవర్నర్ ఈ సందర్భంగా పిఓ కు తెలిపారు. ఇంకా ట్రైబల్ మ్యూజియంను ఆధునికరించాలని కోరారు. గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలకు సంబంధించిన కళాఖండాలను తయారు చేస్తున్న గిరిజనులకు వాటిని సందర్శకులకు విక్రయించి ఉపాధి అవకాశాలు కల్పించుకునేలా చొరవ చూపాలని ఆయన అధికారులకు సూచించారు. ట్రైబల్ మ్యూజియం వద్ద ఏర్పాటు చేసిన వివిధ రకాల మట్టి ఇల్లులు, ట్రెడిషనల్ హౌస్ లు వీక్షించి గవర్నర్ ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ఆదివాసి గిరిజన మహిళలు తయారుచేసిన గిరిజన వంటకాలను చవిచూసి మరల భద్రాచలం వచ్చినప్పుడు తప్పనిసరిగా గిరిజన వంటకాలను తనివి తీర భోజనం చేస్తానని ఆయన మహిళలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గవర్నర్ ఫోటో దిగి అక్కడున్న వారిని ఆనందింప చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్,ఐటీడీఏ పీవో బి.రాహుల్, ఐటీడీఏ ఏపీఓ జనరల్ డేవిడ్ రాజ్, ఐటీడీఏ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### భద్రాద్రి రామయ్యకు వైభవంగా

# పట్టాభిషేకం



పుష్కర నదీ జలాలతో మహాకుంభ ప్రాంతాన్ని తీర్థ సంప్రోక్షణ చేశారు. పుష్కర నదీ జలాలను తీసుకువచ్చి పవిత్ర స్నానం ఆచరింపజేశారు. 11శ్లోకాలను పఠించి స్వామివారికి హారతిచ్చారు. అర్చక స్వాములు భక్తులతో పలు స్తోత్రాలను పఠింపజేశారు. శ్రీరామ నామ స్మరణలతో మిథిలా ప్రాంగణం ప్రతిధ్వనించింది. పట్టాభిషేకం అనంతరం భక్తులపై పుణ్య నదీ జలాలనుజల్లారు.

పట్టు వస్త్రాలు సమర్పించిన గవర్నర్

తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ శ్రీరామ పట్టాభిషేకం వేడుకకు హాజరై స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. మహోత్సవాన్ని ఆద్యాంతం తిలకించారు. తొలుత రామాలయంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యేలు డాక్టర్ తెల్లం వెంకట్రావు, కోరం కనకయ్య, కలెక్టర్ జితేష్ వి.పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, ఐటీడీఏ పీఓ రాహుల్, రామాలయం ఈవో రమాదేవి తదితరులు పట్టాభిషేకం వేడుకలో పాల్గొన్నారు. గవర్నర్ పర్యటన నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటుచేశారు. వేడుకలు విజయవంతంలో కలెక్టర్, ఎస్పీ, రామాలయం ఈవో కీలక భూమిక పోషించారు. వారిని మంత్రి తుమ్మల ప్రత్యేకంగా అభినందించారు.

# ఆర్టీసీలో సమ్మె సైరన్!

ఆర్టీసీ కార్మికులకు సంబంధించి 21 అంశాలను ప్రస్తావిస్తూ.. వాటిని పరిష్కరించాలని, లేదంటే తదుపరి కార్యాచరణకు సిద్ధమవుతామంటూ జేఏసీ నేతలు జనవరి 27న ఆర్టీసీ యాజమాన్యానికి నోటీసులు ఇచ్చారు. కార్మికులతో చర్చలు జరపాల్సిందిగా పేర్కొంటూ లేబర్ కమిషనర్ కార్యాలయ అధికారులు కూడా ఆర్టీసీ యాజమాన్యానికి గతంలో లేఖ పంపారు. అయితే ఎన్నికల కోడ్ కారణంగా చర్చలకు హాజరు కావడం లేదని చివరి నిమిషంలో ఆర్టీసీ అధికారులు సమాచారం పంపించారు. ఆ తర్వాత మరోసారి సమావేశం ఏర్పాటు చేయాలని జేఏసీ నేతలు కోరినా.. ఫలితం లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో సోమవారం జేఏసీ నేతలు లేబర్ కమిషనర్ కార్యాలయం వద్ద సమావేశమై సమ్మె తేదీని ప్రకటించారు.

స్పందన రానందునే సమ్మె..

కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ ఇచ్చిన సమ్మె నోటీసుపై ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం నుంచి ఎటువంటి స్పందన రాలేదని జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న, కో-చైర్మన్ హనుమంతు ముదిరాజ్ తెలిపారు. ఎన్ని రకాలుగా ఒత్తిడి తెచ్చినా ప్రయోజనం లేకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో సమ్మెకు వెళ్తున్నట్లు చెప్పారు. సోమవారం లేబర్ కమిషనర్ కార్యాలయం వద్ద నిరసన తెలిపేందుకు జేఏసీ పిలుపునివ్వగా ప్రభుత్వం, యాజమాన్యం కార్మికులను భయబ్రాంతులకు గురిచేస్తూ నిరసనలో పాల్గొనకుండా అడ్డుకునే ప్రయత్నం చేశాయని అన్నారు. హైదరాబాద్‌తోపాటు రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడిక్కడ కార్మికులను అక్రమంగా అరెస్ట్ చేశారని, దీనిని జేఏసీ తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు. అక్రమ అరెస్టులు, కార్మికులపై అణచివేతలు ఇలాగే కొనసాగిస్తే మెరుపుసమ్మె చేపడతామని హెచ్చరించారు. కాగా, సమ్మె నోటీసులో ఆర్టీసీ జేఏసీ ప్రధానంగా 21 అంశాలను ప్రస్తావించింది. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, ట్రేడ్ యూనియన్ల పునరుద్ధరణ, 2017 వేతన సవరణ జవరణ జరిగినా... ఇప్పటివరకు ఎరియర్స్ అందకపోవడం, పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు 2017 వేతన సవరణ ఫిక్సేషన్లు జరపకపోవడం, 2021 వేతన సవరణ కాలపరిమితి అయిపోయినందున వెంటనే వేతన సవరణ జరిపి కార్మికులను ఆర్థికంగా ఆదుకోవడం వంటి అంశాలను నోటీసులో జేఏసీ పేర్కొంది.

### యువతను నైపుణ్య మానవ వనరులుగా

# తీర్చిదిద్దాలి

యూనివర్సిటీ ప్రాంగణాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. అటుపై యూనివర్సిటీ అధికారులతో జరిగిన సమీక్షలో వారికి దిశానిర్దేశం చేశారుతెలంగాణను అత్యుత్తమ నైపుణ్య మానవ వనరులకు చిరునామా మార్చాలన్న సంకల్పంతోనే తమ ప్రభుత్వం.. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసిందని శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. రాష్ట్ర యువతలో ప్రతిభకు కొదవ లేదని.. మార్కెట్ అవసరాలకనుగుణంగా నైపుణాభివృద్ధిలో శిక్షణనిస్తే మరింత మెరుగవుతారని చెప్పారు. యూనివర్సిటీ కోర్సుల రూపకల్పనలో పరిశ్రమలను భాగస్వాములను చేయాలని ఆయన సూచించారు. పరిశ్రమల నుంచి ఎక్కువ డిమాండ్ ఉన్న కోర్సులపై దృష్టి సారించాలని సూచించారు. గ్రామీణ అభ్యర్థులకు సాఫ్ట్ స్కిల్స్‌లో ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని మంత్రి దుద్దిళ్ల కోరారు.

## సీఎం రేవంత్‌తో సింగపూర్ కాన్సుల్ జనరల్ భేటీ

**హైదరాబాద్, ఏప్రిల్ 7 (అక్షరం న్యూస్):**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని చెన్నైలోని సింగపూర్ కాన్సుల్ జనరల్ ఎడ్గార్ పాంగ్ సోమవారం కలిశారు. జుబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో ఆయనను పాంగ్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

### హెచ్ సి యు విద్యార్థులపై కేసులు

# ఉపసంహరణ

నేడు చర్చలు జరిపారు.. ప్రజాసంఘాల నుంచి వచ్చిన డిమాండ్ మేరకు డిప్యూటీ సీఎం ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. క్యాంపస్ లో ఉన్న పోలీసు బలగాలను ఉపసంహరించాలని, నిషేధాజ్ఞలు తొలగించాలని, అరెస్టైన విద్యార్థులను విడుదల చేయాలని డిమాండ్లు మంత్రుల కమిటీ ముందు ఉంచగా.. విద్యార్థుల కేసులపై సానుభూతితో సమీక్షిస్తామని మంత్రుల కమిటీ హామీ ఇచ్చింది.సుప్రీంకోర్ట్ ఆదేశాల మేరకు వివాదాస్పద భూమిలో బందోబస్తు కొనసాగుతుందని వెల్లడించారు. అలాగే 400 ఎకరాల్లో నష్టం అంచనాకు, జీవ వైవిధ్య సర్వేకు అనుమతి కోరగా కోర్టు తీర్పు పెండింగ్ లో ఉన్నప్పుడు ఎలాంటి సర్వేకు అనుమతి ఇవ్వలేమని తెలియజేశారు. కాగా ఈ భూముల వివాదంలో అరెస్టయి, ప్రస్తుతం జ్యుడీషియల్ రిమాండ్ లో ఉన్న ఇద్దరు విద్యార్థులను తక్షణమే విడుదల చేయాలని భట్టి విక్రమార్క అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా మిగతా విద్యార్థులపై ఉన్న కేసులను కూడా ఉపసంహరించుకుంటామని పేర్కొన్నారు. . కేసుల ఉపసంహరణ క్రమంలో ఎటువంటి న్యాయపరమైన సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీస్ అధికారులకు తగు సూచనలు చేయవలసిందిగా న్యాయశాఖ అధికారులను ఆదేశించారు.

# కేసుల సత్వర పరిష్కారానికి రాజీయే రాజ మార్గం






## ఎల్లారెడ్డిలో కమ్యూనిటీ మీడియేషన్ సెం టర్ ప్రారంభం
## ఎల్లారెడ్డి ఎస్ ఐ: బొజ్జ మహేష్

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్ 7/అక్షరం న్యూస్:**
కక్షిదారులకు రాజీయే రాజమార్గ మని ఎల్లారెడ్డి ఎస్ఐ బొజ్జ మహేష్ తెలిపా రు సోమవారం పట్టణ కేంద్రంలోని మున్సి పల్ కార్యాలయం ఆవరణలో కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్ర మాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సై బొజ్జ మహేష్ మున్సిపల్ కమిషనర్ మహేష్ పాల్గొని త మ చేతుల మీదుగా కమ్యూనిటీ మీడియే షన్ సెంటర్ ను ప్రారంభించారు ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూసేవా ప్రాధికార సంస్థన్యూఢిల్లీ ఎన్ఏఎల్ ఎస్ ఏ తెలంగా ణరాష్ట్ర న్యాయసేవాసంస్థహైదరాబాద్ వా రి ఆధ్వర్యంలో సంయుక్తంగా కామారెడ్డి జిల్లావ్యాప్తంగా కమ్యూనిటీ మీడియేషన్ సెం టర్లను ప్రారంభిస్తున్నట్లుతెలిపారుఇందు లో భాగంగానే నేడు ఎల్లారెడ్డి న్యాయశాఖ పరిధిలోని ఎల్లారెడ్డితో పాటు గాంధారి నా గిరెడ్డిపేట్ లింగంపేట్ మండలాల్లో కమ్యూ నిటీ మీడియేషన్ సెంటర్లు స్థాపించబడ్డా యని ప్రజలుదీనినిసద్వినియోగం చేసుకో వాలని సూచించారు కమ్యూనిటీ మీడియే షన్ సెంటర్లద్వారాప్రజలకుసత్వరన్యా యం జరిగేఅవకాశాలుంటాయని అన్నారు దీని ద్వారా కక్షిదారులు కోర్టులకు వెళ్లి త మ విలువైన సమయాన్ని వృధా చేసుకో కుండా పరస్పర సహకారంతో పరిష్కార మార్గాలను కనుగొనడం సులభతరమవు తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో కోర్టు సిబ్బంది కమ్యూనిటీ మీడియేషన్ వాలం టీర్లు కే శ్రీనివాసాచారి గుడిపల్లి ప్రతాపరెడ్డి జె సంగప్ప తదితరులు పాల్గొన్నారు

## ప్రవీణ్ పగడాల మృతిపై నిజనిర్ధారణ చేయాలి
### పెద్దపల్లిలో శాంతి ర్యాలీ చేపట్టిన పాస్టర్స్



**పెద్దపల్లి రూరల్, ఏప్రిల్ 07 అక్షరం న్యూస్**
ప్రవీణ్ పగడాల మృతిపై నిజనిర్ధారణ చేయాలని పెద్దపల్లిలో శాంతి ర్యాలీ నిర్వహించారు పెద్దపల్లి పట్టణంలోని పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాస్టర్ పగడాల ప్రవీణ్ అనుమానాస్పద మృతి సందర్భంగా సోమవారం శాంతి ర్యాలీ నిర్వహించారు ఈసందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు షడ్రక్ పాస్టర్ సుదర్శన్ మాట్లాడుతూ ఇటు తెలంగాణ ప్రభుత్వం అటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధికారులు ప్రవీణ్ పగడాల మృతిపై సరైన న్యాయం చేయాలన్నారు పాస్టర్ డేవిడ్ మాట్లాడుతూ ప్రవీణ్ పగడాల మతం కన్నా మానవత్వం ఉన్నవాడని అనాధ పిల్లలను అక్కున చేర్చుకొని విద్యను నేర్పించి వివాహాలు చేశాడన్నారు నిరుద్యోగులకు ఉపాధి కల్పించి ఉద్యోగస్తులుగా మార్చాడని వారి కుటుంబ ఆర్థిక అభివృద్ధిని పెంపొందించడానికి కృషి చేశాడని తెలిపారు కుల నిర్మూలనకు కృషి చేస్తూ మనిషిని మతం దృష్టితో చూడకుండా మనిషిని మనిషిలా చూడాలని హితబోధ చేసేవాడన్నారు ఇండియన్ మిషన్ స్కూల్ నుండి బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకు శాంతి ర్యాలి నిర్వహించి అక్కడ కొవ్వొత్తులు వెలిగించి ప్రార్ధనలు చేశారు కార్యక్రమంలో పలువురు పాస్టర్లు కృష్టియన్లు పాల్గొన్నారు

## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఏప్రిల్ 07/అక్షరం న్యూస్ :**
అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రులలో చికిత్స పొందిన వారికీ ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజురైన ఆర్థిక సహాయాన్ని(చెక్కుల) రూపంలో గండిపేట్ మండల్ వట్టినాగుల పల్లి గ్రామానికి చెందిన రంగోళ్ల పోనమ్మ కు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పంపిణీ చేశారు. ఈవేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు ప్రతి నేల సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు ఎలాంటి అవసరం వచ్చిన నేను ఉన్న అనే అభయహస్తం ఇస్తూ నిత్యం ప్రజల కోసం పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మైలారం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ లుగా ప్రమోషన్ పొందిన కానిస్టేబుల్ లకి సన్మానం

**చొప్పదండి, కరీంనగర్ ఏప్రిల్ 07 అక్షరం న్యూస్)**
చొప్పదండి పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ పరశురాములు, రవీందర్లు హెడ్ కానిస్టేబుల్ గా ప్రమోషన్ పొందారు. చొప్పదండి సిఐ ప్రకాష్‌గౌడ్, చొప్పదండి ఎస్ఐ సురేందర్ చేతుల మీదుగా పదోన్నతి తీసుకోని పరశురాములు మెదక్ జిల్లాకి, రవీందర్ కామారెడ్డి జిల్లాకి పదోన్నతి పై బధిలి అయ్యారు.పదోన్నతి పొందిన ఇరువురిని సిఐ, ఎస్ఐ, సిబ్బంధి శుభకాంక్షలు తెలియజేశారు.

## ఎంఈఓకు సన్మానం



**కామారెడ్డిజిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్ 7/అక్షరం న్యూస్:**
ఎల్లారెడ్డి మండల నూతన విద్యా ధికారిగా పదవి బాధ్యతలు చేపట్టిన లింగా పురం రాజులు కు సోమవారం మాజీ ఎంపీ పీ నక్కగంగాధర్ శాలువాతోసన్మానించి శు భాకాంక్షలుతెలిపారుఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ మండల కేంద్రంలోని వివి ధ గ్రామాల పాఠశాలల్లో నెలకొని ఉన్న స మస్యలను గుర్తించిపరిష్కరించాలని కోరా రు అదేవిధంగాపాఠశాలల్లో ఉపాధ్యాయు లు విద్యార్థులుఎదుర్కొంటున్న సమస్యల ను గుర్తించిపరిష్కరించాలని సూచించారు విద్యార్థులకు విద్యా బోధన సక్రమంగా జరి గే విధంగా పటిష్టమైన చర్యలు తీసుకోవా లని కోరారు

## అంగన్వాడి కేంద్రంలో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ /7 తల్లాడ (అక్షరంన్యూస్ )**
తల్లాడ మండల పరిధిలోని అన్నారగూడెంగ్రామంలో అంగన్వాడి కేంద్రం విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కేంద్రంలోని విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు, మానసిక వైద్య పరీక్షలు చేసి పిల్లలలోఏమైనా లోపాలు ఉన్నాయో తెలుసుకొని తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం చిన్న పిల్లలలోనే ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉన్నట్లయితే వాటిని త్వరగా గుర్తించి సరైన సమయంలో చికిత్స చేసినట్లయితే విద్యార్థుల భవిష్యత్తు శుభప్రదంగా ఉంటుందని తల్లాడ మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో వైద్య పరీక్షలు ఆర్ బి ఎస్ కే, తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందిచే యొక్క పరీక్షలు చేయబడతాయి కావున తల్లిదండ్రులందరూ తమ యొక్క పిల్లలకు పరీక్షలు చేయించుకోవాల్సినదిగా ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో ఆర్ బి ఎస్ కే వైద్యులు శ్రీమతి శిరీష నేత్ర వైద్యా నిపుణులు రాజేశ్వర్, హెల్త్ సూపర్వైజర్స్ భాస్కర్ పెద్ద పుల్లయ్య భద్రమ్మ , ఐసిడిఎస్ సూపర్వైజర్ సత్యవతి ఏఎన్ఎంలు విజయలక్ష్మి ,జ్యోతి, అంగన్వాడి టీచర్లు కోటేశ్వరి, మీనా ఆశా కార్యకర్త రమణ పాల్గొన్నారు

## సన్మానం



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్ 7/అక్షరం న్యూస్**
:ఎల్లారెడ్డి మండల కేంద్రం భిక్కనూ రు గ్రామానికి చెందిన కుర్మ బాలప్ప కుమా రుడు ఇటీవలవిడుదలైన అగ్నిపత్ కు ఎం పికైన సందర్భంగా ఎల్లారెడ్డి మండల కాంగ్రె స్ పార్టీ అధ్యక్షుడుకురుమ సాయిబాబా ఆ యనకు శాలువాతోఘనంగాసన్మానించి శు భాకాంక్షలు తెలిపారు ఈకార్యక్రమంలో ఆ యనతోపాటు తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ మామిడిరవీందర్ సొసైటీవైస్ చైర్మన్ ప్రశాం త్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## జూనియర్ లెక్చరర్ సాధించిన ఎన్నం శంకర్‌కి ఘన సన్మానం



**చొప్పదండి/కరీంనగర్, ఏప్రిల్ 07 (అక్షరం న్యూస్)**
చొప్పదండి పట్టణానికి చెందిన ఎన్నం శంకర్ జూనియర్ లెక్చరర్ గా ఉద్యోగం సంపాదించినందున ఆయన మిత్ర బృందం అందరూ కలిసి ఘనంగా సన్మా నించారు. తమ తోటి మిత్రుడు గత కొంతకాలంగా ఎంతో కష్టపడి చదివి ఈ ఉద్యోగం సాదించడం పట్ల వారి కుటుంబ సభ్యులు,మిత్రబృందం ఆనందాన్ని వ్యక్తం చేసారు. తను ఈ ఉద్యోగం సాధించడానికి అన్నదమ్ములు మరియు కుటుంబ సభ్యుల ప్రోద్బలంతో నే ఈ విజయం సాధ్యమైందని ఎన్నం శంకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో దండె సత్యానందం, చేపూరి సత్య నారాయణ, ఎన్నం మునిందర్, కత్తి రమేష్, దండే లింగన్న, దండెక్రిష్ణ, దండే రాజశేఖర్, బత్తిని ప్రశాంత్, పొన్నం శ్రీనివాస్, గుర్రం సమర్ రెడ్డి, ఓల్లాల హరీష్, అనుమాండ్ల సత్యం, మంచికట్ల మల్లేశ్, కాసనగొట్టు సంతోష్, గుండేటి శివశంకర్, పిట్టల కిరణ్, ఎన్నం చంద్రమౌళి తదితరులున్నారు.

## తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్/ 7 /తల్లాడ (అక్షరంన్యూస్)**
తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ ఐ రత్న మనోహర్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ సంవత్సరం డబ్ల్యూహెచ్ఓ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆరోగ్యకరమైన ప్రారంభం, ఆశాజనకమైన భవిష్యత్‌థీమ్ ను ఈ సంవత్సరం నిర్ణయించడం జరిగిందని తెలిపారు. దీని యొక్క ముఖ్య ఉద్దేశం నవజాత శిశువుల ఆరోగ్యం మరియు మనుగడను మెరుగపరచడంపై దృష్టి పెట్టడం వల్ల శిశు మరణాల సంఖ్యను తగ్గించవచ్చని తెలియజేశారు. గర్భిణీ స్త్రీలు అందరినీ ముందస్తుగా నమోదు చేసుకొని గర్భస్థ సమయంలో నుండి సరియైన వైద్య పరీక్షలు చేసి వారికి ఆసుపత్రిలలో కాన్పులు అయ్యే విధంగా ప్రోత్సహించినట్లయితే ఈ యొక్క శిసు మారాణాల సంఖ్యను నిర్ణయంగా తగ్గించవచ్చని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్, సిహెచ్ఓ భాస్కర్, హెల్త్ సూపర్వైజర్ పెద్ద పుల్లయ్య, భద్రమ్మ, స్టాఫ్ నర్స్ కళావతి, ఏఎన్ఎం సునీత, కృష్ణ, ప్రభాకర్ రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలు లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా
### పెద్దపల్లి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ కంకటి మాధవరావు

**పెద్దపల్లి టౌన్ ఏప్రిల్ 07 అక్షరం న్యూస్**
పెద్దపల్లి సర్కిల్ సమీక్ష సమావేశం లో భాగంగా సూపరింటెండింగ్ ఇంజనీర్ కంకటి మాధవరావు ఏఈ, ఏడి,ఈడిఈ అన్ని విభాగాల విద్యుత్ అధికారుల తో పలు సూచనలు చేసారు విద్యుత్ డిమాండ్ రోజు రోజుకు పెరుగుతున్న క్రమంలో వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడంలో భాగంగా చేపట్టాల్సిన అన్ని కార్యచరణ చర్యలు తొందరగా పూర్తి చేయాలని సరఫరా సమస్యలు తలెత్తిన వెంటనే పునరుద్దరించాలని సిబ్బందిని ఆదేశించారు ముందస్తుగా లోడ్ పెరిగే ట్రాన్స్ఫార్మర్లను గుర్తించి కొత్తగా ట్రాన్స్ఫార్మర్లు ట్రాన్స్ఫార్మర్ల సామర్థ్యం కూడా పెంచాలని విద్యుత్ వినియోగదారులకు ప్రత్యామ్నాయ లైను ఇంటర్ లింకు లైన్ ద్వారా విద్యుత్ సరఫరా చేసేందుకు కొత్తగా ఇంటర్ లింకింగ్ లైన్లును ఏర్పాటు తొందరగా పూర్తి చేయాలనీ కోరారు గత ఆర్థిక సంవత్సరం రెవిన్యూ కలెక్షన్స్ లలో కంపెనీ పరిధి లో 16 సర్కిల్ లలో మొదటి స్థానం వచ్చినందుకు పెద్దపల్లి సర్కిల్ విద్యుత్ అధికారులకు ఓఎం సిబ్బందికి అభినందనలు తెలిపారు దీనితో పటు వ్యవసాయ కనెక్షన్ మంజూరు చేయడం లో తక్కువ అప్లికేషన్స్ పెండింగ్ ఉన్నందున పెద్దపల్లి సర్కిల్ వ్యవసాయ కనెక్షన్ మంజూరు చేయడం త్వరితగతిన పని పూర్తి చేయడం వలనే మొదటి స్థానం వచ్చినదని దానిని అలాగే కొనసాగించాలని రైతులకు అందుబాటులో ఉంటూ వెంటనే వ్యవసాయ కనెక్షన్ మంజూరు చేయాలనీ ఆదేశించారు



## రైతులు ధాన్యంకొనుగోలుకేంద్రాలను సద్వి నియోగం చేసుకోవాలి
### ఆర్ డి ఓ: మన్నే ప్రభాకర్

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్ 7/అక్షరం న్యూస్:**
రైతులు వరి ధాన్యం కొనుగోలు కేం ద్రాలను సద్వినియోగంచేసుకోవాలని ఎల్లా రెడ్డి ఆర్ డి ఓ మన్నే ప్రభాకర్ సూచించారు సోమవారం గండిమాసానిపేట గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజితవెంకట్ రామ్ రెడ్డి సొసైటీ చైర్మన్ ఏగుల నర్సింలు వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు దళా రులతో మోసపోకుండా తమ ధాన్యాన్ని కొ నుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూ చించారు సన్న రకం వరిధాన్యానికి ప్రభు త్వం 500 బోనస్ ఇస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ నాగం గోపి కృష్ణ మర్రి ప్రకాష్ సుఖేందర్ రెడ్డి సొసైటీ కా ర్యదర్శి విశ్వనాథం సిబ్బంది ప్రభాకర్ దాస్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గాదె తిరుపతి బి ఆర్ఎస్ నాయకుడు శ్రవణ్ కుమార్ ఏ ఈ ఓ సతీష్ తదితరులు పాల్గొన్నారు



## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన గ్రంధాలయ చైర్మన్

**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఏప్రిల్ 07 :**
మండల కేంద్రానికి చెందిన కడారి ఐలయ్య మృతిచెందగా జిల్లా గ్రంధాలయ చైర్మన్ మారుజో డు రాంబాబు ఐలయ్య మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి బాధిత కుటుంబానికి 5000ఆర్థిక సహాయం అందజేశారు పరామర్శించిన వారిలో జిల్లా నాయకులు గాదె మహేందర్ రెడ్డి, పేర్ని రవి కురుమ , ఎండి బాషు మియా , మినుముల వెంకట్ రెడ్డి ,కడారి రవి, శాతరాసి నరేష్ , శాత రాసి శ్రీనివాస్ ,కడారి శీను , బిర్రు ఆంజనేయులు , కాంగ్రెస్ నాయకులు , తదితరులు పాల్గొన్నారు



# పల్లా, కెసిఆర్ మెప్పుకోసం కడియంపై విమర్శలు

### యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బోనాసి క్రాంతి, కుమార్

జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)ఏప్రిల్ 07 :
అభివృద్ధి కోసం నిత్యం కృషి చేస్తున్న స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని విద్యా, వైద్య వ్యాపారాల కోసం ఆరాటపడే జనగాను ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి విమర్శించడం తగదని యువజన కాంగ్రెస్ జనగామ జిల్లా అధ్యక్షులు బోనా సి క్రాంతి కుమార్ అన్నారు. సోమవారం రఘునాథపల్లి మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో బోనాసి క్రాంతికుమార్ మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో 15ఏళ్లలో చేయని అభివృద్ధిని ఎమ్మెల్యే కడియం శ్రీహరి 15నెలల్లోనే రూ.800కోట్లు తీసుకువచ్చి అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. కడియం శ్రీహరి స్టేషన ఘనపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తుంటే చూసి ఓర్వలేక విచక్షణ కోల్పోయి. అభివృద్ధిలో పోటీపడలేక కడియంపై పల్లా రాజేశ్వరీ రెడ్డి విమర్శలు చేస్తున్నారని అన్నారు. అభివృద్ధి కోసమే కడియం శ్రీహరి పార్టీ మారారు తప్పా వ్యాపారాల కోసం కాదని అన్నారు. కేసిఆర్ వద్దా మార్కులు కొట్టేయడానికే పల్లా రాజేశ్వర్ రెడ్డి అగ్రవర్ణ అహంకారంతో కడియం శ్రీహరిపైన అసత్య ఆరోపణలు చేస్తూ తన వెంట ఉన్న దళితుల్ని ముందు పెట్టి వారితో అడ్డగోలుగా, అసభ్యకర మాటలు మాట్లాడిస్తూ సోషల్ మీడియా వేదికగా నీచ రాజకీయాలు చేస్తు పబ్బం గడపడం కాకుండా, దమ్ము ధైర్యం ఉంటే అభివృద్ధిలో పోటీ పడాలని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేస్తున్న సంక్షేమ పథకాలను జీర్ణించుకోలేక కాంగ్రెస్ పార్టీ పైన బురద జిల్లాలని. ఏదో ఒక విధంగా జనాలలో ఉండాలని కడియం శ్రీహరి పార్టీ మారిన విషయాన్ని ఏకైక ఎజెండాగా పెట్టుకుని కొంతమంది రౌడీషీటర్లతో, తమ అనుచరులతో నీచపు మాటలతో ప్రజలను మోసం చేసే విధంగా ఉన్న వారి పనితీరును మార్చుకోకపోతే యువజన కాంగ్రెస్ సైనికులు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. దళిత



జాతిలో పుట్టి, సామాజిక సేవలు రాజకీయాలలో రానిస్తున్న నాయకులు ఎవరైనా అగ్రవర్ణ నాయకుల ఆదేశాలతో తమ స్థాయి మరిచి, రాజకీయ సంస్కృతినీ మారుస్తూ, ఏది మాట్లాడిన చెల్లుబాటు అవుతుంది అని కొందరు దళిత జాతికే మచ్చ తెచ్చే ధోరిని మార్చుకో. వార్తని, మన కష్టం మన శ్రమ మన జాతి అభివృద్ధికి దోహద పడాలి తప్ప, ఇంకొకరి కాళ్ళ దగ్గర మన విలువలు తాకట్టు పెద్దవొద్దని ఒక దళిత నాయకుడిగా తాను కోరుకుంటున్నట్టుగా బోనాసి క్రాంతి కుమార్ తెలిపారు. ఈసమావేశంలో నియోజకవర్గ అధ్యక్షులు ఇల్లందుల విజయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి చీటకూరు సంపత్, మొగిలి పాక ఉదయ్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు మునీర్, ప్రధాన కార్యదర్శిలు చీటకోయిల హరీష్, మద్దూరు శ్రీకాంత్. రఘునాథపల్లి మండల అధ్యక్షులు మంగు రామకృష్ణ, పుల్ల విక్రమ్. నర్రా అశోక్, రాకేష్, శేఖర్, లింగాల ఘనపూర్ నాయకులు తిప్పరపు ప్రసాద్, శివక్రాంతి, అవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్ర 'యర్రా'ని కాంతి శ్రీకాంత్..

**ఆయన మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు.**
**సీపీఐ (ఎం) అఖిల భారత మహాసభ సైతం నివాళి ..తమ్మినేని**
**మధురై నుంచి ఖమ్మం చేరిన శ్రీకాంత్ భౌతికకాయం**
**ప్రకాశ్ నగర్ నుంచి బైక్ ర్యాలీగా సీపీఐ (ఎం)**
**జిల్లా కార్యాలయానికి..**
**పెద్ద ఎత్తున తరలివచ్చిన పార్టీ శ్రేణులు..**





శ్రీకాంత్ కు నివాళులు అర్పించిన సీపీఐ (ఎం) నేతలు తమ్మినేని, పోతినేని, నున్నా, మచ్చా, ఎంపీ వద్దిరాజు, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల, మాజీ ఎమ్మెల్యే సండ్ర, సీపీఐ నేతలు బాగం, దండి, కాంగ్రెస్ నేతలు దుర్గాప్రసాద్, పోట్ల, దయాకర్ రెడ్డి, మాస్ లైన్ నేత గుర్రం, టీడీపీ, ఎన్డీ, వివిధ పార్టీల నేతలు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు

**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 7 (అక్షరంన్యూస్)**

సీపీఐ (ఎం) అఖిలభారత 24వ మహాసభల ప్రతినిధిగా మధురై వెళ్లి గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందిన పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు, ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్ మృతికి పలువురు నేతలు, ప్రముఖులు నివాళులర్పించారు. మధురై లోని అపోలో ఆసుపత్రిలో ఆదివారం మృతి చెందిన ఆయన భౌతిక కాయాన్ని సోమవారం ఉదయం 11 గంటలకు ఖమ్మం తీసుకొని వచ్చారు. పార్టీ శ్రేణులు బైక్ ర్యాలీగా ప్రకాష్ నగర్ నుంచి చర్చి కాంపౌండ్ మీదుగా మమత హాస్పిటల్ కు తీసుకొని వెళ్లారు. అక్కడ బాడీ డీకాంపోజ్ కాకుండా రసాయన చర్యలు పూర్తయ్యాక తిరిగి బైక్ ర్యాలీగా సీపీఐ (ఎం) జిల్లా కార్యాలయానికి భౌతికకాయాన్ని తీసుకొని వచ్చారు. మధ్యాహ్నం ఒంటిగంట నుంచి రెండు గంటల వరకు ఓ గంటపాటు భౌతిక కాయాన్ని ప్రజల సందర్శనార్థం ఉంచారు. వివిధ పార్టీల నేతలు, పలువురు ప్రముఖులు, సీపీఐ (ఎం) కార్యకర్తలు, శ్రీకాంత్ అభిమానులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంతాప సభలో సీపీఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ... ప్రజా ఉద్యమాలకు, సీపీఐ (ఎం) పార్టీకి యర్రా శ్రీకాంత్ మరణం తీరని లోటు అని పేర్కొన్నారు. సీపీఐ (ఎం) అఖిలభారత 24 మహాసభలతో పాటు పార్టీ కేంద్ర కమిటీ ఆయన మృతికి సంతాపం తెలిపినట్లు పేర్కొన్నారు. పార్టీ కేంద్ర కమిటీ తరపున మరోసారి నివాళులర్పిస్తున్నట్లు ప్రకటించారు. సంతాప సభ అనంతరం శ్రీకాంత్ భౌతికకాయాన్ని స్థానిక శ్రీనివాస్ నగర్ లోని తన స్వగృహానికి బైక్ ర్యాలీగా తీసుకొని వెళ్లారు.

మాకే ధైర్యం చెప్పాడు: పోతినేని సుదర్శన్


మార్చి 31వ తేదీన పార్టీ అఖిలభారత మహాసభలకు ఎంతో ఉత్సాహంగా బయలుదేరి వెళ్ళాము... అంతలోనే శ్రీకాంత్ అకాల మృతి చెందడం దిగ్భ్రాంతిని కలిగించిందని సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు వ్యాఖ్యానించారు. 1వ తేదీన మధురై చేరుకున్నామని తెలిపారు. 2, 3వ తేదీ రాత్రి వాంతులు, విరేచనాలు అయ్యాయని తన రూమ్మేట్ వెంకట్ రాములు ద్వారా తెలిసిందన్నారు. ఆ వెంటనే మధురై లోని అపోలో హాస్పిటల్ కి వెళ్లి ఈసీజీ తీయించామన్నారు. సంబంధిత రిపోర్టును ఖమ్మంలోని ప్రముఖ కార్డియాలజిస్ట్ పొన్నం సుబ్బారావు గారికి వాట్సాప్ ద్వారా పంపించామని తెలిపారు. గతంలోనే శ్రీకాంత్ కు రెండు స్టంట్లు వేశారని, మరోసారి ఇలా జరగటంతో క్యాథ్ ల్యాబ్ లోకి తీసుకెళుతున్నప్పుడు 'ఏమి కాదు.. ధైర్యంగా ఉండాలని' చెబుతుంటే... ' ఏమి కాదన్నా... నాకు ఇదేం కొత్త కాదుగా.. మీరూ ధైర్యంగా ఉండండి' అని తిరిగి మాకు ధైర్యం చెప్పారని పోతినేని ఆవేదన వెలిబుచ్చారు. చికిత్సల తర్వాత కొంత కోల్కున్న శ్రీకాంత్ ఆ తర్వాత ఆదివారం మరోసారి స్ట్రోక్ రావడంతో తట్టుకోలేకపోయారని ఆవేదన చెందారు. కార్డియాక్ అరెస్ట్ కావటంతో సీఆర్పీ చేసినా ప్రయోజనం లేకపోవడంతో ప్రాణాపాయం నుంచి తప్పించలేకపోయామని డాక్టర్లు తెలిపినట్లు పోతినేని చెప్పారు. శ్రీకాంత్ ముగ్గురు కుమారుల్లో ఒకరు అమెరికాలో ఉంటున్న నేపథ్యంలో బుధవారం ఆయనకు తుది వీడ్కోలు పలకనున్నట్లు తెలిపారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

మొదటిసారి డెలిగేట్ తో శ్రీకాంత్ సంతోషం: నున్నా

అఖిలభారత మహాసభలకు మొదటిసారి ప్రతినిధిగా ఎంపిక కావడంపై శ్రీకాంత్ ఎంతో సంతోషాన్ని వెలిబుచ్చారని... కానీ అవే తన
చివరి మహాసభలు అవుతాయని ఊహించలేకపోయామని సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు నున్నా నాగేశ్వరరావు ఆవేదన వెలిబుచ్చారు. జిల్లా నుంచి తనతో పాటు శ్రీకాంత్, మాచర్ల భారతి అఖిలభారత మహాసభలకు ప్రతినిధులుగా వెళ్లామన్నారు. మహాసభలకు వెళ్లేటప్పుడు పోతినేని తో పాటు తామంతా రైల్లో కలిసి వెళ్లామని, తిరిగి వచ్చేటప్పుడు శ్రీకాంత్ తమతో లేకపోవడం బాధాకరమన్నారు. సమ సమాజం కోసం నిరంతరం తపించిన శ్రీకాంత్ ఆశయాన్ని







ముందుకు తీసుకెళ్లడమే ఇప్పుడు తమ ముందున్న కర్తవ్యం అన్నారు. పార్టీ ఖమ్మం జిల్లా కమిటీ తరఫున సంతాపం వెలిబుచ్చారు.

కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు: బాగం

కమ్యూనిస్టు ఉద్యమానికి శ్రీకాంత్ మరణం తీరని లోటు అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు పేర్కొన్నారు. నవ్వుతూ ఎప్పుడూ ఉల్లాసంగా ఉండే శ్రీకాంత్ తో తన అనుబంధం 30 ఏళ్లుగా కొనసాగుతుందన్నారు. మార్క్సిస్టు పార్టీకి యర్రా వెంకన్న కాలం నుంచి నేటి వరకు యర్రా కుటుంబం అనుబంధం కొనసాగుతూనే ఉందన్నారు. ఆ కుటుంబం పార్టీకి తో అండ అని పేర్కొన్నారు. ప్రజా ఉద్యమాలకు శ్రీకాంత్ మరణం తీరని లోటు అని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ వ్యాఖ్యానించారు.

శ్రీకాంత్ మరణం జీర్ణించుకోలేకపోతున్నాం..

రాయల, పోట్ల, పువ్వాళ్ల

శ్రీకాంత్ మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్నామని కాంగ్రెస్ పార్టీ నేతలు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఆర్టీసీ ఉద్యమ సమయంలో శ్రీకాంత్తో కలిసి పనిచేసిన అనుభవాన్ని గుర్తు చేసుకున్నారు. రైతు సమస్యలు, నల్ల చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాల్లో శ్రీకాంత్ తో కలిసి పాల్గొన్న సంఘటనలను స్మరించుకున్నారు.

శ్రీకాంత్ మరణం ప్రజలందరికీ తీరని లోటు: ఎంపీ వద్దిరాజు..

శ్రీకాంత్ మరణం సీపీఐ (ఎం) కే కాదు ప్రజలందరికీ తీరని లోటని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర వ్యాఖ్యానించారు. మనోధైర్యం కోల్పోకుండా వారి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. విద్యార్థి ఉద్యమ కాలం నుంచి శ్రీకాంత్ తో తనకున్న అనుబంధాన్ని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ ఎస్ నేత సండ్ర వెంకట వీరయ్య గుర్తు చేసుకున్నారు.

మార్కెట్ లో శ్రీకాంత్ లోటు పూడ్చలేనిది..
గుర్రం అచ్చయ్య

ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో శ్రీకాంత్ లేని లోటు పూడ్చలేనిదని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ నేత గుర్రం అచ్చయ్య స్పష్టం చేశారు. రైతులకు, తమకు తీరని నష్టమన్నారు. కమ్యూనిస్టు ఉద్యమానికి బాధాకరమని సంతాపం తెలిపారు.

వీరితో పాటు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, టిడిపి జిల్లా నాయకులు కొండ బాల కరుణాకర్, ప్రజా ఫ్రంట్ జిల్లా కార్యదర్శి దేవ రెడ్డి విజయ్, సీపీఐ (,ఎం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, ఏజే రమేష్, సీఐటీయూ రాష్ట్ర నాయకులు మధు, సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వర్లు, బండి రమేష్, వై.విక్రమ్, బొంతు రాంబాబు, భూక్యా వీరభద్రం, మాదినేని రమేష్, బండి పద్మ, సీనియర్ నాయకులు పి సోమయ్య, అప్రోచ్ సమీనా, ఎం. సుబ్బారావు, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునేని మధు, ఎస్కే ఖాసీం, గిరి, కోలా లక్ష్మీనారాయణ, సీనియర్ అడ్వకేట్ ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీతో పాటు వివిధ ప్రజా సంఘాల నేతలు తదితరులు సంతాపం తెలిపారు.

## తెలంగాణ ఉద్యమ కారుడు గులాం జాఫర్ కి తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం నాయకులు ఘన నివాళి..



**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 7 (అక్షరంన్యూస్)**
తెలంగాణ ఉద్యమ కారుడు,మాజీ కౌన్సిలర్ గులాం జాఫర్ సోమవారం ఉదయం మృతి చెందారు. ఆయన తెలంగాణ ఉద్యమ సమయంలో చాలా క్రియాశీలకంగా పనిచేశారు.ఆయన మరణం తెలంగాణ ఉద్యమ కారులకు తీరని లోటు అన్నారు.తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ కె.వి. కృష్ణారావు, ఉమ్మడి జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య, నాయకులు గుంతేటి వీరభద్రమ్, , పెళ్ళూరి విజయ్ కుమార్ , ఎస్.డి. బురాన్, ఆసిఫ్,బాలిన భాస్కరరెడ్డి, మల్లెల లక్ష్మీపతి లు జాఫర్ వారు భౌతిక దేహానికిపూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.
వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## సిపిఎం నాయకుడు యర్రా శ్రీకాంత్ పార్థివ దేహాన్ని సందర్శించి, నివాళులు అర్పించిన. తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం నాయకులు





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 7 (అక్షరంన్యూస్)**
సీనియర్ సి.పి. ఎమ్ నాయకుడు యర్రా శ్రీకాంత్ పార్థీవ దేహం మీద పూల మాలలను ఉంచి ఘన నివాళులు అర్పించిన తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ కె.వి. కృష్ణారావు, ఉమ్మడి జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య,సీనియర్ ఉద్యమకారులు గుంతేటి వీరభద్రమ్, పెళ్ళూరి విజయ్ కుమార్, బాలిన భాస్కరరెడ్డి,మల్లెల లక్ష్మీపతి లు .ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీకాంత్ మరణం బడుగు బలహీన వర్గాల ప్రజలకి తీరని లోటు అన్నార.,శ్రామిక వర్గాల ప్రజల కోసం నిరంతరం పోరాటం చేశారు . ఖమ్మం జిల్లా ఒక గొప్ప నాయకుణ్ణి కోల్పోయిందని కొనియాడారు.

## పలు శుభకార్యాల్లో పాల్గొన్న రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 7 (అక్షరంన్యూస్)**
పాల్వంచలో సోమవారం జరిగిన పలు శుభకార్యక్రమాల్లో రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, చిరంజీవులను ఆశీర్వదించారు.
పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని నవభారత్ రాజీవనగర్ నివాసి, ఎన్ ఎం డిసి కార్మికులు బుసాని వెంకటేశ్వర్లు మనుమడు, బుసాని తేజ కుమారుని అన్నప్రాసన వేడుకల్లో కొత్వాల పాల్గొని, చిరంజీవిని ఆశీర్వదించారు. పాత పాల్వంచ నివాసి కుసుమరాజుల సత్యనారాయణ మనుమరాలు అన్నప్రాసన వేడుకల్లో కొత్వాల పాల్గొని, చిరంజీవిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, గంధం నర్సింగరావు,తదితరులు పాల్గొన్నారు.

## పండితాపురం పశువుల సంతలో సౌకర్యాలు కల్పించాలని వినతి ..

ఎంపీడీవో కు వినతిపత్రం సమర్పిస్తున్న పండితాపురం గ్రామస్తులు.

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 7 (అక్షరంన్యూస్)



తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్దదైన సంతగా పేరుపొందిన కామేపల్లి మండలం పండితాపురం శ్రీకృష్ణ ప్రసాద్ పశువుల సంత ఈ సంవత్సరం రెండు కోట్ల 42 లక్షల 30 వేల రూపాయలకు వేలం నిర్వహించబడింది. ఇంత పెద్ద ఎత్తున సంతకు నిధులు తద్వారా గ్రామపంచాయతీకి ఆదాయం ఉన్నప్పటికీ సంతలో కనీస సౌకర్యాలు లేకపోవడం గమనార్హం. ఈ విషయంపై పండితాపురం గ్రామస్తులు సోమవారం నాడు కామేపల్లిఎంపీడీవో కు సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. సంతకు మంగళవారం రాత్రి పూట పశువులను రైతులు బేరగాళ్లు తీసుకొని రావడం వల్ల విద్యుత్ సౌకర్యం సరిగా లేకపోవడం వలన చాలా ఇబ్బందులు పడుతున్నారని, నీరు సౌకర్యం సరిగా లేకపోవడం వలన, ఎప్పుడో ఉన్న పాత నల్లాల నుండి నీరు రాకపోవడం, ఎప్పుడో వేసిన బోరు తప్ప మళ్ళీ కొత్తగా పెరుగుతున్న జనాభాకు నీటి సౌకర్యం అందకపోవడం వలనపశువులు జీవాలు ప్రజలు అవస్థలు పడుతున్నారు. వేసవికాలంలో ఇంకా చాలా దారుణమైన పరిస్థితి ఉందని వివరించినట్లు తెలిపారు ఇంకా రెండు బోర్లు వేసి నల్లాలు, హౌస్ లు కట్టించాలని, అంతేకాకుండా సంతలో తరచుగా జేబు దొంగతనాలు, మరియు పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలను దొంగలించడం జరుగుతూ ఉంది. రోడ్లపై దుకాణాలు పెట్టడం వలన ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలిగి ప్రమాదాలు జరుగుచున్నవని, పోలీస్ వారి మరియు గ్రామపంచాయతీ సిబ్బంది సహకారం ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని లిఖితపూర్వకంగా ఇచ్చిన వినతి పత్రంపై ఎంపీడీవో స్పందించి సత్వరమే పశువుల సంతలోని సౌకర్యాలను మెరుగుపరచగలమని, సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని తెలిపినట్లుగా గ్రామస్తులు వివరించారు ఈ కార్యక్రమంలో శీలం పుల్లయ్య గుగులోత్
రవి మరియు తదితరులు పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి చేయాలి

### ... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 07 అక్షరం న్యూస్**

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు తోలి కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.కమాన్ పూర్ మండలానికి చెందిన కల్వల జయ్య తనకు కాగజ్ నగర్ లో ఉన్న రేషన్ కార్డు ను కమాన్ పూర్ మార్చాలని కొరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారికు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.సుల్తానాబాద్ పట్టణానికి చెందిన సి హెచ్. శ్రీమన్ నారాయణ ఎల్ఆర్ఎస్ లో మా తండ్రి పేరు మీద ఉన్న స్థలం క్రమ బద్ధీకరణ కోసం దరఖాస్తు చేసుకోగా నిషేధిత స్థలం అని వస్తుందని, మా స్థలం ఉన్న ప్రాంతంలో చుట్టూ ఇండ్లు భవనాలు ఉన్నాయని, తమకు క్రమబద్ధీకరణ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మున్సిపల్ కమిషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.గోదావరిఖని పట్టణానికి చెందిన జి.ఆర్. ప్రసాద్ 49వ డివిజన్ లో రోడ్డును ఆక్రమిస్తూ ప్రహరీ గోడ నిర్మాణం జరుగుతుందని, దీనిని తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, రామగుండం మున్సిపల్ కమిషనర్ కు రాస్తూ వెంటనే విచారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చలి వేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే విజ్జన్న



**పెద్దపల్లి టౌన్ ఏప్రిల్ 07 అక్షరం న్యూస్**

పెద్దపల్లి పట్టణ కేంద్రంలో జెండా చౌరస్తా వద్ద వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని సత్యాసాయి సేవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో సత్యాసాయి సేవ సమితి సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసన్ని స్థాయి

### క్రికెట్ విజేతలకు బహుమతులు అందించిన ఎమ్మెల్యే



**పెద్దపల్లి టౌన్ ఏప్రిల్ 07 అక్షరం న్యూస్**

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకుని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా పాల్గొని మొదటి విజేతగా పెద్దపల్లి పోలీస్ టీం వారికి మొదటి బహుమతి 50,000 రూపాయలు ట్రోఫీ మరియు రెండో బహుమతిగా వెటర్నరీ డాక్టర్స్ టీం వారికి 25,000 రూపాయల ట్రోఫీని ఎమ్మెల్యే విజయరమణారావు అందించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు లైఫ్ లో బిజీగా ఉండే ఉద్యోగులకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం మంచి ఆలోచన అని అన్నారు ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించిన ఐఎంఏ ప్రతినిధులను అభినందించారు ఉద్యోగ విధి నిర్వహణకు ఆటంకం కలగకుండా నాలుగు ఆదివారాలు టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయం అన్నారు 10 సంవత్సరాలకు ఒక ట్రెండ్ చేంజ్ అవుతుందని ప్రస్తుతం బ్యాట్స్ మెన్ కు అనుకూలంగా మారిందని తెలిపారు పోటీలలో గెలుపు ఓటములు సహజమని రన్నర్ అప్ గా నిలిచిన అగ్రి వెటర్నరీ టీం రాబోయే పోటీలలో విన్నర్ అఫ్ గా నిలిచేందుకు కృషి చేయాలన్నారు పోలీసులు ఉద్యోగరీత్యా ఫిట్నెస్ గా ఉంటారని వారు విన్నర్ అప్ గా నిలవడంలో ఆశ్చర్యమేమీ లేదని అన్నారు ఈకార్యక్రమంలో పెద్దపల్లి ఏసిపి జి.కృష్ణ, పెద్దపల్లి సుల్తానాబాద్ సిఐలు ప్రవీణ్ కుమార్ సుబ్బారెడ్డి ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్ డిఎంహెచ్ఓ డాక్టర్ అన్న ప్రసన్నకుమారి పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ డీఈవో ఆదిరెడ్డి ఏడిఏ శ్రీనాథ్, ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ రమాకాంత్ కార్యదర్శి డాక్టర్ ప్రణీత్ మరియు పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యర్రా శ్రీకాంత్ మృతికి మంత్రి పొంగులేటి సంతాపం..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 7( అక్షరంన్యూస్)**

ఖమ్మం: సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ మృతికి తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం ఉదయం ఓ ప్రకటన విడుదల చేశారు. చిన్నతనం నుంచే అనేక ప్రజా ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నారని పేర్కొన్నారు. ఆయన మృతి వారి పార్టీకి తీరని లోటు అని తెలిపారు. శ్రీకాంత్ ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నట్లు ప్రకటించారు.

# కబ్జా చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ ఏప్రిల్ 7.**



భూ కబ్జా చేసిన వ్యక్తిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకొని బాధితులకి న్యాయం చేయాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ కార్యదర్శి గుగ్గిళ్ళ వీరయ్య, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బీమా నాయక్ లు కోరారు. జిల్లాలోని బయ్యారం మండలం కొత్తపేట శివారు దుబ్బ గూడెం సమీపంలోని కాటమయ్య దేవాలయం సమీపంలో సర్వేనెంబర్ 153 లోని సుమారు 6 ఎకరాల భూమిని, అగ్రవర్ణానికి చెందిన బండి సైదులు, బండి నరేష్ గత కొన్ని సంవత్సరాలుగా కౌలు రూపంలో తీసుకొని యజమానికి బెదిరించి భయభ్రాంతులను చేసి ఆ యొక్క భూమిని ఆక్రమించుకున్నారని వారు తెలిపారు.

ఆ భూములను ఆక్రమించిన వారి పై చర్యలు తీసుకోవాలని సోమవారం బయ్యారం తహశీల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ ప్రాంతం ఏజెన్సీ ప్రాంతం, వన్ ఆఫ్ 70 చట్టం, పిసా చట్టం ఉన్న అమలు లో వున్న ఆ చట్టాలను తూట్లు పొడుస్తూ, స్థానిక తాసిల్దార్ కు అనేకసార్లు దరఖాస్తులు సమర్పించిన, స్థానిక తాసిల్దార్ పట్టించుకోవడం లేదనీ ఆవేదన వ్యక్తం చేశారు......ఐటిడిఏ కోర్టు, ఆర్డిఓ కోర్టు, హైకోర్టు ఈ భూమి గిరిజనులకే చెందుతుంది అని తీర్పు ఇచ్చిందని, ఈ తీర్పు వచ్చి 25 సంవత్సరాలు అవుతున్న కూడా స్థానిక తాసిల్దార్ ఆ భూమినీ ఆక్రమించిన అగ్రవర్ణాలకు చెందిన బండి సైదులును బండి నరేష్ లను ఆ భూమి నుండి ఖాళీ చేయించడం లేదు, ఇప్పటికీ 25 సంవత్సరాల అవుతున్న ఎందుకు అగ్రవర్ణాలకు సపోర్ట్ చేస్తున్నారో అర్థం కావడం లేదని మండిపడ్డారు.మానుకోట జిల్లా అధికారుల్లారా మీరు ప్రజలకు సేవ చేయడానికి వచ్చారా? అగ్రవర్ణాల దగ్గర డబ్బులు సంపాదించుకోవడానికి వచ్చారా? డబ్బులు సంపాదించుకోవడానికి వస్తే అగ్రవర్ణాల ఇంట్లో పని చేయండి ప్రజలు కట్టించిన ఆఫీసులో పని చేయకండి అని హెచ్చరించారు.... 2016లో కోర్టులు తీర్పులిచ్చిన స్థానిక కోర్టును చట్టాలను ధిక్కరిస్తున్నారు అని, తాసిల్దార్ పట్టించుకోవడం లేదు అని, అధికారులు గనుక ఈ భూమిని స్వాధీనం చేసుకోకపోతే,మా సంఘాల ఆధ్వర్యంలో మేమే భూమిని అక్రమించుకొని పేదలందరికీ గుడిసె లేపించి పేదలకు పంచుతామని అన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఆర్డిఓ , స్థానిక తహసిల్దార్, స్పందించకపోతే మీపై సస్పెండ్ అయ్యేంతవరకు పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. వినతి పత్రం సమర్పించిన వారిలో ఎంఎస్పి (మహాజన సోషలిస్ట్ పార్టీ)జిల్లా అధ్యక్షురాలు ఎండి రజియా, ఎమ్మార్పీఎస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కత్తుల రేణుక, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దుప్పెల్లి అనిల్, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి గంటా శ్రీనివాస్, లంబాడి హక్కుల పోరాట సంఘం మండల అధ్యక్షుడు గుగులోతు భద్రు నాయక్, జిల్లా నాయకులు గుగులోతు మంగీలాల్ నాయక్, సోమోజీ నాయక్, చంద్రశేఖర అజాద్ నాయక్, జవహర్లాల్ నాయక్,రమేష్ నాయక్ ,ఎల్ ఎస్ ఓ జిల్లా అధ్యక్షులు గుగులోతు శివ వర్మ ,కున్సోత్ రమేష్ నాయక్, ప్రసాద్ నాయక్,కొప్పుల కిరణ్ కుమార్, రవి ,కందిపాటి బిక్షపతి ,నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకటేష్,రామనాథం తదితరులు పాల్గొన్నారు.

## ఈశ్వర్ కృపా వృద్ధాశ్రమంలో దీప్తి మహిళా సమితి సంక్షేమ కార్యకలాపాలు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 7 పెద్ద పల్లి జిల్లా అక్షరం న్యూస్**

దీప్తి మహిళా సమితి సంక్షేమ కార్యక్రమాల కింద, ఎన్టిపిసి రామగుండం సమీపంలోని వీర్లపల్లి గ్రామంలో ఉన్న ఈశ్వర్ కృపా వృద్ధాశ్రమంలో సోమవారం వృద్ధులకు సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు శ్రీమతి రాఖీ సమంత నేతృత్వంలో నిర్వహించారు. ఆశ్రమంలో ఉంటున్న వృద్ధులకు , పరుపులు, దిండ్లు, బెడ్‌షీట్లు, దిండు కవర్లు మరియు అవసరమైన ఆహార పదార్థాలను పంపిణీ చేశారు. అనంతరం వృద్ధులతో మాట్లాడుతూ వారి యోగక్షేమలో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమితి ఉపాధ్యక్షురాలు శ్రీమతి జ్యోత్సన త్రిపాఠి, శ్రీమతి. ఈ కార్యక్రమానికి ఇన్-చార్జ్ బాల్ భవన్, రూపా సింఘా రాయ్ మరియు ఇతర సీనియర్ సభ్యులు హాజరయ్యారు. వృద్ధుల ముఖాల- కొద్దిసేపు నవ్వులు వెలుగులు చూడడం ఎంతో ఆనందంగా ఉందని రాఖీ సమంత అన్నారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమ నిర్వాహకులు పీటి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవంగా సందర్భంగా వైద్య విద్యార్థులతో ఆరోగ్య అవగాహన ర్యాలీ...




**భద్రాద్రి కొత్తగుడెం జిల్లా, ఏప్రిల్ 7( అక్షరంన్యూస్)**

2025 ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా, భద్రాద్రి కొత్తగూడెంలోని ప్రభుత్వ వైద్య కళాశాల, కమ్యూనిటీ మెడిసిన్ విభాగం, వైద్య విద్యార్థులతో ఆరోగ్య అవగాహన నడకను నిర్వహించారు.1950 నుండి ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుకుంటారు - డబ్ల్యు హెచ్ ఓ వ్యవస్థాపక దినోత్సవం - ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు ఆందోళన కలిగించే ఒక నిర్దిష్ట ఆరోగ్య అంశంపై దృష్టిని ఆకర్షిస్తుంది. ఈ సంవత్సరం 2025 థీమ్- ఆరోగ్యకరమైన ప్రారంభాలు, ఆశాజనక భవిష్యత్తులు. నివారించదగిన ప్రసూతి మరియు నవజాత శిశువు మరణాలను అంతం చేయడానికి ప్రయత్నాలను వేగవంతం చేయడం మరియు మహిళల దీర్ఘకాలిక ఆరోగ్యం మరియు శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇవ్వడం. ప్రతి స్త్రీ మరియు శిశువు మనుగడ సాగించడానికి మరియు అభివృద్ధి చెందడానికి సహాయం చేయడం. మూడవ మరియు మొదటి సంవత్సరం చదువుతున్న దాదాపు 200 మంది ఎంబిబిఎస్ విద్యార్థులు అవగాహన పెంచడానికి నినాదాలు, ప్లకార్డులతో నడకలో పాల్గొన్నారు. విద్యార్థులతో పాటు ప్రిన్సిపల్ డాక్టర్ రాజా కుమార్, డాక్టర్ వనిత యెల్డి, హెచ్ ఓడి, కమ్యూనిటీ మెడిసిన్, డాక్టర్ హృదయ్ చందు, ఎస్ ఆర్ , కమ్యూనిటీ మెడిసిన్, డాక్టర్ రత్నమణి, హెచ్ ఓ డి బయోకెమిస్ట్రీ, డాక్టర్ ప్రసన్న, హెచ్ ఓ డి, అనాటమీ, సుధాకర్, ట్యూటర్, బయోకెమిస్ట్రీ, డాక్టర్ గోపాల్, డాక్టర్ స్మృతి, డాక్టర్ శ్రీవాస్తవ్, ఎం ఎస్ డబ్ల్యు- భద్రమ్మ, హెచ్ ఈ- ఆమని, లక్ష్మి భాయి, సహాయక సిబ్బంది- సుమలత, శ్రవణ్, సాయి, రాంబాబులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఉపాధ్యాయుల సర్విస్ రిజిస్టర్ ప్రారంభం..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 7( అక్షరంన్యూస్)**

ఏన్కూర్ కాంప్లెక్స్ లో నూతనంగా డీఎస్సీ 20 24 ద్వారా ఎంపిక కాబడి వివిధ పాఠశాలల్లో నియామకమైన ఎనిమిది మంది ఉపాధ్యాయుల సర్వీస్ రిజిస్టర్ లను ఈరోజు ప్రారంభించడం జరిగిందని కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు కే సైదయ్య తెలిపారు. ఏనుకూరు కాంప్లెక్స్ లోని జన్నారం పాఠశాల ఉపాధ్యాయులు దివ్య, నాగమణి నాచారం హెచ్ డబ్ల్యు ప్రాథమిక పాఠశాలలోని నాగ శిరీష, ఏన్కూర్ హరిజనవాడ పాఠశాలలోని సింధు, నాచారం యుపిఎస్ లోని శివ, ప్రసాద్ భద్రుతండ పాఠశాలలోని దివ్య, మునియా తండా పాఠశాలలోనే కార్తీక్ సర్వీస్ రిజిస్టర్లు ప్రారంభించారు.

## ఏనుకూర్లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ర్యాలీ...





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 7 (అక్షరంన్యూస్)**

సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జడ్.పి.హెచ్.ఎస్ ఏన్కూర్ విద్యార్థులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏన్కూర్ వారి ఆధ్వర్యం లో ర్యాలీ నిర్వహించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే సైదయ్య తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ రాములు మాట్లాడుతూ అసంక్రమిక వ్యాధులు అయినా గుండె సంబంధిత వ్యాధులు, క్యాన్సర్, ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు ,మధుమేహం గురించి తెలియజేసి వీటిని మన చెంతకు రాకుండా ఆరోగ్యపరమైన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. తల్లులు మరియు శిశువుల ఆరోగ్యం ,ఆరోగ్యకరమైన కుటుంబాలు సమాజానికి పునాదులు అని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించబడిన ర్యాలీలో ఆరోగ్యమే మహాభాగ్యం అని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచండి వ్యాధులను నివారించండి, కోట్లతో కొనలేనిది ఆరోగ్యం ఒకటే అని నినాదాలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాములు, ప్రధానోపాధ్యాయులు సైదయ్య ,ఉపాధ్యాయులు శ్రీరామ్ మూర్తి ,వర్జినియా, నాగ శిరీష, దేవి , ప్రసాద్, శివ ,కార్తీక్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన పోరాడే వారిని నిర్బంధించి ప్రజా ఉద్యమాలను ఆపలేరు..

**తెలంగాణ గిరిజన సంఘం**
**జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్ర**
**చలో హైదరాబాద్ గిరిజన సంక్షేమ**
**భవన్ ముట్టడి దృష్ట్యా ముందస్తుగా**
**భూక్యా వీరభద్రంను గృహ**
**నిర్బంధం చేసి అరెస్ట్ చేసిన వైరా పోలీసులు.**
**అక్రమ అరెస్టులను ఖండించిన సిపిఐ(ఎం) నేతలు.**





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ /వైరా 7 (అక్షరంన్యూస్)**
ప్రజల పక్షాన పోరాడే వారిని నిర్బంధించి ప్రజా ఉద్యమాలను ఆపలేరని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం అన్నారు. గిరిజన ట్రైకర్ రుణాలు వెంటనే విడుదల చేయాలని గిరిజన సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో చలో గిరిజన సంక్షేమ భవన్, హైదరాబాద్ ముట్టడి పిలుపులో మేరకు ముందస్తుగా వైరా పోలీసులు తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రను రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో సోమవారం తెల్లవారుజాము నుంచి గృహ నిర్బంధం చేసి అనంతరం పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం మాట్లాడుతూ గిరిజనులకు గత మూడు సంవత్సరాల క్రితం 30 వేలమంది గిరిజనులకు మంజూరైన 219 కోట్ల రూపాయల ట్రైకార్ రుణాలను రాష్ట్ర ప్రభుత్వం రద్దుచేసి గిరిజన నిరుద్యోగుల నోట్లో మట్టి కొట్టడాన్ని నిరసిస్తూ చలో హైదరాబాద్ వెళ్లే ప్రయత్నాన్ని రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను ఉపయోగించి అక్రమంగా గృహనిర్బంధం చేసి అరెస్ట్ చేయటాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రజల పక్షాన పోరాడే వాళ్లను కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం అడుగడుగునా అడ్డుకోవడం, పోలీసుల ద్వారా నిర్బంధం ప్రయోగించడం ఏమాత్రం మంచిది కాదని హెచ్చరించారు. ఎన్నికల సందర్భంగా ఆరు గ్యారెంటీలతో పాటు ఏడో గ్యారెంటీ ప్రజాస్వామ్యం కాపాడు తామని చెప్పి ఇచ్చిన మాటను నిర్బంధాల ద్వారా తుంగలో తొక్కుతున్నారని విమర్శించారు. ప్రజా ఉద్యమాలు, పోరాటాలను, అరెస్టులు, నిర్బంధాలతో అడ్డుకోలేరని, ప్రభుత్వంలో మార్పు రాకపోతే ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. భూక్యా వీరభద్రంను అక్రమ అరెస్టు, గృహనిర్బంధం చేయటాన్ని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా టౌన్, రూరల్ కార్యదర్శులు చింతనిప్పు చలపతిరావు, బాణాల శ్రీనివాసరావు తీవ్రంగా ఖండించారు. పోలీస్ స్టేషన్ ఉన్న భూక్యా వీరభద్రంను సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా పట్టణ నాయకులు గుడిమెట్ల మోహన్ రావు, అమరనేని కృష్ణ సందర్శించి వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆందోళన నిర్వహించారు. అనంతరం వ్యక్తిగత పూచికత్తుపై విడుదల చేశారు.

## సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షులు

# రణదీవే 35 వ వర్ధంతి



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షులు బీటి రణదీవే 35వ వర్ధంతి సందర్భంగా ఆదివారం సాయంత్రం ఎన్ టి పి సి సిఐటియు ఆఫీసు లో బి టి ఆర్ చిత్రపటానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ బిక్షపతి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పిన్ని వయసులోనే స్వతంత్ర ఉద్యమంలో చురుకుగా పాల్గొంటూ ,విద్యలో కూడా చాలా ముందుండే వాడు ఎమ్మెస్సీలో గోల్డ్ మెడల్ సాధించాడు స్వాతంత్ర పోరాటంలోనే కార్మిక నాయకుడిగా ఎదుగుతూ కార్మిక సంఘాన్ని స్థాపించారు. స్వతంత్ర అనంతరం 1970 లో ఐక్యత పోరాటం నినాదంతో సిఐటియు ఏర్పడ్డప్పుడు . సిఐటి యు అధ్యక్షుడిగా నియమించబడ్డారు, కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి అనేక సమ్మె పోరాటాలకు నాయకత్వం వహించారు. కార్మిక రాజ్య స్థాపన లక్ష్యంగా శ్రందోపిడి,సామాజిక అణచివేతలకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలను ముందుకు తీసుకు పోవలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ఎం రామాచారి, గిట్ల లక్ష్మారెడ్డి,ఎన్. శంకర్, కే రాజ్ కుమార్, టి మల్లేష్ డి. శ్రీనివాస్, గుంటి నాగభూషణం లక్ష్మయ్య, ఏం సంపత్ , పాల్గొన్నారు.

## గర్ల్ ఎంపవర్‌మెంట్ మిషన్ 2025 మెడికల్ స్క్రీనింగ్ క్యాంప్






**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 7 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**
రాబోయే గర్ల్ ఎంపవర్‌మెంట్ మిషన్ 2025 లో భాగంగా, సోమవారం జ్యోతినగర్‌లోని పిటిఎస్‌లోని కాకతీయ ఫంక్షన్ హాల్‌లో సమగ్ర వైద్య తనిఖీని నిర్వహించారు.నాలుగు మండలాల నుండి మొత్తం 194 మంది బాలికలు స్క్రీనింగ్ ప్రక్రియలో పాల్గొన్నారు. మూల్యాంకనాల ఆధారంగా, 120 మంది బాలికలను 2025 మే నెలలో జరగనున్న 28 రోజుల రెసిడెన్షియల్ వర్క్‌షాప్‌లో పాల్గొనడానికి ఎంపిక చేస్తారు.గర్ల్ ఎంపవర్‌మెంట్ మిషన్ 2018లో ఎన్టిపిసి వింధ్యాచల్, రిహంద్ మరియు సింగ్రౌలిలో ప్రారంభించారు, అద్భుతమైన విజయం కారణంగా త్వరగా ఊపందుకుంది. తరువాత వివిధ ప్రాజెక్టుల్లో స్థానాల్లో విస్తరించింది. 2019లో రామగుండం తన మొదటి జం వర్క్‌షాప్‌ను నిర్వహించింది, ఇది యువతులకు సాధికారత కల్పించడం మరియు వారి ఆకాంక్షలను పెంపొందించడం పట్ల అచంచలమైన నిబద్ధతకు నాంది పలికింది.2025లో, పొరుగున ఉన్న ప్రభుత్వ పాఠశాలల నుండి 120 మంది బాలికలను ఈ పరివర్తనాత్మక 28 రోజుల నివాస కార్యక్రమానికి ఎంపిక చేస్తారు. ప్రతి రోజు మనస్సు మరియు శరీరం రెండింటినీ పునరుజ్జీవింపజేయడానికి యోగా సెషన్‌లతో ప్రారంభమవుతుంది, తరువాత పోషకమైన భోజనం ఉంటుంది. పాఠ్యాంశాల్లో ఇంగ్లీష్ మరియు హిందీ వ్యాకరణం, కంప్యూటర్ అక్షరాస్యత, గణితం, సైన్స్, జీవిత నైపుణ్యాలు, నృత్యం, కరాటే మరియు వివిధ సహ-పాఠ్య కార్యకలాపాలు ఉంటాయి, ఇవి సమగ్ర అభివృద్ధిని నిర్ధారిస్తాయి.

## దాచపురం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన..

ఏడిఏ తుమ్మలపల్లి కరుణ శ్రీ , ఏఓ మయన్ మంజూఖాన్







**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 7/ వైరా (అక్షరంన్యూస్)**
దాచాపురం వరి కొనుగోలు కేంద్రం ను వ్యవసాయ శాఖ అధికారులు సోమవారం పరిశీలించారు. వైరా మండల పరిధిలోని దాచాపురం గ్రామం లో వైరా వ్యవసాయ సహాయ సంచాలకులు తుమ్మలపల్లి కరుణ శ్రీ వైరా వ్యవసాయ అధికారి మయన మంజూఖాన్ వారు ధాన్య కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ.. దాదాపు 250 ఎకరాలద వరకు వరి కోతలు పూర్తి అయినవి మండలంలో 23 వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది.అందరు రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైరా వ్యవసాయ సహాయ సంచాలకులు తుమ్మలపల్లి కరుణ శ్రీ , వైరా మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సి రెడ్డి గరికపాడు సొసైటీ చైర్మన్ అయిలూరి కృష్ణారెడ్డి వైరా వ్యవసాయ అధికారి మయన మంజూఖాన్ వ్యవసాయ విస్తరణ అధికారి సపవత్ సైదులు, రైతులు శీలం నాగిరెడ్డి, గూడూరు కృష్ణారెడ్డి, ముక్కర వెంకట కృష్ణ రెడ్డి , ముక్కర పుల్లారెడ్డి,సామల శివారెడ్డి,వెమిరెడ్డి బాల కోటారెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా వాణిజ్య పన్నుల యుద్ధంతో మన వ్యవసాయం నాశనం ..

తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి
బొంతు రాంబాబు
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు కోణిదెన
సీతారామయ్య 48 వర్ధంతి ..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 7/ వైరా (అక్షరంన్యూస్)**
వైరా:- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అనుసరిస్తున్న స్వీయ రక్షణ ,ప్రతికార పన్నులు విధానం తో భారత ప్రభుత్వం అమెరికా నుంచి దిగుమతి చేసుకునే వ్యవసాయ ఉత్పత్తుల పై సుంకాలు తక్కువ చేస్తే మన వ్యవసాయం మరింత సంక్షోభం లోకి పోతుంది అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. సోమవారం వైరా మండలం గొల్లెన్ పాడ్ గ్రామం లో జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు కోణిదెన సీతారామయ్య 48 వర్ధంతి ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో బొంతు రాంబాబు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట కాలం నుంచి భూమి, సాగు వ్యవసాయం ప్రధాన ఎజెండాగా పోరాటం కొనసాగుతుందని అన్నారు. అమెరికా అధ్యక్షుడు గా ట్రంప్ రెండవ సారి అధికారం చేపట్టిన తరువాత వాణిజ్య యుద్ధం తో అమెరికా వివిధ దేశాల నుంచి దిగుమతి చేసుకునే ఉత్పత్తుల పై భారీ సుంకాలు విధించడం తో ఆర్థిక సంక్షోభాలు సంభవించే అవకాశం ఉందని అన్నారు . భారత ఉత్పత్తుల పై 27 శాతం సుంకాలు వసూలు చేయాలని అమెరికా ప్రభుత్వం నిర్ణయం తో భారత ప్రభుత్వం ఒత్తిడి తో అమెరికా నుంచి వచ్చే దిగుమతులు పై ఇప్పటికే వసూలు చేస్తున్న సుంకాలు తక్కువ చేస్తే బియ్యం, గోధుమలు, పాలు, సీఫుడ్ ఇతర ఆహార పదార్థాలు ఇబ్బడి ముబ్బడిగా భారత లోకి వచ్చి మన వ్యవసాయం పూర్తిగా దెబ్బతిన్నే అవకాశాలు ఉన్నాయి అని అన్నారు, అమెరికా లో నూటికి రెండు శాతం వ్యవసాయం మీద ఆధారపడి ఉంటే భారత దేశంలో 50 శాతం మంది ప్రజలు ఆధారపడి ఉన్నారు అని అన్నారు . అందుకే మోడీ ప్రభుత్వం స్వదేశీ రైతుల రక్షణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో సిపిఎం సినీయర్ నాయకులు తోట నాగేశ్వరరావు, మండల కమిటీ సభ్యులు అమరనేని వెంకటేశ్వరరావు, శాఖ కార్యదర్శి వెంపటి రాజా,ఆళ్ళ శ్రీనివాస్ చంద్ర ప్రసాద్ రాజేంద్ర ప్రసాద్, కోణిదెన ధర్మారావు, రాజబాబు గ్రామ ప్రముఖులు అమరనేని సాంబశివరావు, అమరనేని అప్పారావు, కుటుంబ సభ్యులు కొణిదెన రవి, భవిత, తదితరులు పాల్గొన్నారు.

# టియుసిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి..

## టియుసిఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు డి శ్రీనివాసరావు




**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్/7తల్లాడ (అక్షరంన్యూస్)**
అసంఘటిత సంఘటిత రంగంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తూ పోరాడుతున్నదని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మిక చట్టాల సవరణ బిల్లుకు వ్యతిరేకంగా అలుపెరుగని పోరాటం నిర్వహిస్తున్న టి.యు సి ఐ జిల్లా ప్రథమ మహాసభ ఏప్రిల్ 13న వైరా పట్టణంలో నిర్వహించబోతున్నాము దీనికి కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని టియుసిఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు డి శ్రీనివాసరావు కోరారు. తల్లాడ మండల కేంద్రంలో మహాసభలు జయప్రదం చేయాలనికోరుతూ ప్రచార కార్యక్రమం నిర్వహిస్తూ వారు వివిధ కార్మికుల వద్దమాట్లాడుతూ ప్రభుత్వ రంగ పరిశ్రమలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అదేవిధంగా కార్మికుల హక్కుల సాధనకై నిరంతరం పనిచేస్తుంది ఈ జిల్లాలో భవనిర్మాణ కార్మికుల సమస్యల పైన హమాలీ మున్సిపల్ వర్కర్స్ సమస్యల పై విద్యుత్తు అంగన్వాడీ కేజీబీవీ వర్కర్స్ సమస్యల పైన నిరంతరం పోరాట నిర్వహిస్తున్నటువంటి సంఘం టియసిఐ సంఘం జిల్లాలో రాష్ట్రంలో కార్మికులకు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలపై నిరంతరం పోరాటం నిర్వహిస్తున్నది భవిష్యత్తులో కార్మికుల హక్కుల కోసం పోరాట నిర్వహించుకోవడానికి జిల్లాలో ఉన్న ఉద్యమ నిర్మాణాన్ని సమీక్షించుకోవడానికి ఏప్రిల్ 13న వైరా పట్టణంలో ప్రథమ మహాసభ జరగబోతున్న కావున దీనికి అన్ని అనుబంధ కార్మిక సంఘల నాయకులు కార్యకర్తలు అధికల సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి మరొకసారి పిలుపునివ్వడం జరిగింది.ఈ ప్రచార కార్యక్రమంలో ,లిటియుసిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్మియా తల్లాడ ఏరియా కమిటీ సభ్యులు టి శ్రీను సిహెచ్ నరేష్ భూక్య రవి రామారావు రామకృష్ణ రాఘవ నర్సరావు వెంకటేశ్వర్లు పుల్లయ్య శివ ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీపీసీ రామగుండంలో 2025 ప్రపంచ ఆరోగ్య దినోత్సవం







**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని, ధన్వంతరి హాస్పిటల్. ఆధ్వర్యంలో సోమవారం రామగుండం టౌన్షిప్ లో ఉద్యోగులు వారి కుటుంబాలతో మార్నింగ్ వాక్ కార్యక్ర మాన్ని నిర్వహించారు.. ఈ కార్యక్రమాన్ని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత, దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు శ్రీమతి రాఖీ సమంత ప్రారంభించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్లు, విభాగాధిపతులు, చీఫ్ మెడికల్ ఆఫీసర్, డాక్టర్ లక్ష్మి, యూనియన్ కార్యదర్శి రాజేశ్వర్, వెల్నెస్ కమిటీ సభ్యులు లయన్స్ క్లబ్ జిల్లా కంటి వైద్య శిబిర నిర్వహణ కమిటీ చైర్మన్ సంధినేని గోపాల్ రావు అధికారుల సంఘం నేతలు మహేందర్ నవనీత్ రాథోడ్ ప్రతినిధులు, దీప్తి మహిళా సమితి సభ్యులు వెల్నెస్ కమిటీ సభ్యులు ఉత్సాహంగాపాల్గొన్నారు. టౌన్షిప్ లో మార్నింగ్ వాక్ కొనసాగింది.

ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సమంత మాట్లాడుతూ ముఖ్యంగా నేటి వేగవంతమైన ప్రపంచంలో ఒత్తిడి మరియు నిద్ర సంబంధిత సవాళ్లకు పెరుగుతున్న దోహదపడే డిజిటల్ స్క్రీన్ సమయాన్ని తగ్గించడంలో అంతర్గతంగా మార్పును ప్రారంభించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. మార్నింగ్ అనంతరం, బి ఎంఐఎంఐ చెక్-అప్ క్యాంప్ మరియు ఇంటరాక్టివ్ హెల్త్ అవేర్‌నెస్ సెషన్‌లు నిర్వహించారు.. సీనియర్ గైనకాలజిస్ట్ ఐఎంఏ రామగుండం) డాక్టర్ లక్ష్మీవాణి , డైటీషియన్ (అపోలో రీచ్ హాస్పిటల్, కరీంనగర్) డాక్టర్ దివ్య సాయి వంటి ప్రఖ్యాత వక్తలు పోషకాహారం, జీవనశైలి మార్పులు నివారణ ఆరోగ్య సంరక్షణ యొక్క ప్రాముఖ్యతపై అంతర్దృష్టితో కూడిన ప్రసంగాలు చేశారు. వారి నిపుణుల మార్గదర్శకత్వం హాజరైన వారిని ఆరోగ్య కరమైన దినచర్యలను అవలంబించడానికి దీర్ఘకాలిక శ్రేయస్సు వైపు చురుకైన చర్యలు తీసుకోవడానికి దోహద పడింది.

## రామగుండం సోషల్ వెల్ఫేర్ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన రామగుండం ఎమ్మెల్యే



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్7 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**



రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సోమవారం రామగుండం సామాజిక సంక్షేమ గురుకుల పాఠశాలను ఆకస్మాత్తుగా సందర్శించి, పాఠశాలలో ఉన్న వసతులను స్వయంగా పరిశీలించారు. విద్యార్థుల జీవన నిబద్ధత, ఆహార వసతి, తరగతుల నిర్వహణ, హాస్టల్ పరిపాలన తదితర అంశాలపై నేరుగా విద్యార్థులతో మాట్లాడి సమాచారం సేకరించారు. విద్యార్థుల అభిప్రాయాలను బట్టి విద్యా ప్రమాణాలు మెరుగుపడాలనే దృష్టితో విద్యార్థులకు అందుతున్న భోజనం నాణ్యతను పరీక్షించి, హాస్టల్ గదులు, మరుగుదొడ్లు, నీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాలపై అధికారులు ఎంతవరకు శ్రద్ధ వహిస్తున్నారన్న విషయాన్ని ఆయన సమీక్షించారులి. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ %-%లి"ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు మంచి వాతావరణంలో చదువుకోవడం అనేది అత్యంత అవసరం. వసతుల లోపం వల్ల విద్యార్థుల భవిష్యత్ దెబ్బతినకూడదు. అందుకే ఇలా అకస్మాత్తుగా వచ్చి మౌలిక సదుపాయాలు పరిశీలించా. ఏ లోపాలైనా వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటా"లి అని హామీ ఇచ్చారు.లిఅలాగే, విద్యార్థులు నిస్సంకోచంగా తమ సమస్యలను వెల్లడించగలిగేలా ఒక శ్రవణ విధానం ఫీడ్ బ్యాక్ మెకానిజం ఏర్పాటు చేయాలన్న సూచనలను సంబంధిత అధికారులకు ఇచ్చారు. ఈ సందర్శనలో ఎమ్మెల్యే తో పాటు స్థానిక అధికారులు, పాఠశాల సిబ్బంది మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కేశవాపురం గ్రామం డబల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణంపై విచారణ జరిపించాలి..



### ప్రజావాణిలో వినతి పత్రం అందజేత..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్/ 7తల్లాడ (అక్షరంన్యూస్)**

కేశవాపురం గ్రామంలో 2021 వ సంవత్సరం అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇల్లు పూర్తిగా శిథిలా వ్యవస్థకు చేరాయని ఆ బెడ్ రూముల్లో నివాసముంటున్న పేదలు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని జీవిస్తున్నారని నాసిరకమైన సిమెంట్ ఐరన్ బ్రిక్స్ తదితర మెటీరియల్ వలన ఇల్లు మొత్తం బీటలు వచ్చాయని తమకు న్యాయం చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో అధికారి ఆర్ ఐ భాస్కరరావు కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్మియాలి మాట్లాడుతూ గ్రామంలో 20 డబల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణం 2021 సంవత్సరంలో చేపట్టారని 2022 చివరిలో గ్రామంలో ఉన్న నిరుపేదలకు లాటరీ పద్ధతిలో ఎంపిక చేసి ఇల్లు ఇచ్చారని ఆ ఇండ్లలో నివాసం ఉండాలి అంటే చాలా ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడిందని స్లాబ్ యొక్క పై పెచ్చులు ఊడిపోతున్నాయని ఆదివారం మధ్యాహ్నం సమయంలో పైళ్ల మాధవి అనే మహిళలకు చెందిన మెట్లు ఒక్కసారిగా కుప్పకూలిపోయాయని ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడం వల్ల పెను ప్రమాదం తప్పిందని ఇలాంటి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని నాసిరకమైన వస్తువులను ఉపయోగించి ఇల్లు నిర్మాణం చేయటం వల్ల ఈ దుస్థితి వచ్చిందని వారు ఆరోపించారు తక్షణమే ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపించి అందుకు బాధ్యులైన కాంట్రాక్టర్లు మరియు అధికారులపై చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీగా డిమాండ్ చేస్తున్నామని వారు ఈ సందర్భంగా తెలిపారు.

## పోలేపల్లి రెవెన్యూ లో 60 సంవత్సరాల నుంచి సాగు చేస్తున్న దళిత పేదల కు అన్యాయం చేయవద్దు

**ఖమ్మం కలెక్టర్ ముజ్జమిల్ ఖాన్ కి తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు వినతి ..**





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 7 /వైరా అక్షరంన్యూస్)**

ఖమ్మం:- ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి రెవెన్యూ లో 60 సంవత్సరాల నుంచి దళితులు పేద రైతులు సాగు చేస్తున్న భూముల్లో నుంచి ఖాళీ చేయుచ్చే అలోచన ప్రభుత్వం విరమించుకోవాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు సోమవారం ఖమ్మం కలెక్టరేట్ లో గ్రీవెన్స్ లో కలెక్టర్ ముజ్జమిల్ ఖాన్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, సిఐటియు జిల్లా నాయకులు పెరుమాల పల్లి మోహన్ రావు పోలేపల్లి రెవెన్యూ లో 270 ఎకరాల లో నాగార్జున సాగర్ ఎడమ కాలువ అవసరం కోసం మట్టి తీసిన తర్వాత పట్టాదారు లు 60 సంవత్సరాల క్రితం దళితులు పేదల కు విక్రయం చేశారు అని అప్పుడు నుంచి 150 మంది రైతులు సాగు చేస్తున్నారు అని వారు లో కొందరు కి పట్టాదారు పాస్ పుస్తకాలు కూడా ఉన్నాయి అని వివరించారు, రైతులు సాగు చేస్తున్న భూములు కు పాస్ పుస్తకాలు లేని కారణంగా దళిత, పేద రైతుల ను సాగు భూములు నుంచి బలవంతంగా ఖాళీ చేయుచ్చే ప్రయత్నం చేయడం సరికాదని వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి తోట వెంకటరెడ్డి, కోండా కరుణాకర్, మద్ది వెంకటరెడ్డి,గడికోప్పుల నాగరాజు , కనకయ్య, కృష్ణ, నవీన్, బత్తుల వెంకటేశ్వర్లు ,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ సొసైటీ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో

# రైతులకు గన్నీ సంచులు అందించాలి..

### - జిల్లా కో-ఆపరేటివ్ సెల్ కన్వీనర్ -తేజావత్ బాలాజీ నాయక్





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్/7తల్లాడ (అక్షరంన్యూస్)**

తల్లాడ సొసైటీ పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు గన్ని బ్యాగులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రైతులతో కలిసి ఆదివారం తల్లాడ లో జరుగుతున్న ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా భాజపా నాయకులు మాట్లాడుతూ మండల పరిధిలో ధాన్యం వస్తూ ఉన్నదని వచ్చే అటువంటి గ్రామాలలో తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని తేమ పేరుతో తరుగు పేరుతో రైతులకు కొర్రీలు పెట్టకుండా పారదర్శకంగా ప్రభుత్వ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని చేయాలని కొనుగోలు విషయములో రైతులకు ఇబ్బందులు ఎత్తకుండా అకాల వర్షాలు భవించే పరిస్థితుల్లో రైతులందరకు పాలిథిన్ పట్టాలు ఇవ్వాలని ఈ యసంగిసేనలోనైనా అన్ని రకాల వడ్లకు500 రూపాయల ఇవ్వాలనిఈరోజు వినతి పత్రం సమర్పించారు. తల్లాడ సొసైటీ కేంద్ర పరిధిలో మాత్రమే గన్నీ బ్యాగులు ఇస్తూ సొసైటీ పరిధిలోని అన్నారుగూడెం గోపాలపేట వేల మంది రైతులు సొసైటీ కేంద్రాల వద్దనే పడికాపులు కాయాల్సివస్తున్న తరుణంలో ఏ కొనుగోలు కేంద్ర ప్రాంతంలోనే గన్నీ సంచులు రైతులకు అందజేయాలని వారు విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో జిల్లా కో-ఆపరేటివ్ సెల్ కన్వీనర్ తే తేజావత్ బాలాజీ నాయక్ భాజపా నాయకులు ఆపతి వెంకటరామారావు గాధ కృష్ణారావు పెరిక కిరణ్ కుమార్ చల్లా నరేష్ సమ్మెట రాంబాబు ఎల్లంకి సుధాకర్ పలువురు రైతులు నున్న రామారావు పిన్ని హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు

## వ్యక్తుల జీవనశైలే వ్యాధులకు మూలం .. ప్రముఖ సీనియర్ వైద్యులు డాక్టర్ సీతయ్య



**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 7 (అక్షరంన్యూస్)**

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ లోని నడక సాధకులకు 'వాసన్ ఐ కేర్' ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఉచిత వైద్య శిబిరంలో ముఖ్య అతిథిగా హాజరైన నగర ప్రముఖ వైద్యులు డాక్టర్ సీతయ్య వాకర్స్ సభ్యులకు చక్కని జీవన శైలిపై అవగాహన కలిగించారు. కార్యక్రమంలో సుమారు 100 మందికి పైగా సభ్యులకు బిపి, షుగర్, కంటి పరీక్షలకై ఉచిత కూ పన్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో రామనాథం, రాకం శ్యామ్ బాబు, విజయ్ కుమార్, వెంకట్, సదా, పద్మ, రమా శేఖరం, రజనీ, సబితా, లలిత, మంగా, కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి...

## అదనపు కలెక్టర్ అరుణశ్రీ





**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

. ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ అన్నారు. ఇటీవల మరణించిన మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుడు కొట్టె ప్రసాద్ కుటుంబానికి ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకం కింద ఎస్ బి ఐ లైఫ్ భీమా సంస్థ జారీ చేసిన రూ 2.00 లక్షల చెక్కును రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్ర మంలో అందజేశారు. ఈ సంధర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలవుతున్న ఈ బీమా పథకాలలో పారిశుద్ధ్య కార్మికులు , ఆర్ పి లు ప్రతి ఒక్కరూచేరాలని అన్నారు. దురదృష్టవశాత్తు వ్యక్తి దూరమయినప్పటికీ బీమా సొమ్ము ఆదుకుంటుందని అన్నారు . మరణించిన పారిశుద్ధ్య కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పిస్తున్నామని అన్నారు. ఈ సంధర్భంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ రవీందర్ సింగ్ , బ్రాంచ్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ భీమా పథకం ప్రయోజనాలను వివరించారు . ఏడాదికి రూ 436 చెల్లిస్తే రూ 2 లక్షల భీమా తో పాటు మరో రూ 20 అదనంగా చెల్లిస్తే రూ 2 లక్షల ప్రమాద బీమా కూడా వర్తిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి , సానిటరీ ఇన్స్పెక్టర్ కుమార స్వామి ,సిబ్బంది వసుధ, శంకర్ , పారిశుద్ధ్య కార్మిక సంఘం నాయకులు నడిపెల్లి మురళీధర్ రావు , మంథని లింగయ్య , రాయమల్లు , రాజేందర్ తదితరులు పాల్గొన్నారు. 2. స్వచ్ఛ సర్వేక్షణ్ లో రామగుండం నగరం ఉత్తమ ర్యాంకు సాధించేందుకు పౌర స్పందన లో ఫీడ్ బ్యాక్ ఎక్కువ మంది ఇవ్వాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ కోరారు. ఈ మేరకు మెప్మా ఆర్ పి లతో సోమవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.

స్వచ్ఛ సర్వేక్షణ్ లో పౌర స్పందనకు కూడా మార్కులు కేటాయించినందున ఎక్కువ మంది ఫీడ్ బ్యాక్ ఇస్తే మార్కులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. ఆన్ లైన్ లో ఫీడ్ బ్యాక్ నమోదు చేయడానికి మరో నాలుగు రోజులు గడువు ఉన్నందున స్వశక్తి మహిళలకు అవగాహన కల్పించి ప్రోత్సహించాలని అన్నారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి , సానిటరీ ఇన్స్పెక్టర్ కుమార స్వామి , మెప్మా టి ఎం సి మౌనిక , సి ఓ లు , ఆర్ పి లు పాల్గొన్నారు.

# రెడ్‌మీ కొత్త వైఫై ట్యాబ్.. రూ.20 వేలకే రోబో వాక్యూమ్ క్లీనర్



'స్మార్టర్ లివింగ్' పేరిట నిర్వహించిన కార్యక్రమంలో షావోమీ పలు కొత్త ప్రొడక్ట్‌లను విడుదల చేసింది. వీటిలో రెడ్‌మీ ప్యాడ్ ఎస్‌ఈ, బడ్స్ 5ఏ, రోబో వాక్యూమ్ క్లీనర్ ఎస్10, గార్మెంట్ స్టీమర్ ఉన్నాయి.ప్యాడ్ ప్రారంభ ధర రూ.12,999 కాగా.. స్టీమర్ రూ.2,299 నుంచి లభిస్తోంది. ఆయా డివైజ్‌ల ఫీచర్లు, ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం..!ఈ ప్యాడ్‌ను 11 అంగుళాల ఎల్‌సీడీ డిస్‌ప్లేతో తీసుకొచ్చారు. 6ఎన్‌ఎం ఆక్టాకోర్ స్నాప్‌డ్రాగన్ 680 ప్రాసెసర్‌ను అమర్చారు. ఆండ్రాయిడ్ 13 ఆధారిత ఎంఐయూఐ ప్యాడ్ 14 సిస్టమ్‌తో పని చేస్తుంది. వెనక 8ఎంపీ, ముందు 5ఎంపీ కెమెరా ఇచ్చారు. వైఫై, బ్లూటూత్ 5.2 కనెక్టివిటీ ఫీచర్లు ఉన్నాయి. 10వాట్ ఛార్జింగ్ సపోర్ట్‌తో 8,000 ఎంఏహెచ్ బ్యాటరీని పొందుపర్చారు. దీంట్లో మూడు వేరియంట్లు ఉన్నాయి. 4జీబీం128జీబీ ధర రూ.12,999, 6జీబీం128జీబీ ధర రూ.13,999, 8జీబీం128జీబీ ధర రూ.14,999. లాంచింగ్ సందర్భంగా ఐసీఐసీఐ బ్యాంక్ క్రెడిట్, డెబిట్ కార్డులతో కొనుగోలు చేసేవారికి రూ.1,000 తక్షణ రాయితీ ఇస్తున్నారు. గ్రాఫైట్ గ్రే, లావెండర్ పర్పుల్, మింట్ గ్రీన్ రంగుల్లో ఇది అందుబాటులో ఉంది. ఏప్రిల్ 24 నుంచి అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ షావోమి రిటైల్ స్టోర్లలో లభిస్తాయి.రోబో వాక్యూమ్ క్లీనర్ ఎస్10..శుభ్రం చేయాలనుకున్న ఏరియాను అత్యంత కచ్చితత్వంతో మ్యాప్ చేసేలా రోబో వాక్యూమ్ క్లీనర్ ఎస్10లో అత్యాధునిక నావిగేషన్ వ్యవస్థను పొందుపర్చారు. జిగ్‌జాగ్, వై ఆకారపు రూట్లలోనూ క్లీన్ చేసేలా దీన్ని రూపొందించారు. మొండి మరకలు, చెత్తను సైతం శుభ్రం చేసేలా 4000%ఖ% టర్బో సక్షన్ పవర్‌తో ఇది పని చేస్తుంది. లాంచ్ సందర్భంగా రూ.1,000 రాయితీతో కలిపి దీన్ని రూ.19,999 ప్రత్యేక ధర వద్ద కొనుగోలు చేయొచ్చు. మే 6 నుంచి విక్రయాలు ప్రారంభమవుతాయి.రెడ్‌మీ బడ్స్ 5ఏ ధర, ఫీచర్లు..రెడ్‌మీ బడ్స్ 5ఏ 25 డెసిబుల్స్ వరకు యాక్టివ్ నాయిస్ క్యాన్సిలేషన్‌తో వస్తోంది. 12 ఎంఎం డ్రైవర్స్‌తో వస్తోన్న ఈ బడ్స్ బ్లూటూత్ 5.4 కనెక్టివిటీతో పనిచేస్తుంది. గూగుల్ ఫాస్ట్ పెయిర్ ఫీచర్ ఉంది. ఒక్కసారి పూర్తిగా ఛార్జ్ చేస్తే కేస్‌తో కలిపి 30 గంటల వరకు పని చేస్తుంది. 10 నిమిషాలు ఛార్జ్ చేస్తే 90 నిమిషాల ప్లేటైమ్ ఉంటుందని కంపెనీ తెలిపింది. వీటి ధర రూ.1,499. ఏప్రిల్ 29 నుంచి అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ షావోమి రిటైల్ స్టోర్లలో లభిస్తాయి.గార్మెంట్ స్టీమర్.. 1,300 వాట్ పవర్‌తో షావోమి కొత్త గార్మెంట్ స్టీమర్‌ను తీసుకొచ్చింది. నిమిషానికి 24 గ్రాముల స్టీమ్‌ను స్థిరంగా విడుదల చేస్తుందని కంపెనీ తెలిపింది. అన్ని రకాల దుస్తుల ముడతలను తొలగించగలదని పేర్కొంది. 26 సెకన్లలోనే వేడెక్కుతుందని తెలిపింది. రూ.2,299 ధర వద్ద ఇది లభిస్తోంది. మే 6 నుంచి అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, షావోమి రిటైల్ స్టోర్లలో దొరుకుతాయి.

# వాట్సప్‌లో కొత్త ఫీచర్.. ఇంటర్నెట్ లేకున్నా ఫొటోలు పంపించొచ్చు!



ప్రముఖ మెసేజింగ్ యాప్ వాట్సప్ తన ప్లాట్‌ఫామ్‌ను ఆల్-ఇన్-వన్‌గా రూపుదిద్దేందుకు ప్రయత్నిస్తోంది. ఆ దిశగా కొత్త కొత్త ఫీచర్లు జోడిస్తోంది.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సదుపాయాన్ని తీసుకొచ్చిన ఈ యాప్.. మరో కొత్త ఫీచర్‌కు సిద్ధమవుతోంది. ఇంటర్నెట్ లేకున్నా ఫొటోలు, వీడియోలు, ఫైల్స్‌ను షేర్ చేసే సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకురానుంది. అంటే ఇకపై నెట్‌వర్క్‌తో సంబంధం లేకున్నా మీ డాక్యుమెంట్లను పంపించొచ్చన్నమాట.సాధారణంగా నెట్‌వర్క్ సదుపాయం లేకున్నా బ్లూటూత్ సాయంతో షేర్‌ఇట్, నియర్ బై షేర్ వంటి అప్లికేషన్ల ద్వారా ఫొటోలు, సినిమాలు పంపిస్తుంటారు. అచ్చం ఆ తరహా సేవల్నే వాట్సప్ అందుబాటులోకి తేనుంది. దీనివల్ల ఎటువంటి ప్రత్యేక యాప్ వినియోగించాల్సిన అవసరం లేదు. డాక్యుమెంట్లను మరింత వేగంగా సురక్షితంగా పంపేందుకు ఈ ఫీచర్ ఉపయోగపడనుంది. ఈ ఫీచర్ ఎనేబల్ చేసుకోవాలంటే వాట్సప్ సిస్టమ్ ఫైల్, ఫొటోల గ్యాలరీ యాక్సెస్ లాంటి అనుమతులు ఇవ్వాల్సి ఉంటుంది.మీరు పంపించాలనుకుంటున్న వ్యక్తి మొబైల్ బ్లూటూత్ కనెక్ట్ అయ్యేంత దగ్గర్లో ఉంటేనే ఆఫ్‌లైన్ షేరింగ్‌కు వీలవుతుంది. బ్లూటూత్ ఆన్ చేసి దగ్గర్లోని వాట్సప్ యూజర్ పరికరాన్ని గుర్తించి ఫైల్ సెండ్ చేయాలి. అవతలి వ్యక్తి అనుమతి ఇస్తేనే ఈతరహా షేరింగ్ సాధ్యమవుతుంది. వద్దనుకుంటే ఆఫ్ చేసే సదుపాయం కూడా ఉంది. వాట్సప్ ద్వారా వివిధ రకాల ఫైల్స్‌ను పంపడాన్ని సులభతరం చేయడం కోసం ఈ ఫీచర్‌ని తీసుకొచ్చేందుకు సన్నద్ధమవుతున్నట్లు వాట్సప్‌కు సంబంధించి ఎప్పటికప్పుడు అప్‌డేట్స్ అందించే 'వాబీటా ఇన్ఫో' తన బ్లాగ్‌లో పంచుకుంది. ప్రస్తుతం ఈ ఫీచర్ బీటా యూజర్లకు టెస్టింగ్ దశలోనే ఉంది. రానున్న రోజుల్లో అందరికీ అందుబాటులోకి రానుంది.మరో కొత్త ఆప్షన్..వాట్సప్ మరో కొత్త ఫీచర్‌పై పని చేస్తోంది. చాట్ లిస్ట్‌లో ఫేవరెట్స్ అనే ఆప్షన్‌ను జోడించనుంది. మీకు ఇష్టమైన వ్యక్తుల్ని ఇందులో యాడ్ చేసుకోవచ్చు. ఇకపై మీరు తరచూ చాట్ చేసేవారు, నచ్చిన వాళ్ల కోసం కాంటాక్ట్స్ మొత్తం వెతుక్కోవాల్సిన అవసరం ఉండదు. ప్రస్తుతం ఈ ఫీచర్ కూడా టెస్టింగ్ దశలోనే ఉందని, త్వరలోనే బీటా యూజర్లకు అందుబాటులోకి రానుందని వాబీటా పేర్కొంది.

# బిజినెస్

## వరుసగా మూడో రోజూ లాభాల్లో ముగిసిన సూచీలు



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా మూడో రోజూ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో మన మార్కెట్లు రాణించాయి.ఉదయం ఓ మోస్తరు లాభాలు నమోదు చేసిన సూచీలు.. అమ్మకాల ఒత్తిడితో స్వల్ప లాభాలతో సరిపెట్టుకున్నాయి. ఉదయం 74,048 పాయింట్ల వద్ద లాభాలలో ప్రారంభమైన సెన్సెక్స్ రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 73,688.31 - 74,059.89 మధ్య కదలాడిన సూచీ.. చివరికి 89.83 పాయింట్ల లాభంతో 73,738.45 వద్ద ముగిసింది. నిఫ్టీ 31.60 పాయింట్ల లాభంతో 22,368 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.33గా ఉంది.సెన్సెక్స్ 30 సూచీలో భారతీ ఎయిర్‌టెల్, నెస్లే ఇండియా, మారుతీ సుజుకీ, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, టాటా మోటార్స్ షేర్లు ప్రధానంగా రాణించాయి. సన్‌ఫార్మా, రిలయన్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, టెక్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. ఆసియా మార్కెట్లలో చాలావరకు లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్యారెల్ బ్రెంట్ క్రూడ్ 87.05 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.బజాజ్ ఆటో లిమిటెడ్ తన ఎలక్ట్రిక్ వాహన విభాగమైన చేతక్ టెక్నాలజీ లిమిటెడ్‌కు అబ్రహం జోసెఫ్‌ను మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమించింది. 30 ఏళ్లకు పైగా అనుభవం ఉన్న జోసెఫ్ ప్రస్తుతం చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్‌గా ఉన్నారు. పల్సర్, ప్లాటినా, సీటీ, బాక్సర్, డిస్కవర్, వి.అవెంజర్, డామినర్ వంటి పాపులర్ బ్రాండ్లు ఆయన నేతృత్వంలోనే రూపుదిద్దుకున్నాయి. ఇకపై చేతక్ ఈవీ బాధ్యతలను చూడనున్నారు. రామ్‌తిలక్ అనంతన్ బజాజ్ ఆటో లిమిటెడ్ సీటీఓగా వ్యవహరిస్తారు.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## ఈ ఊరి ఆదాయం ఏడాదికి రూ.50 కోట్లు



కాయకష్టం చేసే రైతులకు పిల్లనివ్వడానికి ఇప్పుడెవరూ అంత తొందరగా ముందుకు రావట్లేదు. మహారాష్ట్రలోని ధుమల్‌వాడీ వాసులకు ఆ సమస్య లేదు. ఊళ్లోనే ఉంటూ వ్యవసాయ పనులు చూసుకునే అక్కడి అబ్బాయిలను అల్లుళ్లుగా చేసుకోవడానికి పోటీ పడుతుంటారు ఆడపిల్లల తల్లిదండ్రులు.ఒకప్పుడు దుర్భిక్షం రాజ్యమేలిన ఆ గ్రామంలో పండ్ల తోటలు కోట్లు కురిపిస్తుండటమే అందుకు కారణం. 'పండ్ల గ్రామం'గా ప్రభుత్వ గుర్తింపు పొందిన ధుమల్‌వాడీని లక్షాధికారుల పల్లె అని కూడా పిలుస్తారు. కూలీనాలీ చేసుకుని బతికే పరిస్థితి నుంచి ఎంతోమందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదిగిన ఆ గ్రామస్థుల కథ- మట్టి మనుషుల పట్టుదలకు ప్రత్యక్ష నిదర్శనం.పచ్చలహారాన్ని మెడకు అలంకరించినంత అందంగా ఉంటుంది మహారాష్ట్రలోని సతారా జిల్లాలో ఉన్న ధుమల్‌వాడీ. జాలువారే జలపాతాలూ, పచ్చని కొండకోనలూ చుట్టూ పరచుకుని ఉండటమే అందుకు కారణం. గ్రామంలోని ఇళ్లకీ, కొండ అంచులకీ నడుమన ఉన్న పొలాల్లో సీజన్‌కో రకం పండ్లు సాగవుతూ... ప్రతి రైతు ఇంటిముందరా రాశులు పోసి ఉంటాయి. భౌగోళిక పరిస్థితులూ, పచ్చదనం వల్ల ఆ ప్రాంతమే ఓ పర్యటక ప్రదేశం. దానికితోడు రైతులు తెచ్చిన పండ్ల విప్లవంతో మరికాస్త ప్రత్యేకతను సంతరించుకుంది ధుమల్‌వాడీ. ఒకప్పుడు పంటలు పండక రైతులే కూలీలుగా మారిపోయిన ఆ గ్రామానికి ఇప్పుడు చుట్టుపక్కల ఇరవై గ్రామాల నుంచి కూలీలు పనులు చేయ డానికి వస్తున్నారంటే ఆశ్చర్యమేస్తుంది కదా.సుమారు 250 కుటుంబాలున్న ధుమల్‌వాడీలో కొన్నేళ్ల క్రితం మినుములూ, గోధుమలూ, జొన్నలూ సాగు చేసేవారు. నీటివనరులు పుష్కలంగా ఉన్నా భూసారం లేకపోవడం, చీడపీడల కారణంగా పంటలు సరిగా పండేవికావు. మరోవైపు పంటలకు సరైన ధర లేక రైతులు నష్టపోయేవారు. దాంతో కొంతకాలానికి కొందరు అన్నదాతలు వలసబాట పడితే, మరికొందరు సొంతూళ్లోనే కూలీలుగా మారారు. క్రమంగా ఊరంతా ఖాళీ అవుతుందేమోనని భయపడిన గ్రామపెద్దలు ఆ పరిస్థితుల్లో మార్పు తేవాలని వ్యవసాయ శాస్త్రవేత్తల్ని సంప్రదించారు. భూసారాన్ని పెంచుకునే మార్గాలతోపాటు పండ్లతోటలకి తమ వాతావరణం అనుకూలమైందని తెలుసుకున్నారు. కానీ గ్రామంలోని వారందర్నీ ఒక్కతాటి మీదకు తీసుకురావడానికి ఎన్నో ఇబ్బందులు పడ్డారు. ఎందుకంటే పండ్లతోటలు వేస్తే పెట్టుబడి భారీగా పెట్టాల్సి రావడంతోపాటు ఆదాయం అందుకోవడానికి ఎక్కువ సమయం పడుతుందని చాలామంది వెనకడుగు వేశారు. కొందరే పండ్ల తోటలు వేయడానికి ముందుకొచ్చారు. క్రమంగా పండ్ల సాగు చేసే వారు లాభాలు పొందడంతో ఇతర రైతులూ స్పందించారు. ఒక రకం పంట వేస్తే ఒకే సీజన్‌కు పరిమితం కావాల్సి ఉంటుంది. అలా కాకుండా గ్రామస్థులు తమకున్న వెయ్యి ఎకరాల్లో ఇరవై రకాల పండ్ల తోటల్ని సాగు చేస్తున్నారు. మామిడి, దానిమ్మ, సపోటా, సీతాఫలం, అరటి, డ్రాగన్‌ఫ్రూట్, అంజీర, నారింజ, కొబ్బరి, బొప్పాయి, నిమ్మ, జామ, ఉసిరి, ద్రాక్ష, పనస, కొబ్బరి తదితర తోటలను పెంచుకుంటూ ప్రతి సీజన్‌లోనూ ఆదాయం కళ్లజూస్తున్నారు. ఏడాది తిరిగే సరికి దాదాపు నలభై నుంచి యాభై కోట్ల రూపాయల ఆదాయం అందుతోంది ధుమల్‌వాడీ రైతులకు.

సెలవులు వస్తే ఎక్కడో అక్కడికి నాలుగైదు రోజులు వెళ్లొచ్చేద్దాం అని కాకుండా... ఈ సంవత్సరం తాము ఎంచుకునే ప్రయాణాలు వీలైనంత వైవిధ్యంగా, కొత్తగా ఉండాలని కోరుకున్నారు ట్రావెల్ లవర్స్.వాటిల్లో ఏమేం ఉన్నాయంటే...ప్రతి యాత్రకీ ఓ అర్థం ఉండాలనుకోవడం, ఓ మంచి జ్ఞాపకంగా మిగలాలనుకోవడం, ఒత్తిడి నుంచి బయటపడాలనుకోవడం... ఇలా రకరకాల అంశాలను పరిగణనలోకి తీసుకుని మరీ ప్రయాణాల్ని ఎంచుకున్నారీ సంవత్సరం. ఆ జాబితాలో మొదట చెప్పుకోవాల్సింది 'ఫ్యామిలీ లేదా గ్రూప్ ట్రిప్స్' గురించి. బంధువులు/స్నేహితులతో కలిసి సరదాగా నాలుగైదు రోజులు గడపడం వల్ల సత్సంబంధాలు పెరగడంతోపాటూ ఓ మంచి జ్ఞాపకం మిగులుతుందనే ఉద్దేశంతోనే చాలామంది ఈ తరహా ట్రిప్స్‌కు ప్రాధాన్యం ఇచ్చారు. దీని తరువాత రోజువారీ పనుల ఒత్తిడి నుంచి కాస్త విరామం పొందేందుకూ, తమని తాము రీఛార్జి చేసుకునేందుకూ, ఆరోగ్యంగా ఉండేందుకూ 'వెల్‌నెస్ టూరిజం'కి ఓటేశారు. అంటే... ఓ వైపు ప్రయాణాలు చేస్తూనే మరోవైపు శారీరక-మానసిక ఆరోగ్యాన్ని పొందేందుకు రకరకాల ప్రయత్నాలు చేశారు. అందులో భాగంగా యోగా తరగతులు, సాత్విక ఆహారం, ప్రత్యేక ఆయుర్వేద చికిత్సలు, ధ్యానం, ఫిట్‌నెస్ వర్క్‌షాప్‌లు... వంటి అంశాలపైన దృష్టిపెట్టారు. దీంతోపాటూ 'స్లీప్ టూరిజం', 'వెల్‌నెస్ హాలిడే' పేర్లతో ఒకటిరెండు రోజులు నచ్చిన ప్రాంతానికి వెళ్లి హాయిగా విశ్రాంతి తీసుకున్నవారూ లేకపోలేదు.ప్రకృతితో గడిపారు!బిజీ జీవనవిధానం నుంచి కాస్త విరామం కోరుకున్నవారిలో ఎక్కువమంది ప్రకృతి మధ్య గడిపేందుకే ఇష్టపడ్డారు. అలా వెళ్లిన ట్రిప్పుల్లో 'సన్ టూరిజం' ఒకటి. సూర్యుడి ఎదురుగా వీలైనంత ఎక్కువ సేపు ఉండటం అన్నమాట. అలాంటివాళ్లకోసం రిషికేష్, మనాలీ వంటి ప్రాంతాల్లోని కొన్ని హోటళ్లు తమ రూముల్లో నేరుగా సూర్యరశ్మి పడేలా ప్రత్యేక ఏర్పాటు కూడా చేశాయట. దీంతోపాటు మంచుకొండలమధ్యా, అడవుల్లోనూ విహారయాత్రలు చేసినవారూ ఉన్నారు. ఇక, ఉద్యోగస్తులూ, వ్యాపారరంగాల్లో ఉన్నవారు 'డిజిటల్ నొమాడిజం', 'బ్లీజర్ టూర్స్'పైనా దృష్టిపెట్టారు. ఓ వైపు వృత్తిగత పనుల్ని చూసుకుంటూనే.. మరోవైపు సరదాగా ఆనందించడం అన్నమాట. ఈ టూర్స్‌లో భాగంగా ఇంటర్నెట్ సదుపాయాలున్న ప్రాంతాలూ, వర్క్‌థాన్లపైన ఆసక్తి చూపించారు. అలాగే ఒకేసారి నాలుగైదు ప్రదేశాలు చూడాలనుకోకుండా ఒకసారి ఒకే మజిలీ చేసేవిధంగా 'సింగిల్ డెస్టినేషన్ ట్రిప్స్', ఎక్కడికి వెళ్లినా ఓ ప్రయోజనం ఉండే 'పర్పస్ రిలేటెడ్ ట్రావెలింగ్'... అంటే స్కూబా డైవింగ్, కయాకింగ్, మౌంటెనీరింగ్, గోల్ఫ్... లాంటివీ ఎంచుకున్నారు.గ్లోబల్ ట్రావెల్ ట్రెండ్స్ ప్రకారం... 2022తో పోలిస్తే ఈ సంవత్సరం ఎక్కువమంది భారతీయులు విదేశాలకూ పర్యటించాలనుకున్నారు.

## ఏ యాత్రల్ని మెచ్చారంటే...



## ఉదయాన్నే అరటిపండు తింటే శరీరానికి ఇన్ని ఉపయోగాలా?

ప్రతి రోజు అరటిపండును తినడం ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఇది విటమిన్ బి6, పొటాషియం, మాంగనీస్ అందిస్తూ జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. చర్మ ఆరోగ్యం, కండరాల పనితీరు, మూత్రపిండాల ఆరోగ్యం, రక్తపోటు నియంత్రణలో సహాయపడుతుంది. ప్రతి రోజూ ఉదయం అరటిపండును తినడం వల్ల ఎన్ని లాభాలున్నాయో మీకు తెలుసా ? మనకు అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉండే పండు ఏదైనా ఉందంటే అది టక్కున అరటిపండు అనే చెబుతాం. ఈ పండ్లు చాలా తక్కువ ధరను కలిగి ఉంటాయి. కనుక పేద వర్గాలకు చెందిన వారు కూడా ఈ పండ్లను సులభంగా కొని తినవచ్చు. అయితే ప్రతి రోజూ ఉదయం అరటిపండును తినడం వల్ల ఎన్ని లాభాలున్నాయో మీకు తెలుసా ? అరటిపండులో విటమిన్ బి6 సమృద్ధిగా ఉంటుంది. ఇది శరీరానికి ఆహారాన్ని శక్తిగా మార్చడంలో, సిరోటోనిన్, డోపమిన్ వంటి న్యూరోట్రాన్స్‌మిటర్లను ఉత్పత్తి చేయడంలో సహాయపడుతుంది. ఆరోగ్యకరమైన రక్త హీమోగ్లోబిన్‌ను కూడా నిర్మించడంలో ఈ విటమిన్ బి6 కీలకపాత్ర పోషిస్తుంది.అరటిపండులో సహజ ఫైబర్ ఉండటం వల్ల మలబద్ధకం, అజీర్ణం వంటి సమస్యలు తగ్గుతాయి. పెక్టిన్ అనే జీర్ణవ్యవస్థ పనితీరును సరిచేస్తుంది. ఉదయాన్నే అరటిపండు తినడం వల్ల గట్ హెల్త్ మెరుగవుతుంది. అరటిపండులోని మాంగనీస్ కాలజన్ ఉత్పత్తిని పెంచుతుంది, ఇది చర్మాన్ని కాంతివంతంగా, ఆరోగ్యంగా ఉంచుతుంది. ఉదయం అరటిపండు తినడం శక్తిని పెంచడమే కాకుండా చర్మానికి తేజస్సును కూడా ఇస్తుంది.ఫైబర్, సహజ చక్కెరల సమతుల్యత వల్ల అరటిపండు నెమ్మదిగా శక్తిని విడుదల చేస్తుంది. దీనివల్ల ఆకలి వేయకుండా ఎక్కువసేపు ఉన్నతంగా ఉంటారు. అధిక బరువును నియంత్రించాలనుకునేవారికి ఇది మంచి ప్రారంభ ఆహారం.అరటిపండు సహజంగా కొవ్వులేని ఆహారం. ఇది ఫిల్లింగ్ స్నాక్ గా ఉండటంతో పాటు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కొవ్వుల సమస్యలేని ఆరోగ్యకరమైన అల్పాహారంగా ఇది ఉపయోగపడుతుంది. ఉదయాన్నే వ్యాయామం చేసే వారికీ అరటిపండు మేలు చేస్తుంది.



## రంగారెడ్డి జిల్లా బీజేపీ పార్టీ రూరల్ అధ్యక్షుడు రాజగోపాల్ గౌడ్‌ను సన్మానించిన పసుపుల సందీప్ ముదిరాజ్



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఏప్రిల్ 07/అక్షరం న్యూస్ : రంగారెడ్డి జిల్లా బిజెపి పార్టీ రూరల్ అధ్యక్షుడుగా రాజగోపాల్ గౌడ్ సారథ్యంలో బీజేపీ మరింత బలోపేతం కానుందని రాజేంద్రనగర్ డివిజన్ బీజేపీ పార్టీ ప్రధాన కార్యదర్శి పసుపుల సందీప్ ముదిరాజ్ అన్నారు. రూరల్ అధ్యక్షుడిగా రాజగోపాల్ గౌడ్ నియమితులు కావడంతో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో హరికిషన్ జి, రజినీకాంత్ గుప్తా, మల్లేష్ చారి, సుధాకర్ రెడ్డి, విజయ్ యాదవ్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిల్లాలో ఎంపీ రామసహాయంరఘురాం రెడ్డి పర్యటన..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 7 ( అక్షరంన్యూస్)

ఖమ్మం:పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి జిల్లాలో మంగళవారం పర్యటిస్తారు. తొలుత ఉదయం 11 గంటలకు ఏన్కూరు మండలం మేడేపల్లి వద్ద వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. పీఎంజీఎస్ వై నిధులు రూ. 4.63 కోట్లతో ఏన్కూరు నుంచి నాచారం వయా రేపల్లె వాడకు చేపట్టే బ్రిడ్జి నిర్మాణ పనులకు శ్రీకారం చుడతారు.

ఆ తర్వాత.. వివిధ ప్రాంతాల్లో పలు ప్రైవేట్ కార్యక్రమాలకు హాజరవుతారు. అనంతరం సాయంత్రం నాలుగు 4 గంటల నుంచి నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల క్యాంపు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు. ప్రజలను, కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేణులను కలుసుకుంటారు. ఈ మేరకు క్యాంపు కార్యాలయం నుంచి సోమవారం ఓ ప్రకటన చేశారు.

## కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే కాంతారావు



మద్నూర్ /ఏప్రిల్ 07 (అక్షరం న్యూస్ -కామారెడ్డి)

డోంగ్లీ మండల కేంద్రంలో లబ్దిదారులకు ఎమ్మెల్యే కాంతారావు కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణి చేశారు. చెక్కులు అందుకున్న కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కాంతారావు కు ప్రత్యక ధన్యవాదములు తెలిపారు. ఎమ్మెల్యే కాంతారావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు ప్రజలు కోరుకునే పాలనతో పాటు ప్రజలకు అవసరమాగు సంక్షేమ పథకలు అమలు చేసి లబ్ది చేకూర్చుడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తున్న సంక్షేమ పథకలు ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే కాంతారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కల్యాణ లక్ష్మి లబ్దిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర లో పాల్గొన్న ఎమ్మెల్యే కాంతారావు




మద్నూర్ /ఏప్రిల్ 07 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

డోంగ్లీ మండల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో ఎమ్మెల్యే కాంతారావు పాల్గొనడం జరిగింది. సోమవారం రోజున డోంగ్లీ కేంద్రంలో రాజ్యాంగం పరిరక్షణ పాదయాత్ర లో కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే కాంతారావు పాల్గొన్నారు. పాదయాత్రలో జై బాపు - జై భీమ్ - జై సంవిధాన్ అనే నినాదంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే కాంతారావు తో పాటు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్, సాయి పటేల్, నాగేష్ పటేల్, డోంగ్లీ మండల ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.


## ప్రజల సౌకర్యార్థం ఫుట్ ఓవర్ బ్రిడ్జ్‌ను ఏర్పాటు చేయాలి ఎస్.వెంకటేష్

రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఏప్రిల్ 07/అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని కాటేదాన్ చౌరస్తాలో గల ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిరుపయోగంగా మారిందని, ప్రజలకు వినియోగపడే ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని మాజీ కౌన్సిలర్, మైలార్దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షుడు ఎస్ వెంకటేష్ అన్నారు. ఈ మేరకు కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాటేదాన్‌లోని అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారిందని అన్నారు. కాటేదాన్ స్వప్న టాకీస్ దగ్గర యూటర్న్ ఉన్న చోట ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిరుపయోగకరంగా ఉన్న ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ దేనికి పనికి రాకుండా నిర్మించినట్లు తెలిపారు. హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ఆగమేఘాల మీద స్వయంగా వచ్చి దీనిని శంకుస్థాపన చేసి ఈ ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ అసాంఘిక శక్తులకు నిలయంగా మారిందని వివరించారు. తాగుబోతులకు అడ్డగా మారిందని, కోట్ల రూపాయల కార్పొరేషన్ నిధులతో నిర్మించిన ఈ ఫుట్ ఓవర్ బ్రిడ్జి ప్రజాధనాన్ని వృధాగా చేశారన్నారు. మైలార్ దేవ్ పల్లి డివిజన్ లోనే నివాసముంటున్న కార్పొరేటర్ గాని, ఎమ్మెల్యే గాని ఉన్నత అధికారులు అవగాహన లేకుండా వేసినట్లు తెలిపారు.




ఈ ఫుట్ ఓవర్ బ్రిడ్జి జిల్లా పరిషత్ హై స్కూల్ మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ ముందు వేసినట్లయితే మరి చదువుకున్న పిల్లలకు పాదాచారులకు ఉపయోగకరంగా ఉండేదని, అక్కడ కొంత మంది యాక్సిడెంట్ కారణంగా ప్రాణాలు విడిచి చనిపోవడం జరిగిందని తెలిపారు. మరికొందరు వైకల్యం పాలైనట్లు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సాయిబాబా నగర్ వద్ద, మార్కండేయ నగర్, బాబుల్ రెడ్డి నగర్ వద్ద గాని, మైలార్ దేవ్ పల్లి జిల్లా పరిషత్ హై స్కూల్, మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ ముందు ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ వేస్తే బాగుంటుందని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాము యాదవ్, రమేష్ ముదిరాజ్, మైసి రెడ్డి, రాఘవేందర్ యాదవ్, ఎల్ రాజు, అరుణ్ ముదిరాజ్, రాజు, ఉప్పల్ శ్రీను, సురేష్ ముదిరాజ్, వెంకటరమణ, భగవాన్ దాస్, బాలరాజ్ యాదవ్, అశోక్ కుమార్, కార్తీక్ ముదిరాజ్, క్రాంతి, రాజ్ కుమార్, సునీల్ రాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలను వెంటనే పరిష్కరించాలి..





- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- పెండింగ్ ప్రజావాణి అర్జీలను వెంటనే డిస్పోజ్ చేయాలి..
- ప్రతి శుక్రవారం ప్రజావాణి అర్జీల పరిష్కారంపై సమీక్ష..
- ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 7 (అక్షరంన్యూస్)

ప్రజలు సమర్పించిన అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

తిరుమలాయపాలెం మండలం దమ్మాయిగూడెం గ్రామానికి చెందిన చీకటి శ్రీను తమ భూమి, బావి సీతారామ ప్రాజెక్టు పాలేరు లింక్ కేనాల్ క్రింద పోయాయని, బావికి సంబంధించిన పరిహారం సొమ్ము జమ కావడం లేదని, వీటిని ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు రాస్తూ, పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారుచింతకాని మండలం కొదుమూరు గ్రామానికి చెందిన తాళ్లూరి వెంగళరావు గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 112/ఏ లో 5 ఎకరాలలో మూడు ఎకరాల్లో గ్రీన్ హైవేకు వెళ్లాయని, తమ భూములకు అవసరమైన సర్వీస్ రోడ్డును వెంటనే నిర్మించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, చింతకాని మండల తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.


ఖమ్మం పట్టణానికి చెందిన షేక్ బడే సాహేబ్ తాను దివ్యాంగుడినని, తనకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం అర్బన్ మండల తహసిల్దార్ ు రాస్తూ విచారించి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం రాధాకృష్ణ నగర్ కు చెందిన జాస్తి చంద్రశేఖర్ డ్రైనేజ్ కాలుష్య నీరుతో తాము ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, డ్రైనేజ్ కెనాల్ సరి చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి జిల్లా కలెక్టరేట్, అదనపు కలెక్టర్ కార్యాలయాల నుంచి వచ్చిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల గురించి నివేదిక అందించాలని సూచించారు. ఇక నుంచి ప్రతి శుక్రవారం ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై సమీక్ష ఉంటుందని అన్నారు.

ప్రజావాణిలో మనకు వచ్చే దరఖాస్తులు మన పరిధిలో ఉంటే తప్పనిసరిగా పరిష్కరించాలని, ప్రభుత్వ నిర్ణయం, మార్గదర్శకాలపై స్పష్టత లేని పక్షంలో ఆ దరఖాస్తుదారులకు సరైన కారణాలు తెలుపుతూ సమాధానం రాయాలని, ప్రజలను మళ్లీ మళ్లీ కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దని కలెక్టర్ తెలిపారు.

ప్రజావాణి ద్వారా వివిధ శాఖలకు 300 పైగా దరఖాస్తులు పంపితే 151 మాత్రమే స్పందన వచ్చిందని, ముఖ్య ప్రణాళిక అధికారి, గ్రామీణ అభివృద్ధి అధికారి, మున్సిపల్ కమీషనర్, రెవెన్యూ, పంచాయతీ రాజ్ శాఖల వద్ద అధికంగా పెండింగ్ ఉన్నాయని, వీటిని త్వరగా పరిష్కారం చేయాలని అన్నారు. దరఖాస్తులు పెండింగ్ ఉండటానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో ఎన్. సన్యాసయ్య, కలెక్టరేట్ ఏవో అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## గవర్నర్ శ్రీజిష్ణుదేవ్ వర్మ ని సన్మానించిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాచలం..

భద్రాద్రి/కొత్తగుడెం జిల్లా ఏప్రిల్ 7 (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు జిష్ణుదేవ్ వర్మ భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి పట్టాభిషేకానికి విచ్చేసిన సందర్భంగా వారిని భద్రాచలంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాచలం శాఖ వారు కలిసి శాలువాతో సన్మానించి మెమోంటోను అందజేశారు. ఈ సందర్భంగా గిరిజన మరియు పేద మారుమూల ప్రజల సంక్షేమం కొరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాచలం శాఖ వారు ఉచిత కంటి శస్త్ర చికిత్సా శిబిరము తేది 06-11-2024 నుండి తేది: 15-02-2025 వరకు నిర్వహించి

168 గ్రామాలు, 12 మండలాల్లో గల 1075 మందికి కంటి ఆపరేషన్లు నిర్వహించామని,

ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పూర్తి సహకారంతో కంటి చూపు అందించడం జరిగిందని జిల్లా కోఆర్డినేటర్ డా.ఎస్.ఎల్.కాంతారావు తెలపగా, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ గారు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాచలం శాఖ వారి సేవలను అభినందించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ డా.ఎస్.ఎల్.కాంతారావు,



వి.శ్రీనివాసరావు రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంజర్, వై. సూర్యనారాయణ స్టేట్ మేనేజింగ్ కమిటీ మెంబర్, జి.రాజారెడ్డి, ట్రెజరర్, శ్రీ గాలీబ్ (కొత్తగూడెం శాఖ వారు), జి.సంజీవరావు, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు పట్టుదలతో చదివితే ఏదైనా సాధించవచ్చు..





- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్..
- ప్రతి విద్యార్థి ఆంగ్ల భాషపై పట్టు సాధించేందుకు కృషి చేయాలి..
- విద్యార్థులు పుస్తకాలు చదవడం దినచర్యగా అలవర్చుకోవాలి..
- వైరా ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి, విద్యార్థులకు ఆంగ్లభాష గ్రామర్ మెళుకువలు నేర్పించిన జిల్లా కలెక్టర్..

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 7( అక్షరంన్యూస్)

విద్యార్థులు పుస్తకాలు చదవడం దినచర్యగా లవర్చుకోని, బాగా చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని ల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

వైరా పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సోమవారం కలెక్టర్ సందర్శించారు. పాఠశాల ఆవరణ, గ్రౌండ్, లైబ్రరీ, టాయిలెట్స్, త్రాగునీరు, కిచెన్ షెడ్ లను పరిశీలించారు. పాఠశాల ఆవరణలో చెత్త, శిధిలాల వ్యర్థాలు ఏమిటని ప్రధానోప్యాయుని ప్రశ్నించారు. పాఠశాల ఆవరణ ఎప్పుడు శుభ్రంగా ఉంచాలని, పాఠశాల పక్కన ఉన్న గ్రౌండ్ లోని పిచ్చి మొక్కలను తొలగించి, స్థలం చదును చేసి వాడుకలోకీ తీసుకొని రావాలని సూచించారు. ఇంత సువిశాలమైన గ్రౌండ్ ఉందని, దీనిలో ఫుట్ బాల్, క్రికెట్, బ్యాడ్మింటన్ కోర్టులను ఏర్పాటు చేసి క్రీడలను పిల్లలకు అందుబాటులో తేవాలని అధికారులను ఆదేశించారు. ఆనతరం తరగతి గదిలోకి వెళ్లిన కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ విద్యార్థులతో ముచ్చటిస్తూ వారి బుక్ ని తీసుకొని విద్యార్థులను ఇంగ్లీష్ పాఠం చదవమని అడిగి ఇంగ్గీష్ పదాల ఉచ్చారణలో



గ్రామర్ మెళుకువలు నేర్పించారు. పలువురు విద్యార్థులని మీరు భవిష్యత్తులో ఏం కావాలనుకుంటున్నారు అని అడిగారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి... భారతదేశం ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తుందని పెద్ద పెద్ద ప్రయోగాలతో ముందుకు పోతుందని తెలిపారు. విద్యార్థులకు ఏమైనా ఇబ్బంది కలిగిన చెడు ప్రవర్తన వ్యక్తులు కనిపించిన చెప్పాలని అన్నారు. చెడు వద్దు చదువే ముద్దు అని విద్యార్థులకు ఉద్భోదించారు. ప్రభుత్వ పాఠశాలలో మంచి బోధన అందించే అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని, విద్యార్థులను తీర్చిదిద్దాలని సూచించారు.

వేసవికాలంలో ఖమ్మంలో కోడింగ్ సిస్టం ఏర్పాటు చేసి 50 కంప్యూటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, సమ్మర్ క్యాంపులో ఈ కోడింగ్ సిస్టంలో విద్యార్థులకు కంప్యూటర్ నాలెడ్జ్ పెంచడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వరరావు, వైరా తహసిల్దార్ శ్రీనివాసరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రామయ్య పట్టాభిషేకం

- హాజరైన రాష్ట్ర గవర్నర్
- స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పణ
- భద్రాద్రిలో మిన్నంటిన రామనామ స్మరణలు





భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఏప్రిల్ 7 /అక్షరం న్యూస్ : కళ్యాణ రాముడు రారాజుగా మారారు. 'తక్కువేమీ మనకు రాముడు ఒక్కడుండు వరకు ...అంటూ భక్తుల శ్రీరామ నామ స్మరణలు మిన్నంటాయి. అర్చకుల వేద మంత్రోచ్చారణతో మిథిలా ప్రాంగణం పులకించింది. దక్షిణ అయోధ్యపురి భద్రగిరి భక్తులతో అలరారింది. శ్రీరామ పట్టాభిషేకం వేడుక నేత్రపర్వంగా సాగింది. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ వర్మ ఈ మహోత్సవ వేడుకలకు విచ్చేసి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో ప్రధాన వేడుకలైన శ్రీ సీతారాముల కళ్యాణం, పట్టాభిషేకం తదితర మహోత్సవాలకు హాజరైన భక్తజనం తీపి జ్ఞాపకంతో వెనుదిరిగింది.

## వైభవంగా శ్రీరామ పట్టాభిషేకం

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం సన్నిధిలోని మిథిలా ప్రాంగణంలో సోమవారం నిర్వహించిన శ్రీరామ పట్టాభిషేకం వేడుక భక్తులను అలరించింది. తొలుత రామాలయం భద్రుని మండపంలో అర్చక స్వాములు స్వామివారి పాదుకలకు అభిషేకం జరిపారు. రాజ లాంఛనాలతో పవిత్ర పావన గౌతమీ నదీ తీరం నుంచి తీర్థములు తీసుకొచ్చారు. భాజా భజంత్రీల సందడి, సన్నాయి మేళాలు, భక్తుల కోలాటంతో శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని ఊరేగింపుగా మిథిలా ప్రాంగణానికి తీసుకొచ్చారు. శిల్పకళా శోభిత కళ్యాణ మండపంపై స్వామివారు ఆశీనులయ్యారు. అర్చక స్వాములు తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం నిర్వహించారు. స్వామివారికి పాదుకలు, రాజదండం, రాజముద్రిక, స్వర్ణ కిరీటం, ఖడ్గం, రత్నాభరణం ధరింప చేశారు. శ్రీరామ పట్టాభిషేక పారాయణం గావించారు. ఋగ్వేదము, యజుర్వేదం, సామవేదం, ఆదరణ వేదం, విష్ణు పురాణం, భగవత్ శాస్త్రం తదితర పారాయణములు గావించారు. పుష్కర నది జలాలతో మహాకుంభ తీర్థప్రోక్షణ చేశారు. పుష్కర నది జలాలతో మహాకుంభ తీర్థప్రోక్షణ గావించారు. 11 శ్లోకాలను పఠించి స్వామివారికి హారతి ఇచ్చారు. అర్చక స్వాములు భక్తులచే పలు స్తోత్రాలను పఠింపజేశారు. శ్రీరామ నామ స్మరణలతో మిథిలా ప్రాంగణం ప్రతిధ్వనించింది. పట్టాభిషేకం అనంతరం భక్తులపై అర్చక స్వాములు పుణ్య నదీ జలాలను చల్లారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ శ్రీరామ పట్టాభిషేకం వేడుకకు హాజరై స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. మహోత్సవాన్ని ఆధ్యాంతం తిలకించారు. తొలుత రామాలయంలో గవర్నర్ స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం, భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, భద్రాచలం ఐటీడీఏ పిఓ రాహుల్, రామాలయం ఈవో రమాదేవి తదితరులు పట్టాభిషేకం వేడుకలో పాల్గొన్నారు. గవర్నర్ పర్యటన నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో ముఖ్య వేడుకలైన శ్రీ సీతారాముల వారి కళ్యాణం, శ్రీ రామ పట్టాభిషేకానికి దేశ నలుమూలల నుంచి హాజరైన భక్తజనం తీపి జ్ఞాపకాలతో వెనుదిరిగారు. ఈ వేడుకల విజయవంతంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పి కీలక భూమిక పోషించారు.

# గవర్నర్ ని సన్మానించిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఏప్రిల్ 7/ అక్షరం న్యూస్ : నేడు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ జిష్ణుదేవ్ వర్మ భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామివారి పట్టాభిషేకానికి విచ్చేసిన సందర్భంగా వారిని భద్రాచలంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాచలం శాఖ వారు కలిసి శాలువాతో సన్మానించి మెమోంటోను అందజేశారు. ఈ సందర్భంగా గిరిజన మరియు పేద మారుమూల ప్రజల సంక్షేమం కొరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాచలం శాఖ వారు ఉచిత కంటి శస్త్ర చికిత్సా శిబిరము తేది 06-11-2024 నుండి తేది: 15-02-2025 వరకు నిర్వహించి 168 గ్రామాలు, 12 మండలాల్లో గల 1075 మందికి కంటి ఆపరేషన్లు నిర్వహించామని, ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి. పాటిల్ పూర్తి సహకారంతో కంటి చూపు అందించడం జరిగిందని జిల్లా కోఆర్డినేటర్ డా.ఎస్.ఎల్.కాంతారావు తెలపగా, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ గారు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాచలం శాఖ వారి సేవలను అభినందించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ డా.ఎస్.ఎల్. కాంతారావు, వి.శ్రీనివాసరావు రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్, వై. సూర్యనారాయణ స్టేట్ మేనేజింగ్ కమిటీ మెంబర్, జి.రాజారెడ్డి, ట్రెజరర్, శ్రీ గాలిబ్ (కొత్తగూడెం శాఖ వారు), జి.సంజీవరావు, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వరి సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



మద్నూర్ /ఏప్రిల్ 07 (అక్షరం న్యూస్ -కామారెడ్డి )

డోంగ్లీ మండల కేంద్రంలోని సొసైటీ కేంద్రంలో ఎమ్మెల్యే కాంతారావు వరి, సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగింది. ఎమ్మెల్యే కాంతారావు మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన ప్రతి ఒక్క గింజను కూడా ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేస్తున్న కేంద్రాలలో తమ యొక్క పంటలను పందించుకొని లాభర్జనలు పొందాలని కోరారు. బయట పంటలను అమ్ముకోకుండా గిట్టుబాటు ధర తో కొనుగోలు చేస్తున్న ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేస్తున్న దాంట్లో పంటలను అమ్ముకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కొరకు ఎల్లప్పుడు పాటుపడటం జరుగుతుందని తెలిపారు. రైతులకు సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే లభించడం జరుగుతుందని తెలిపారు. రైతులకు 2 లక్షల రుణ మాఫీ చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అనీ సభ ద్వారా రైతులకు తెలియజేయడం జరిగింది. రైతులందరు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న ప్రజా పాలన, ఎమ్మెల్యే కాంతారావు కు రుణ పడి ఉండటం జరుగుతుందని తెలిపారు. రైతుల యొక్క 2 లక్షల రూపాయలు మాఫీ చేసిన యెడల రాష్ట్ర వ్యాప్తంగా రైతులు సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే కాంతారావు, సొసైటీ చైర్మన్ రామ్ పటేల్, చాంద్ పటేల్, ఉమాకాంత్ పటేల్, ఉమ్మడి మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆయా శాఖల అధికారులు, రైతన్నలు పాల్గొన్నారు.

# పేద కుటుంబం ఇంట్లో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే కాంతారావు



మద్నూర్ / ఏప్రిల్ 07 (అక్షరం న్యూస్- కామారెడ్డి)

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇన్నికలో ఇచ్చిన హామీలను అమలు పరుస్తూ ప్రతి కుటుంబం సంతోషంగా, ఉత్సాహంగా ఉండే విధంగా సంక్షేమ పథకలు అమలు పర్చడం తో అన్ని వర్గాలకు లబ్ది చేకూర్చడం జరుగుతుంది. సోమవారం రోజున డోంగ్లీ మండలం సిర్పూర్ గ్రామంలో పేద కుటుంబ ఇంట్లో భోజనం చేయడం గమనార్హం. రేషన్ కార్డులలో సన్న బియ్యం పంపిణి చేస్తున్న సందర్భంగా ప్రతి ఇంట్లో సన్న బియ్యం వంటకాలు ఏ విధంగా తింటున్నారు అనే ఆలోచనతో సిర్పూర్ గ్రామంలో ఒక ఇంట్లో కుటుంబ సభ్యులతో కలిసి సన్న బియ్యం భోజనం తినడం జరిగింది. ఎమ్మెల్యే కాంతారావు కుటుంబ సభ్యులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం సంక్షేమం ఏ విధంగా బియ్యం రుచి ఉన్నది కుటుంబ సభ్యులకు తెలుసుకోవడం జరిగింది. కుటుంబ సభ్యులు సన్నబియ్యం పంపకం ద్వారా సంతోష వ్యక్త పర్చడం జరిగింది. ప్రతి ఇంట్లో రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి సన్నబియ్యం రేషన్ షాపుల ద్వారా పంపిణి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే కాంతారావు, బాన్సు వాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, డోంగ్లీ తహసీల్దార్ క్రాంతి కుమార్, మద్నూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్, సాయి పటేల్, నాగేష్ పటేల్, ఉమ్మడి మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో టిజీ ఐడిసీ చైర్మెన్ మువ్వా విజయబాబు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 7 (అక్షరంన్యూస్)

హైదరాబాద్‌లి: సచివాలయం నందుతెలంగాణ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. అనంతరం పలు నీటిపారుదల ప్రాజెక్టులు గురించి, రైతులు నీటి కోసం పడే ఇబ్బందులు గురించి టిజీ ఐడిసీ చైర్మెన్ మువ్వా విజయబాబు చర్చించారు. మంత్రిగాని చిత్రపటాన్ని జ్ఞాపకంగా అందజేసిన విజయ్ బాబు.

# శభాష్ బాగా కంట్రోల్ చేశారు..

**కలెక్టర్, ఎస్పీలకు మంత్రి తుమ్మల అభినందన..**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 7 (అక్షరంన్యూస్)

భద్రాచలం పుణ్యక్షేత్రంలో ఆదివారం జరిగిన శ్రీసీతారాముల కళ్యాణం విజయవంతం కావడంలో ప్రముఖ పాత్ర వహించిన భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్ లను మంత్రి తుమ్మల అభినందించారు.సోమవారం గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ రాక కోసం హెలిపాడ్ వద్ద మంత్రి తుమ్మల కలెక్టర్, ఎస్పీలకు ఒకేసారి షేక్ హ్యాండ్ ఇచ్చి దగ్గరకు తీసుకున్నారు. లక్షలాది మంది భక్తులు వచ్చినా, ముఖ్యమంత్రి కళ్యాణంలో పాల్గొన్నా... ఎటువంటి అసౌకర్యం కలుగకుండా, నెల రోజులు ముందునుండే అధికారులను సమన్వయం చేయడం కారణంగానే కళ్యాణం విజయవంతం అయిందని మంత్రి మెచ్చుకున్నారు.

# సింగరేణి ఆధ్వర్యంలో10 నుంచి పాలీసెట్ లో ఉచిత శిక్షణ

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

సింగరేణి పాఠశాల సెక్టార్ -2, గోదావరిఖని లో ఉచిత 'టీఎస్ పాలీసెట్ బోధన తరగతులు %బూజ% తర్వాత పాలిటెక్నిక్ లో వివిధ విభాగాలలో 3 సంవత్సరాల డిప్లమా కోర్సులు చేయడం కొరకు పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశం పొందుటకు ప్రవేశ పరీక్ష వ్రాయవలసి ఉంటుంది. దీనిని ' పాలీసెట్' తెలంగాణ ఎస్బిఐ టి ఈ టి వారు నిర్వహిస్తారు. దీనికి సంబంధించిన నోటిఫికేషన్ ఇంత క్రితం జారీ చేయడం జరిగింది. దీనిని అనుసరించి దరఖాస్తు చెసుకున్న విద్యార్థులకు సింగరేణి పాఠశాల సెక్టార్-2, గోదావరిఖని యందు 'పాలి సెట్' కోసం ఏప్రిల్ - 10 - 2025 నుండి మే -10 -2025 వరకు ఉచిత బోధన తరగతులు నిర్వహించడం జరుగుతుంది.సింగరేణి పాఠశాలలో పదవ తరగతి 2025 లో పూర్తి చేసిన విద్యార్థులు ఇతర పాఠశాలల్లో చదువుతున్న సింగరేణి ఉద్యోగులు పిల్లలు,ఎవరైతే పాలిసెట్ కొరకు దరఖాస్తు చేసుకున్నారో వారు ఈ ఉచిత బోధన సదుపాయాన్ని పొందవచ్చు.సంఖ్యను బట్టి స్థానిక బడుగు బలహీన వర్గాల మరియు నిరుపేద పదవ తరగతి విద్యార్థులకు కూడా ఈ బోధన తరగతుల్లో ప్రవేశం ఇవ్వబడుతుంది మరిన్ని వివరాలకు సింగరేణి పాఠశాల సెక్టార్ - 2 , గోదావరిఖని యందు నేరుగా సంప్రదించగలరు.

# సీఎం రిలీఫ్ ఫండ్ లు పేదలకు వరం..రామకృష్ణ రెడ్డి



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఏప్రిల్ 07/అక్షరం న్యూస్ : సీఎం రిలీఫ్ ఫండ్ లు పేదలకు వరమని మణికొండ మాజీ కౌన్సిలర్ రామకృష్ణ రెడ్డి అన్నారు. మణికొండ మున్సిపాలిటీ మణికొండ శివాజినగర్ కాలనీకి చెందిన తోకటి రేఖ గత కొంతకాలంగా అనారోగ్యంతో హాస్పిటల్ చికిత్స చేయించుకోగా ఆస్పత్రి ఖర్చులు నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకుంది. ఈ మేరకు తోకటి రేఖకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరయ్యాయి. దీంతో సోమవారం రామకృష్ణ రెడ్డి బాధితురాలికి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సంక్షేమ పథకాలు అందించేందుకు తన వంతు చొరవ చూపుతామని తెలిపారు. నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్ష్మి శ్రీ, శివగంగా, గంగాధర్, విజయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎంజీఐటీ, ఎన్ ఐఈఎల్ ఐటీ ఔరంగాబాద్ సహకారంతో ఐఓటీపై బూట్ క్యాంప్ ప్రారంభం



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఏప్రిల్ 07/అక్షరం న్యూస్ :

ఎంజీఐటీ,ఎన్ ఐఈఎల్ఐటీ ఔరంగాబాద్ సహకారంతో ఐఓటీపై బూట్ క్యాంప్ ప్రారంభించారు. ప్రిన్సిపాల్,హెచ్ఓడి,నిపుణులైన రిసోర్స్ వ్యక్తుల సమక్షంలో ప్రారంభించారు.మహాత్మా గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఔరంగాబాద్‌తో దాని విద్యా-పరిశ్రమ సహకారంలో భాగంగా సోమవారం ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ పై వారం రోజుల బూట్ క్యాంప్‌ను ప్రారంభించింది. ఈ ప్రారంభోత్సవానికి ఎంజీఐటీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.చంద్రమోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తదుపరి తరం ఇంజనీర్లను తీర్చిదిద్దడంలో శిక్షణ, పరిశ్రమ ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. బూట్‌క్యాంప్ కన్వీనర్ అయిన ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం ప్రొఫెసర్, హెడ్ డాక్టర్ డి. విజయలక్ష్మి పాల్గొనే వారిని ఉద్దేశించి మాట్లాడారు.ఐటీ విభాగం నుంచి ప్రొఫెసర్ ఎం.రుద్ర కుమార్, డాక్టర్ సిహెచ్ ప్రేమ్‌కుమార్, మిస్టర్ బి.లోకేష్ ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లుగా ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేస్తున్నారు.

## కంచనపల్లి విద్యుత్ సబ్-స్టేషన్ లో మంటలు



జన గా మ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్),ఏప్రిల్0 7: ఈదురు గాలులు రావడంతో కొద్దిసేపు విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడింది.. ట్రిప్పు అయిన విద్యుత్తు సరఫరాను పునరుద్ధరిస్తున్న క్రమంలో చిన్నపాటి నిప్పురవ్వలు సబ్ స్టేషన్ ముందు ఉన్న ఎండిన గడ్డిపై పడడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగిన సంఘటన మండలంలోని కంచనపల్లి విద్యుత్తు సబ్ స్టేషన్ ముందు సోవ వారం రాత్రి చోటు చేసుకుంది. సబ్- స్టేషన్ ముందు మంటలు చెలరేగడంతో భయాందోళనకు గురైన గ్రామస్థులు అటు పోలీసులకు..ఇటు అగ్నిమాపక కేంద్రానికి సబ్-స్టేషన్లో అగ్ని ప్రమాదం జరిగిందని ఫోన్ చేశారు. దీంతో హుటహుటిన సం ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులకు, అగ్రిమాపక శకటం సిబ్బందికి గ్రామస్థులు అనుకున్నట్లు సబ్-స్టేషన్ లో ఎలాంటి అగ్ని ప్రమాదం జరుగలేదన్న విషయం అర్థమయింది. గాలి దుమారంతో చిన్నపాటి మిరుగులు సబ్ స్టేషన్ ముందు ఉన్న ఎండిన గడ్డిపై పడడం వల్లనే మంటలు చెలరేగాయి తప్ప సబ్ స్టేషన్ కు ఎలాంటి ప్రమాదం వాటిల్లలేదని పోలీసులు. అగ్నిమాపక సిబ్బంది నిర్ధారించుకున్నారు. విద్యుత్తు సరఫరాకు సైతం ఎలాంటి ఆటంకం కలుగకపోవడంతో అధికారులతో పాటు గ్రామస్థులు ఊపిరి పీల్చుకు న్నా రు.

# వాహ్వా...ట్రైబల్ మ్యూజియం






- పిఓ రాహుల్ కు గవర్నర్ అభినందనలు
- ట్రైబల్ మ్యూజియంను ప్రారంభించిన గవర్నర్
- గిరిజన సాంప్రదాయ స్వాగతం
- గిరిజన సంస్కృతి గొప్పది : గవర్నర్

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఏప్రిల్ 7/ అక్షరం న్యూస్ : భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ట్రైబల్ మ్యూజియంను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ వర్మ సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ప్రారంభోత్సవ వేడుకకు హాజరైన రాష్ట్ర గవర్నర్ కు ఐటీడీఏ వద్ద గిరిజన సంప్రదాయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గవర్నర్ ట్రైబల్ మ్యూజియంను సందర్శించారు. గిరిజన సంస్కృతి, సాం ప్ర దా య ా ల ు ఉట్టిపడేలా ట్రైబల్ మ్యూజియంలో ఏర్పాటు చేసిన వివిధ వస్తువులను చూసి గవర్నర్ ఐటీడీఏ పీవో రాహుల్ ని ప్రత్యేకంగా అభినందించారు. భావితరాలకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని గవర్నర్ ఈ సందర్భంగా ప్రశంసించారు. గిరిజనులను ఇంకా అన్ని విధాల అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని గవర్నర్ ఈ సందర్భంగా పిఓ కు తెలిపారు. ఇంకా ట్రైబల్ మ్యూజియంను ఆధునికరించాలని కోరారు. గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలకు సంబంధించిన కళాఖండాలను తయారు చేస్తున్న గిరిజనులకు వాటిని సందర్శకులకు విక్రయించి ఉపాధి అవకాశాలు కల్పించుకునేలా చొరవ చూపాలని ఆయన అధికారులకు సూచించారు. ట్రైబల్ మ్యూజియం వద్ద ఏర్పాటు చేసిన వివిధ రకాల మట్టి ఇల్లులు, ట్రెడిషనల్ హౌస్ లు వీక్షించి గవర్నర్ ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ఆదివాసి గిరిజన మహిళలు తయారుచేసిన గిరిజన వంటకాలను చవిచూసి మరల భద్రాచలం వచ్చినప్పుడు తప్పనిసరిగా గిరిజన వంటకాలను తనివి తీర భోజనం చేస్తానని ఆయన మహిళలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గవర్నర్ ఫోటో దిగి అక్కడున్న వారిని ఆనందింప చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్,ఐటీడీఏ పీవో బి.రాహుల్, ఐటీడీఏ ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, ఐటీడీఏ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో కాలనీలు

- స్థానిక సంస్థలపై సిపిఎం ఇంటింటి సర్వే.
- కరెంటు స్తంభాలు లేవు
- డ్రైన్లు పూడిక తీయడం లేదు
- దరఖాస్తులు పెట్టి అలసిపోయాం... కానీ కొత్త పింఛన్లు, రేషన్ కార్డులు రాలేదు... సిపిఎం నాయకులతో ప్రజల ఆవేదన



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఏప్రిల్ 7/ అక్షరం న్యూస్ : సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణంలోని 20 వార్డులలో స్థానిక సమస్యలపై ఇంటింటి సర్వే నిర్వహించడం జరుగుతుందని పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అన్నారు. అందులో భాగంగా 14 వ వార్డు అశోక్ నగర్ కాలనీలో ఈరోజు ఇంటింటి సర్వే చేపట్టారు. ఈ సర్వేలో ప్రభుత్వం మారినా తమ బ్రతుకులు మారలేదని గత అనేక సంవత్సరాలుగా రేషన్ కార్డు కోసం దరఖాస్తులు చేసుకున్నప్పటికీ రేషన్ కార్డు మంజూరు కాలేదని గ్రామసభలో పేరు చదివిన రేషన్ షాప్ కు వెళ్లి అడిగితే పేర్లు రాలేదని చెబుతున్నారని సర్వే బృందం వద్ద ప్రజలు తమ ఆవేదనను వెలిబుచుకున్నారు.. వృద్ధాప్య,వితంతు పింఛన్ల కోసం గతంలో అనేకసార్లు అధికారులకు దరఖాస్తులు చేసుకోవడంతో పాటు కొత్త ప్రభుత్వం నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలలో కూడా దరఖాస్తులు చేసుకున్నామని కానీ నేటికీ పింఛన్లు మంజూరు కాలేదని వాపోయారు.. కాలనీలో అపరిష్కృతమైన సమస్యలు ఉన్నాయని పట్టించుకునే నాధుడే లేదని అన్నారు. కరెంటు స్తంభాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తక్షణమే కరెంటు స్తంభాలు వేయాలని వారు కోరారు. కాలనీలో సైడ్ కాలువలలు పూడిక తీయమని పదేపదే గ్రామపంచాయతీ అధికారులను కోరిన ఫలితం లేకుండా పోతుందని డ్రైన్ పూడిక తీయడం లేదని అన్నారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి మాట్లాడుతూ కాలనీలలో తీవ్రమైన సమస్యలు నెలకొని ఉన్నాయని వాటిని ప రి ష్ క రి ం చ ్ డ ం లో ప్రభుత్వం,అధికారులు వైఫల్యం చెందుతున్నారని అన్నారు. తక్షణమే అధికారులు స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని లేకుంటే రానున్న కాలంలో సిపిఎం ప్రజలను కదిలించి ఉద్యమాలు చేపడుతుందని హెచ్చరించారు. ఈ సర్వే కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ సభ్యులు చాట్ల శ్రీనివాస్ డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి డి సతీష్ బాబు శాఖా కార్యదర్శి గోవర్ధన ఝాన్సీ సభ్యులు సరోజినీ, సుశీల,రమణ, జానకమ్మ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు..

# కేంద్ర ప్రభుత్వ పథకాలను గురించి వివరించి , జీరో అకౌంట్ ఓపెన్ చేయించి పత్రాలు అందిస్తున్న.. బిజెపి జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు







ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 7 (అక్షరంన్యూస్)

ఖమ్మం పట్టణం 59వ డివిజన్ దానవాయిగూడెంలో భారతీయ జనతా పార్టీ కందుల శ్రీకృష్ణ అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వ పథకాలైన ప్రధాన మంత్రి జన్ ధన్ ఖాతా , ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన , ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన పథకాలను పంజాబ్ అండ్ సింధు బ్యాంక్ మేనేజర్ ల వారి సౌజన్యంతో దానవాయిగూడెం ప్రజలందరి నుండీ వాటికి సంబంధించిన పత్రాలు సేకరించి అందరికీ జీరో అకౌంట్ ఓపెన్ చేసి పిఎంజెజెబివై , పీఎంఎస్బివై పథకాలు అన్నిటిని కూడా ప్రజలందరూ ఉపయోగించుకునే విధంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది . ప్రజలందరూ కూడా ప్రధానమంత్రి యొక్క పథకాలను వినియోగించుకోవడంలో అందరూ కూడా సహకరించి ఈ కార్యక్రమాన్ని పూర్తిగా విజయవంతం చేశారు . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు కేంద్ర ప్రభుత్వం పథకాల గురించి కాలనీ ప్రజలకు చక్కగా వివరించారు . ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు కుమిలి శ్రీనివాస్ , వీరవెల్లి రాజేష్ గుప్తా , కందుల శ్రీకృష్ణ , కందుల రోజా , ఏపూరి నాగేశ్వరావు , వల్లాల రమేష్ , మల్లాల రాజేష్ , నందూరి కిరణ్ కుమార్ , అంకర్ల వీరబాబు , లంకపల్లి సాగర్ , బెనర్జీ , సుబ్బారావు , రవీందర్ తదితరులు పాల్గొన్నారు .

## హిట్ కోసం అఖిల్ ఎదురుచూపు



టాలీవుడ్ స్టార్ కిడ్స్‌లో సరైన బ్రేక్ ఎదురుచూస్తున్న వారిలో టాప్‌లో ఉంటాడు అక్కినేని అఖిల్. వివి వినాయక్ డైరెక్షన్‌లో 'అఖిల్' సినిమాతో లీడ్ యాక్టర్‌గా డెబ్యూ ఇచ్చిన ఈ అక్కినేని యాక్టర్ ఆ తర్వాత బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసినప్పటికీ ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోలేకపోయాడు. 2023లో వచ్చిన ఏజెంట్ బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టడంతో ఈ సారి సరికొత్త ప్రయత్నంతో సక్సెస్ కొట్టాలనే కసితో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు అఖిల్. తాజాగా అఖిల్ 6 ప్రాజెక్ట్ అనౌన్స్‌మెంట్ లుక్ విడుదల చేశారు మేకర్స్. ప్రేమ కంటే హింసాత్మకమైన యుద్ధం మరొకటి లేదు.. అంటూ పిడికిల్ బిగించిన లుక్ ఒకటి రిలీజ్ చేశారు మేకర్స్. టైటిల్ గ్లింప్స్‌ను ఏప్రిల్ 8న విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. అఖిల్ చేతి మణికట్టుపై ఖడ్గంతో డిజైన్ చేసిన కడెంను చూడొచ్చు. అఖిల్ ఈ సారి ఏదో గట్టి ప్లాన్‌తోనే ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్టు తాజా లుక్ చెప్పకనే చెబుతోంది. వినరో భాగ్యము విష్ణు కథ ఫేం మురళీ కిశోర్ అబ్బూరు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, అన్నపూర్ణ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఎస్ థమన్ సంగీతం అందిస్తున్న ఈ మూవీకి సంబంధించి పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడించనున్నారు మేకర్స్.

## నెక్ట్స్ సినిమా కోసం శంకర్ పక్కా ప్లాన్



ఇండస్ట్రీలో టైమ్ ఎప్పుడూ ఒకేలా ఉండదు.. కొన్నిసార్లు అది మన మాట వింటుంది.. అప్పుడేం చేసినా చెల్లుతుంది. టైమ్ బాలేనపుడు అది చెప్పినట్లు మనం చేయాల్సి వస్తుంది. ఇన్నాళ్లూ శంకర్ మొదటిది చేసారు. ఇక ఇప్పుడు రెండోది చేయాల్సి వచ్చేలా ఉంది. ఈ మధ్య ఈయనకు టైమ్ పెద్దగా కలిసిరావట్లేదనేది కాదనలేని చేదు నిజం. సంక్రాంతికి వచ్చిన గేమ్ ఛేంజర్ ఫ్లాప్ అయింది. ఈ సినిమా కంటెంట్ ఎలా ఉన్నా.. బడ్జెట్ విషయంలో మాత్రం విమర్శలు ఎదుర్కొన్నారు శంకర్. డబ్బు నీళ్లలా ఖర్చు చేసారు.. షూట్ చేసింది సినిమాలో చూపించలేదనే విమర్శలొచ్చాయి. పైగా గేమ్ ఛేంజర్ ఫుటేజ్ 5 గంటలు అంటూ ప్రమోషన్స్ సమయంలో దర్శకుడు శంకర్ చేసిన కామెంట్స్ ఆయన్ని మరింత బ్యాడ్ చేసాయి. ఓ ప్లానింగ్ అంటూ లేకుండా 5 గంటల ఫుటేజ్ తీస్తే.. నిర్మాతకు ఎంత నష్టం అనేది ఐడియా లేదా అంటూ శంకర్‌పై సెటైర్లు పేలుతున్నాయిప్పుడు. ఈ సమయంలో ఈయన నెక్ట్స్ సినిమాల విషయంలో ఆసక్తి మొదలైంది. ఇన్ని రోజులంటే శంకర్ చెప్పినంత బడ్జెట్ ఇచ్చారు నిర్మాతలు.. ఇకపై కూడా ఈయనపై నమ్మకంతో అంతే ఇస్తారా అనేది ఆసక్తికరమే. గత పదేళ్లలో శంకర్ ట్రాక్ రికార్డ్ ఏమంత గొప్పగా లేదు. ఇండియన్ 3 కూడా వచ్చేవరకు అనుమానమే. ఇలాంటి టైమ్‌లో వీరయుగ నాయగన్ వేల్పరి ప్రాజెక్ట్ ప్రకటించారు శంకర్. ఆయన ఊహకు తగ్గట్లు వేల్పరి తీయాలంటే 1000 కోట్లు కావాలి. మరి అంత బడ్జెట్.. ఇప్పుడు శంకర్‌ను నమ్మి పెడతారా..? చూడాలిక.. ఏం జరగబోతుందో..?

## ధనుష్‌పై శివకార్తికేయ పైచేయి



కోలీవుడ్‌లో ఇప్పుడు మీడియం హీరోలదే హవా! యాంకర్‌గా వచ్చి ఆపైన సినిమాల్లోకి వచ్చి అంచెలంచెలుగా ఎదిగి ఇవాళ తారాస్థాయిని చేరుకున్నాడు శివ కార్తికేయన్. అయితే... తమిళ చిత్రసీమలో ఇవాళ ఏ స్థాయి హీరోకూ సాలీడ్ హిట్స్ అనేవి పడటం లేదు. అజిత్ కు మంచి విజయం దక్కి చాలా కాలమే అయ్యింది. దాంతో అతని అభిమానులు 'గుడ్ బ్యాడ్ అగ్లీ' మీదే ఆశలు పెట్టుకున్నారు. ఇక విజయ్ ఇప్పుడు సినిమాల మీద కంటే... రాజకీయాల మీదనే ఎక్కువ దృష్టి పెడుతున్నాడు. పొంగల్ కు రాబోతున్న 'జన నాయగన్' ఆయన చివరి చిత్రం అనే ప్రచారం బాగా జరుగుతోంది. ఇక రజనీకాంత్ 'జైలర్' సక్సెస్ తర్వాత వచ్చిన 'లాల్ సలామ్' ఆడలేదు. దాంతో ఆగస్ట్ 14న రాబోతున్న 'కూలీ'తో ఆయన తిరిగి సక్సెస్ ట్రాక్ ఎక్కుతాడని నమ్ముతున్నారు. కమల్ హాసన్ నటించిన 'విక్రమ్' మంచి విజయాన్ని అందుకున్నా... ఆ తర్వాత సోలోగా చేసిన 'ఇండియన్ -2' పరాజయం పాలైంది.


# ఇషాంత్ శర్మకు భారీ జరిమానా!



గుజరాత్ టైటాన్స్ పేసర్ ఇషాంత్ శర్మకు షాక్ తగిలింది. క్రీడా పరికరాలను అవమానించినందుకు గానూ ఇషాంత్?కు మ్యాచ్ ఫీజులో 25శాతం జరిమానా విధించింది ఐపీఎల్ అడ్వైజరీ కమిటీ. అలాగే ఓ డీమెరిట్ పాయింట్?ను కేటాయించింది. ఆదివారం సన్?రైజర్స్ హైదరాబాద్?తో జరిగిన మ్యాచ్?లో ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిని ఇషాంత్ శర్మ ఉల్లంఘించినట్లు బీసీసీఐ ఓ ప్రకటనలో తెలిపింది. “ఇషాంత్ శర్మ ఐపీఎల్?లోని ఆర్టికల్ 2.2 ప్రకారం లెవల్ 1 తప్పును అంగీకరించాడు. లెవల్ 1 ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనకుగానూ మ్యాచ్ రిఫరీ తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉన్నాడు” అని బీసీసీఐ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది.కాగా, ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.2 ప్రకారం మ్యాచ్ సమయంలో క్రికెట్ పరికరాలు లేదా దుస్తులు, గ్రౌండ్ పరికరాలు దుర్వినియోగం చేసినవారికి జరిమానా విధిస్తారు. సాధారణ క్రికెట్ చర్యలకు విరుద్ధంగా ఉద్దేశపూర్వకంగా వికెట్లను కొట్టడం, తన్నడం, యాడ్ బోర్డులు, బౌండరీ కంచెలు, డ్రెస్సింగ్ రూమ్ తలుపులు, అద్దాలు, కిటికీలు, ఇతర ఫిక్చర్లులకు నష్టం కలిగించే విధంగా ప్రవర్తిస్తే ఈ విధమైన చర్యలు తీసుకుంటారు.కాగా, ఇషాంత్ శర్మను గుజరాత్ టైటాన్స్ ఐపీఎల్ మెగావేలంలో రూ.75 లక్షలకు కొనుగోలు చేసింది. అయితే హైదరాబాద్?తో జరిగిన మ్యాచ్?లో ఇషాంత్ భారీగా పరుగులు సమర్పించుకున్నాడు. నాలుగు ఓవర్లలో 53 పరుగులు ఇచ్చేశాడు. ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు.కాగా, ఐపీఎల్?లో భాగంగా ఆదివారం జరిగిన మ్యాచ్?లో సన్?రైజర్స్ హైదరాబాద్?ను గుజరాత్ టైటాన్స్ చిత్తు చేసింది. ఎస్ఆర్ హైచ్? నిర్దేశించిన 153 పరుగులు లక్ష్యాన్ని 3 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఈ క్రమంలో 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. గిల్ (61లిబీ 43 బంతుల్లో 9 ఫోర్లు) అర్ధశతకంతో అదరగొట్టాడు. ఈ సీజన్‌లో తొలి మ్యాచ్ ఆడిన వాషింగ్టన్ సుందర్ (49బీ 29 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించాడు. రూథర్ ఫోర్డ్ (35లిబీ 16 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్) ఆకట్టుకున్నాడు. హైదరాబాద్ బౌలర్లలో షమీ 2, కమిన్స్ ఒక వికెట్ పడగొట్టారు.

## థర్డ్ అంపైర్ పై నెటిజన్ల ఫైర్..

రైజర్స్ హైదరాబాద్, గుజరాత్ టైటాన్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో ఒక క్యాచ్ పై కాంట్రోవర్సీ నెలకొంది. గుజరాత్ బ్యాటర్ వాషింగ్టన్ సుందర్ ఇచ్చిన క్యాచ్ ను అనికేత్ వర్మ అందుకోవడంపై సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. వాషింగ్టన్ ఔట్ కాదని, బంతి నేలను తాకిందని నెటిజన్లు ఆక్షేపిస్తున్నారు. థర్డ్ అంపైర్ ఓవర్ స్మార్ట్ కారణంగా వాషీ.. మెయిడిన్ ఐపీఎల్ ఫిఫ్టీ చేసే అవకాశం కోల్పోయాడని సానుభూతి వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం ఉప్పల్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్ లో సన్ రైజర్స్ పై 7 వికెట్లతో గుజరాత్ ఘన విజయం సాధించింది. టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన సన్ రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 152 పరుగులు చేసింది. తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి (34 బంతుల్లో 31, 3 ఫోర్లు) టాప్ స్కోరర్ గా నిలిచాడు. హైదరాబాదీ పేసర్ మహ్మద్ సిరాజ్ (4/17) ఐపీఎల్ కెరీర్ బెస్ట్ ఫిగర్స్ తో సత్తా చాటాడు. అనంతరం ఛేదనలో గుజరాత్ 16.4 ఓవర్లలో 3 వికెట్లకు 153 పరుగులు చేసింది. శుభమాన్ గిల్ కెప్టెన్ ఇన్నింగ్స్ (43 బంతుల్లో 61 నాటౌట్, 9 ఫోర్లు)తో ఆకట్టుకున్నాడు. కీలకదశలో ఆకట్టుకునే ఇన్నింగ్స్ ను ఆడాడు. బౌలర్లలో మహ్మద్ షమీ (2/28)తో సత్తా చాటాడు. ఇక ఈ మ్యాచ్ లో 14వ ఓవర్లో కాంట్రవర్సీ క్యాచ్ ను అనికతే అందుకున్నాడు. ఈ మ్యాచ్ లో నాలుగో నెంబర్లో బ్యాటింగ్ కు దిగిన వాషింగ్టన్ అద్భుతంగా ఆడాడు. పరుగులు చేయడానికి ఇబ్బంది పడిన ఈ పిచ్ పై ధనాధన్ ఆటతీరుతో వాషి రెచ్చిపోయాడు. తను ఆడిన ఇన్నింగ్స్ తోనే టైటాన్స్ విజయం సాధించించి అనడంలో ఎలాంటి సందేహం లేదు. గిల్ హాఫ్ సెంచరీ బాదినా, గెలుపుకు బాట వేసిన క్రెడిట్ మాత్రం వాషికే దక్కుతుంది. ఇక మ్యాచ్ 14వ ఓవర్ వేసిన షమీ.. బ్యాక్ ఆఫ్ లెంగ్త్ బంతిన వేయగా, వాషి దాన్ని స్వీపర్ కవర్ వైపు ఆడాడు. అక్కడే పొంచి ఉన్న అనికేత్ ముందుకు అద్భుతంగా డైవ్ చేస్తూ క్యాచ్ అందుకున్నాడు. అయితే దీనిపై అనుమానంతో అంపైర్లు థర్డ్ అంపైర్ ను సంప్రదించారు. పలుమార్లు రీప్లేలు చూసిన అంపైర్.. బంతి నేలను తాకలేదని, క్యాచ్ అందుకునేటప్పుడు బంతి కింద చేతివేళ్లు ఉన్నాయని తీర్మాణించి క్యాచౌట్ గా ప్రకటించాడు. సరైన ఎవిడెన్స్ లేకుండానే వాషిని థర్డ్ అంపైర్ నితీన్ మీనన్ ఔట్ గా ప్రకటించాడని నెటిజన్లు ఫైరవుతున్నారు. టీవీల్లో రీప్లేలో బంతి నేలకు తాకినట్లు కొన్నియాంగిళ్లలో కనిపించిందని, బెనిఫిట్ ఆఫ్ డౌట్ కింద బ్యాటర్ ను నాటౌట్ గా ప్రకటిస్తే బాగుండేదని చురకలు అంటించారు. థర్డ్ అంపైర్ అసమర్థత కారణంగా వాషి. ఐపీఎల్లో తన తొలి ఫిఫ్టీని చేసుకునే అవకాశాన్ని కోల్పోయాడని దుయ్యబట్టారు. తాజా ఫలితంలో మూడు విజయాలతో పాయింట్ల పట్టికలో గుజరాత్ రెండో స్థానంలో నిలవగా, సన్ రైజర్స్ పదో స్తానానికి మరింత లోతుగా దిగజారింది.



# ఒమన్‌లో విజయ్, రష్మిక ఎంజాయ్

### మరోసారి నెట్టింట ఫొటోలు చక్కర్లు



గత కొద్ది రోజులుగా విజయ్ దేవరకొండ-రష్మికల రిలేషన్ షిప్ గురించి ఎన్నో వార్తలు నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. కాని దానికి వారు సరైన క్లారిటీ ఇవ్వడం లేదు. ఓ రకంగా దోబూచులాడుతున్నారు. ఫెస్టివల్స్ ని కలిసే సెలబ్రేట్ చేసుకుంటున్నారు. వెకేషన్స్‌కి కలిసే వెళుతున్నారు. ఇద్దరిలో ఎవరి బర్త్ డే అయిన కూడా ఏదో వెకేషన్‌కి వెళ్లి అక్కడే కలిసి చేసుకుంటున్నారు. అయితే ఏప్రిల్ 5న రష్మిక బర్త్ డే కాగా, ఆమె తన బర్త్ డే సెలబ్రేషన్స్ కోసం ఒమన్ వెళ్లారు. అక్కడ దిగిన ఫోటోలు సోషల్ మీడియాలో షేర్ చేయగానే చాలా మంది 'విజయ్ దేవరకొండ ఎక్కడ?' అంటూ కామెంట్ చేశారు.అయితే విజయ్ దేవరకొండ తన సోషల్ మీడియాలో కొన్ని ఫొటోలు షేర్ చేయడంతో ఇద్దరు కలిసే ఉన్నారనే చర్చ మొదలైంది. విజయ్ దేవరకొండ అండ్ రష్మిక ఇద్దరు విడివిడిగా ఒమన్ వెళ్లినట్టు తెలుస్తుంది. రష్మిక కంటే ఒక్క రోజు ముందు ముంబై నుంచి విజయ్ దేవరకొండ ఒమన్‌కి బయలుదేరాడు. ఆ తర్వాత రోజు నేషనల్ క్రష్ రష్మిక వెళ్ళింది. ఇద్దరు ఒకే చోటకు వెళ్లారనే సంగతి ఆడియన్స్ అందరికీ అర్థమవుతుంది. మొదట రష్మిక మందన్నా పంచుకున్న ఫొటోలలో ఆమె సముద్రపు ఒడ్డున బోట్‌లో విందు ఆరగిస్తుంది. ఆ తర్వాత విజయ్ దేవరకొండ సముద్ర తీరంలో గుర్రపు స్వారీ చేస్తున్న ఫోటోలను, నడుస్తున్న ఫోటోలను విడుదల చేశారు. అవి చూసాక ఇద్దరు ఒకే చోట ఉన్నారని నెటిజన్స్ భావిస్తున్నారు. తమ ప్రేమ గురించి విజయ్ దేవరకొండ ఇలా క్లూ ఇచ్చాడని, వీలైనంత తొందరలోనే వారి రిలేషన్ షిప్‌కి సంబంధించి పూర్తి క్లారిటీ అయితే వస్తుందని నెటిజన్స్ అంటున్నారు. సినిమాల విషయానికి వస్తే విజయ్ దేవరకొండ హీరోగా జెర్సీ మళ్ళీరావా సినిమాల ఫేమ్ గౌతమ్ తిన్ననూరి కాంబోలో 'కింగ్‌డమ్ చిత్రం రూపొందుతుంది. కొద్ది రోజుల క్రితం సినిమాకి సంబంధించిన టీజర్ విడుదల కాగా, ఇది సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఈ సారి విజయ్ దేవరకొండ ఎలాగైన పాన్ ఇండియా హిట్ కొట్టడం కన్ఫర్మ్ అని ఫ్యాన్స్ భావిస్తున్నారు. ఇక చివరిగా సికందర్ చిత్రంతో పలకరించిన రష్మిక ఇప్పుడు నటుడు రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో 'ది గర్ల్ ఫ్రెండ్' చేస్తున్నారు.

# ముంబాయిలో ఓదెల-2 హంగామా



నాగసాధువుగా తమన్నా భాటియా నటించిన సూపర్ నాచురల్ పాన్ ఇండియా థ్రిల్లర్ 'ఓదెల 2'. ఓటీటీ హిట్ 'ఓదెల రైల్వేస్టేషన్'కి ఇది సీక్వెల్. అశోక్‌తేజ దర్శకుడు. డి.మధు నిర్మాత. సంపత్ నంది దర్శకత్వ పర్యవేక్షణలో రూపొందిన ఈ చిత్రం ఈ నెల 17న విడుదల కానుంది. ఈ సందర్భంగా ట్రైలర్‌ని ఈ నెల 8న ముంబయ్‌లో జరిగే ఓ ఈవెంట్‌లో గ్రాండ్‌గా లాంచ్ చేయనున్నారు. ఈ విషయాన్ని ఆదివారం ఓ ప్రకటన ద్వారా మేకర్స్ తెలి పారు. 'ఈ సినిమా ప్రారంభోత్సవం కాశీలో చేశాం. టీజర్‌ను కుంభమేళాలో విడుదల చేశాం. ట్రైలర్‌ని ముంబయ్ లో విడుదల చేయనున్నాం. తెలుగుతోపాటు హిందీ ట్రైలర్‌ని కూడా అదే వేదికపై విడుదల చేస్తాం. సినిమాపై అంచనాలు పెంచేలా ట్రైలర్ ఉంటుంది' అని మేకర్స్ తెలిపారు. హెబ్బా పటేల్, వశిష్ట ఎన్.సింహా కీలక పాత్రలు పోషించిన ఈ చిత్రంలో యువ, నాగమహేశ్, వంశీ, గగన్ విహారీ, సురేందర్‌రెడ్డి ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: సౌందర్‌రాజన్.ఎస్, సంగీతం: అజనీష్ లోక్‌నాథ్, నిర్మాణం: మధు క్రియేషన్స్, సంపత్‌నంది టీమ్ వర్క్స్.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609